www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 31 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి జ్యేష్ఠ శుద్ధ చవితి
10-16 జూన్ 2024
వెల : ₹20/-



# విజేత బీజేపీ

సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన 272 స్థానాలకుగాను 32 స్థానాలు తక్కువ అన్న ఒకే ఒక్క లోటు తప్ప మిగిలినవన్నీ బీజేపీ సాధించిన ఘన విజయాలే.

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక









# విజయోత్సాహం..

రెండు తెలుగు రాష్ట్రాలు ఎన్‌డీఏ/ బీజేపీ శ్రేణులు, అభిమానుల శిరస్సుల మీద 2024 ఎన్నికల ఫలితాలు పాలు పోశాయి.

తెలంగాణలో బీజేపీ బలం రెట్టింపయింది. 2019లో నాలుగు స్థానాలు ఉన్న బీజేపీ ఈ ఎన్నికలలో తన బలాన్ని ఎనిమిదికి పెంచుకుంది. అధికార కాంగ్రెస్‌తో సమంగా స్థానాలు సాధించింది

ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమి అనూహ్య విజయం నమోదు చేసింది. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లను అభిమానులు, పార్టీ శ్రేణులు అభినందనలతో ముంచెత్తారు.









# అన్ని భావనల సంగమం

కన్యాకుమారిలో వివేకానందుడు ధ్యానం చేసిన ప్రదేశంలో ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించాలన్న ప్రతిపాదనకు తీవ్రమైన వ్యతిరేకత ఎదురైంది. కానీ, అప్పటికే క్రైస్తవులు దానికి సెయింట్ గ్జేవియర్స్ రాక్‌గా ప్రకటించారు. దాదాపు 200 ఏళ్ళ కింద భారత్‌కు వచ్చి, గోవాలో రక్తపాతంతో కూడిన మత మార్పిడులను చేసిన వ్యక్తికి చిహ్నంగా వారు పెద్ద క్రాసును అక్కడ ఏర్పాటు చేశారుట. అయితే, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్త అయిన ఏకనాథ్ రానడేజీ సేవే పరమావధిగా ఆధ్యాత్మిక దృక్పథంతో పని చేసేందుకు వివేకానంద కేంద్రాన్ని 1972లో సాకారమయ్యేలా చేశారు.

**నిర్మాణానికి భావైక్యత సాధించిన రానడే**

1963లో స్వామీ వివేకానంద శతజయంతోత్స వాల సందర్భంగా కన్యాకుమారిలోని స్థానికులు ఒక కమిటీగా ఏర్పడి అక్కడ ఒక స్మారకాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అనేక స్థాయిల్లో వారు ఆటంకాలను ఎదుర్కొన్న నేపథ్యంలో వారు నాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ శ్రీ గోల్వాల్కర్‌జీని కలువగా, ఆయన ఏక్‌నాథ్‌జీకి ఈ బాధ్యతను అప్పగించారు. నాటి తమిళనాడు ముఖ్యమంత్రి భక్తవత్సలం నిర్మాణానికి అనుమతనివ్వడానికి నిరాకరించగా, నాటి కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల రమంత్రి హుమాయూన్ కబీర్ అనేక ఆటంకాలను కల్పించారు. పట్టువిడవని ఏక్‌నాథ్‌జీ ఆ డిమాండ్‌ను సజీవంగా ఉంచడమే కాదు వివిధ పార్టీల ఎంపీలకు దాని ప్రాముఖ్యతను వివరించి, 323మంది సంతకాలను సేకరించి, నాటి హోంమంత్రి లాల్‌బహద్దూర్ శాస్త్రికి అందచేశారు. దీనితో అన్ని పార్టీలూ అక్కడ నిర్మాణానికి ఏకగ్రీవంగా అంగీకరించాయి. అనుమతులు అయితే లభించాయి కానీ దాని నిర్మాణానికి నిధులు ఎలా అన్నప్పుడు, రానడేజీ జమ్మూ కశ్మీర్ నాటి ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నుంచి నాగాలాండ్ నాయకుడు హెుకిషే సెమా వరకూ అందరి సహకారాన్నీ కోరారు. నాకు వివేకానందుడితో ఏం సంబంధం అన్న జ్యోతిబసు వంటి నాయకులను కూడా వివేకానందుని ప్రసంగాలను ప్రస్తావించి, ఆయన అణగారిన వారికోసం ఎంత చేశారో గుర్తు చేశారు. అయినా, జ్యోతి బసు లొంగకపోవడంతో ఆ బాధ్యతను ఆయన శ్రీమతి కమలకు అప్పగించి, ఆమె 1100 సేకరించి అందించేలా స్ఫూర్తినిచ్చారు. అలా చేయడం ద్వారా వివిధ భావనలు భారతీయత అనే సంగమంలో ప్రవేశించేలా చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అధికారంలో ఉన్న ప్రతి పార్టీ లక్ష రూపాయల చొప్పున విరాళమిచ్చారు. ఈ స్మారకాన్ని నిర్మించేందుకు తొలి పదివేల రూపాయల విరాళాన్ని చిన్మయ మిషన్‌కు చెందిన స్వామి చిన్మయానంద కమిటీకి అందచేశారు. సమాజాన్ని స్మారకానికి అనుసంధానం చేసేందుకు, దాదాపు 30 లక్షల ప్రజల నుంచి ఒకటి నుంచి ఐదు రూపాయల వరకూ విరాళాన్ని స్వీకరించారు. ఆ సమయంలో వయోజనులలో దాదాపు ఒకశాతం మాత్రమే ఈ కార్యంలో పాల్గొన్నది.



రామకృష్ణ మఠం, మిషన్ అధ్యక్షుడు స్వామీ వీరేశ్వరానంద వివేకానంద రాక్ మెమోరియల్‌లో వివేకానంద విగ్రహాన్ని ప్రతిష్ఠించగా, 1970 సెప్టెంబర్ 2వ తేదీన నాటి భారత రాష్ట్రపతి వి.వి. గిరి అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం దాదాపు రెండు నెలలు సాగగా, ఆ సమయంలో నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కూడా దానిని సందర్శించారు.

అప్పటి నుంచీ వేలాదిమంది వాలంటీర్లు గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో విద్య, సహజవనరుల అభివృద్ధి, సారస్కృతిక పరిశోధన, ప్రచురణలు, యువతతో కార్యక్రమాలు, సంప్రదాయానికి సంబంధించిన, యోగా సంబంధించిన క్లాసులను నిర్వహిస్తున్నారు. మానవసేవే లక్ష్యంగా ఈ సంస్థను ఏర్పాటు చేసిన రానడే ఆదర్శప్రాయుడని ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్‌జీ అనడం అతిశయోక్తి కాదు. ★

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 027. **Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి.తుకారాం: సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

### చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust,**
**920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**


– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

మనం మరొకసారి విజయం సాధించాం అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆయన కార్యకర్తలను అభినందిస్తూ ప్రసంగించారు. అర్థవంతమైన ప్రసంగం. ఆలోచింప చేసే మాటలు. నిజమే, భారతీయులు మరొకసారి ఎన్‌డీఏ మీద విశ్వాసం ప్రకటించారు. ఇది స్మరణీయ చారిత్రక సందర్భమని మోదీ అభివర్ణించారు. ఆయన ప్రసంగించడానికి కొన్ని క్షణాలకు ముందే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీఎంసీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ కూడా సందేశించారు. అందులో ఓటర్లకు ధన్యవాదాలు తెలియచేసే పని కంటే, నరేంద్రమోదీ మీద ఉన్న ద్వేషాన్ని మాత్రమే వెళ్లగక్కడం కనిపించింది. తమ పార్టీకి దాదాపు యాభయ్ సీట్లు తగ్గాయి. అయినా ప్రధాని ఎన్నికల వ్యవస్థపట్ల అపార విశ్వాసాన్ని ప్రకటించారు. అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో జరిగిన ఈ ఎన్నికలు ప్రపంచ దేశాలకు గొప్ప పాఠమని కూడా అన్నారాయన.

ఎన్‌డీఏ 293 స్థానాలు సాధించింది. అందులో బీజేపీ వాటా 240 స్థానాలు. అరుణాచల్‌ప్రదేశ్‌లో, ఒడిశాలో, ఆంధ్రప్రదేశ్ శాసనసభలలో బీజేపీ/ఎన్‌డీఏ ప్రభుత్వాలు కొలువు తీరుతున్నాయి. అయినా బీజేపీనీ, మోదీ విధానాలనూ ప్రజలు తిరస్కరించారంటూ, ఉత్తరప్రదేశ్ ప్రజలు కమలం పార్టీని శిక్షించారంటూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించడం గంథోళిగాడి వాచాలతనే తలపిస్తుంది. ఆయన మోదీ రాజీనామా చేయాలని అనే సాహసం చేయలేదు. ఆ పని మమతా బెనర్జీ చేశారు. ఎన్నికలలో ప్రధానిని ప్రజలు తిరస్కరించారు కాబట్టి రాజీనామా చేయాలని ఆమె తేల్చేశారు. ఇండీ కూటమికి వచ్చిన మొత్తం సీట్లు (234) ప్రజలు బీజేపీకి ఇచ్చిన స్థానాల (240) కంటే తక్కవే. ఆ మాత్రం స్పృహ కూడా ఆమెకు లేకపోయింది. మోదీనీ, బీజేపీనీ ప్రజలు తిరస్కరించారని ఈ దివాంధులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ మధ్య పుస్తకం హస్తభూషణం అన్న తీరులో రాజ్యాంగ ప్రతి అంటూ రాహుల్ ఒక పుస్తకాన్ని మోసుకొస్తున్నారు. అది చేతిలో ఉండగానే రాహుల్ ఏ పార్టీకి మెజారిటీ రాలేదని అర్ధసత్యం చెప్పారు. ఎన్‌డీఏ కూటమి మెజారిటీ మార్కు దాటింది. అది నిజం. పక్కనే ఉన్న పార్టీ అధ్యక్షుడు ఖర్గే 'కొత్త భాగస్వాముల రాక'ను బట్టి ప్రభుత్వ ఏర్పాటు గురించి ఆలోచిస్తామని సాక్షాత్తు మీడియాకు చెప్పడం రాజ్యాంగ ద్రోహం తప్ప మరొకటి కాదు. ఫలితాలు వెలువడుతుండగానే కాంగ్రెస్ నాయకుడు కేసీ వేణుగోపాల్, మహారాష్ట్ర నాయకుడు శరద్‌పవార్ చంద్రబాబునాయుడుని పలకరించడం ప్రజాతీర్పుకు వెన్నుపోటుకు సిద్ధం కావడమే. ప్రజాతీర్పు అనే పసుపుబట్టలలో ఉన్న నవవధువును అపహరించే కుట్రలో కాంగ్రెస్ ఉందన్నది నిజం.

ఈ విలేకరుల సమావేశంలో చెప్పుకోదగ్గ అంశం– ఈవీఎంల గురించి ఇండీ భాగస్వాములు చేసిన గోల గురించి ఎవరూ ప్రశ్నించకపోవడం. దేశంలో

**శాలివాహన 1946 శ్రీ క్రోధి జ్యేష్ఠ శుద్ధ చవితి**




*లోపలి పేజీలలో...*

ముఖపత్ర కథనం

**విజేత బీజేపీ**




06లో

# జాగృతి
## సంపాదకీయం

# మనమే గెలిచాం...!

ఈవీఎంలు మార్చేశారని విపక్ష కాకులు చేసిన గోల దారుణం. అదే జరిగితే బీజేపీకి నాలుగు వందల పైనే స్థానాలు దక్కేవి కావా? ఈవీఎంల విషయంలో ఆ పార్టీలు చేసిన వక్రీకరణలు పరమ జుగుప్సాకరం. సుప్రీంకోర్టు వివరణ ఇచ్చినా పాచిపాట వదల్లేదు.


నరేంద్ర మోదీ ప్రజాదరణనీ, దృష్టినీ, దేశభక్తినీ అంచనా వేయడంలో విపక్షాలన్నీ మొదటి నుంచి విఫలమవుతూనే ఉన్నాయి. పదేళ్లలో తమ ప్రభుత్వం ఏం చేసిందో అన్నీ గుర్తు చేశారు మోదీ. వాటి మీద విహంగ వీక్షణం చేసినా, జాతీయంగా, అంతర్జాతీయంగా ఆయన సాధించిన ఘన విజయాలు పరికించినా 2024 ఫలితాలు ఆ కృషిని ప్రతిబింబించేవిగా, తగినట్టుగా లేవని ఎవరైనా భావిస్తే అది వాస్తవమే. అది ప్రజాతీర్పును అపహాస్యం చేయడం కూడా కాదు. మోదీని సాగనంపాలని 2014లో ఆయన ప్రధానిగా ప్రమాణం చేసిన రోజు నుంచి జరుగుతున్న ప్రయత్నానికి పదేళ్లకిని ఇప్పుడు కాస్త ఫలితం లభించింది. కానీ ఈ దుశ్చర్య కోసం విపక్షాలు అధ:పాతాళానికి దిగజారాయి. ఇది మోదీ భారత్ పేరుతో మాతృభూమిని విదేశీ గడ్డ మీద నుంచి తూలనాడడానికి కూడా వెనుకాడలేదు. జార్జ్‌సోరోస్ వంటి అంతర్జాతీయ నేరగాడు మోదీ ఓటమి కోసం కొన్ని లక్షల డాలర్లను కేటాయించాడని చాలాకాలం క్రితమే వార్తలు వచ్చాయి. మోదీకి మెజారిటీ తగ్గించే పనిని కేవలం ఇంటిదొంగలు మాత్రమే చేయలేదు. విదేశీయుల సాయం కూడా దండిగానే ఉంది.

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ దాదాపు నలభయ్ స్థానాలను కోల్పోయింది. ఇది సర్వేలు ఇచ్చిన అంచనా ప్రకారం చెబుతున్నది కాదు. గత ఎన్నికలలో పార్టీకి వచ్చిన స్థానాలను బట్టి చెబుతున్నది. అయోధ్య ప్రాంతానికి కూడా ప్రాతినిధ్యం వహించే ఫైజాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఓడిపోవడం సమీక్షించ వలసిన అంశమే. అక్కడ నెగ్గిన పార్టీ సమాజ్ వాదీ. ఆ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే సమీకరణ ఒకటి ఉంది. అదే ఎమ్–వై. అంటే ముస్లింలు, యాదవుల కూడిక. ఈ సమీకరణతో రాష్ట్రాన్ని దాదాపు మూడున్నర దశాబ్దాలు భ్రష్టు పట్టించిన ఘనత ఈ పార్టీకి దక్కుతుంది. ఈ ఎన్నికలలో 72 శాతం ముస్లిం ఓట్లు కాంగ్రెస్ పద్దాయని విశ్లేషకుల అంచనా. బీజేపీ హిందువులను ఏకీకృతం చేస్తున్నదని నిత్యం విలపించే వారు ముస్లింలు, వారితో పాటు ముస్లిం మహిళలు కూడా ఒకే పార్టీకి వేయడం గురించి ఏం చెబుతారు? 2019 ఎన్నికలలో ముస్లిం మహిళల ఓట్లు మోదీకి పడినట్టు ఈసారి పడలేదనే అనుకోవాలి.

కులాలుగా విడిపోయిన భారతీయ సమాజం ఎంత మూల్యాన్ని చెల్లించిందో అయోధ్య ధామానికి సమీపంలో ఉన్న హిందూ సోదరులు సైతం విస్మరించడం అత్యంత బాధ కలిగించే విషయం. అయినా ప్రజాతీర్పును గౌరవిస్తూనే ఒక మాట చెప్పక తప్పదు. యూపీ ఇచ్చిన ఫలితాలు హిందూ సమాజం పరమ వైభవస్థితి దిశగా సాగిస్తున్న ప్రస్థానం వేగాన్ని తగ్గించడంలో హిందూ వ్యతిరేక శక్తులకు దోహదం చేసేవే. ఐదు వందల ఏళ్ల పోరాటం తరువాత హిందువులు అయోధ్యలో రామాలయం నిర్మించి, ప్రాణప్రతిష్ఠ చేసిన మూడు మాసాలలోనే ఆ రాష్ట్ర ప్రజలు ఇలాంటి తీర్పును ఇవ్వడం హిందువులను బాధిస్తున్నదనే అనాలి. అస్సాం జైలులో ఉన్న ఖలిస్తానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్, ఉగ్రవాదులకు నిధులు అందించిన ఆరోపణ మీద తిహార్ జైలులో ఉన్న ఇంజనీర్ రషీద్ బారాముల్లా నుంచి గెలవడం కలత పెడుతుంది. వీళ్లు ఈ దేశ అత్యున్నత చట్టసభలో కూర్చోబోతున్నారు. కశ్మీర్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ వేర్పాటువాద శక్తులకూ, భారత వ్యతిరేక మూకలకూ పార్లమెంటులోకి ప్రవేశించే అవకాశం ఇవ్వడమూ ఆందోళన కలిగించేదే. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకేలకు 187 స్థానాలు రావడం పార్లమెంటుకు గండం వంటిదే. ముస్లిం బుజ్జగింపే ప్రధాన అజెండాగా సాగుతున్న విధ్వంసక పార్టీలే ఇవన్నీ. భారతీయతనూ, ప్రజాస్వామ్యాన్నీ, హిందువులనీ చులకనగా చూసే నాయకుల చేతులలో వర్ధిల్లుతున్నాయి.

ఎన్నికలు, వాటిలో విజయాలు కాలమంతా ఒకే విధంగా ఉండవు. అయినా బీజేపీ కార్యకర్త వాటికి అతీతంగా దేశమాతకు సేవ చేస్తాడని మోదీ విజయోత్సవ సభలో చెప్పిన మాట అనేక కోణాలను స్పృశిస్తుంది. ఎన్నికలలో దక్కే విజయం భారతీయ నాగరికత రక్షణకు, దాని పునర్ వైభవానికి, భారతీయ సమాజం మొత్తం శ్రేయస్సుకు సాగించే కృషి నిర్విఘ్నంగా, వేగంగా సాగించడానికి ఉపకరిస్తాయి. అది వాస్తవం. అదే సమయంలో, ఇంతటి మహా యజ్ఞాన్ని కేవలం ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలలో ఎదురయ్యే కొన్ని అపజయాలు అడ్డుకోలేవని మాత్రం మనం గుర్తుంచుకోవాలి. ప్రతి ఎన్నికకు ఒక వ్యూహం, ఒక్కొక్క పార్టీతో ఒక్కొక్క వ్యూహం, ఒక్కొక్క రాష్ట్రానికి ఒక వ్యూహం వంతున అమలు చేస్తూ గెలుపూ అధికారాలే పరమావధిగా మనుగడ సాగించే క్షుద్ర రాజకీయ పక్షాలుకు, వీటి నేతలకు అంతటి సమున్నత భావనలు, విషయాలు అర్థం కావు. వరసగా మూడోసారి అధికారం చేపడుతూ ప్రథమ ప్రధాని నెహ్రూకు మాత్రమే పరిమితమనుకున్న ఒక చారిత్రక ఘనతను మనం సమం చేస్తున్నామని మోదీ గుర్తు చేశారు. మూడో దఫాలో కూడా దేశంలో సంస్కరణోద్యమం సాగుతుందని ఘంటాపథంగానే ప్రకటించారు. ఇందుకు రాజ్యాంగమే మార్గదర్శి అని ప్రకటించడం కొసమెరుపు. ★

10 జూన్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



10

ధారావాహిక నవల


**జన్మ**

– సంబరాజు లీల (లట్టుపల్లి)

26లో


**రేపటికి వర్తమానం**

కథ



38లో


మౌనం సర్వార్థ సాధనం (ముఖపత్ర కథనం) – 14
రెట్టింపైన బలం... (తెలంగాణ) – 17
కూటమికే మకుటం (ఆంధ్రప్రదేశ్) – 22
మహారాణి...సేవారూపిణి (మహిళ) – 34
ధర్మానికి మందిరాలు కట్టిన మహారాణి (చరిత్ర) – 36
జిమ్నాస్టిక్స్‌లో భారత 'బంగారు కొండ' (క్రీడ) – 43



2024 లోక్‌సభ ఎన్నికల తీర్పు వెలువడింది. ఊహించినట్టే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అతి పెద్ద రాజకీయ పక్షంగా అవతరించింది. ఆ పార్టీకి జనం ఇచ్చిన స్థానాలు 240. అయినా 18వ లోక్‌సభలో ఇదే పెద్ద పార్టీగా అవతరించింది. బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ 293 స్థానాలు దక్కించుకుంది. మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వానికి మూడోసారి అవకాశం వచ్చింది. అలా ప్రథమ ప్రధాని పండిత నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ 62 సంవత్సరాల తరువాత సమం చేయగలిగారు. ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ 99 స్థానాలతో సరిపెట్టుకుంది. ఆ పార్టీ నాయకత్వంలోని ఇండీ కూటమి 234 స్థానాల దగ్గర చతికిలపడింది. ఉత్తరాది పార్టీ అన్న ముద్రను పూర్తిగా తుడిచేసుకునే అవకాశం ఈ తీర్పు బీజేపీకి ఇచ్చింది. దేవుడి స్వంత భూమి కేరళలో కాషాయ పతాకం ఎగిరింది. కళింగ రాజ్యంలో కమలం వికసించింది. ఈ రెండు పరిణామాలు తొలిసారి చోటు చేసుకున్నవే. ఎన్‌డీఏ ఆంధ్రప్రదేశ్‌లో చరిత్రాత్మక విజయం సాధించింది. మరొక తెలుగు రాష్ట్రం తెలంగాణలో తన లోక్‌సభ స్థానాలను రెట్టింపు చేసుకుంది బీజేపీ. సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన 272 స్థానాలకు 32 స్థానాలు తక్కువ అన్న ఒకే ఒక్క లోటు తప్ప మిగిలినవన్నీ బీజేపీ సాధించిన ఘన విజయాలే.

# విజేత బీజేపీ

## బీజేపీ: 240, ఎన్‌డీఏ: 293 – కాంగ్రెస్ 99, ఇండీ 234

- మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం
- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ కూటమి
- తెలంగాణలో రెట్టింపయిన బలం
- కళింగసీమలో కమల వికాసం – బీజేపీ 78, బీజేడీ 51
- కేరళలో ఖాతా తెరిచిన బీజేపీ
- యూపీలో అనూహ్యంగా వెనుకంజ
- కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఏకైక అఖిల భారత రాజకీయ పక్షంగా భారతీయ జనతా పార్టీ

పదేళ్ల తన ప్రయాణం ఇంకాస్త సజావుగా, వేగంగా సాగడానికి ఆ తీర్పు మెరుగైన బాట వేస్తుందని అధికారపక్షం భారతీయ జనతా పార్టీ ఆశించింది. వెలుగు దివిటీ అవుతుందని బలంగానే విశ్వసించింది. ఇందుకు ఎన్నికల సర్వేలు ఏ మాత్రం కారణం కాదు. ఈ దశాబ్దకాలంగా ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో సాధించిన విజయాలు కారణం. అంతర్జాతీయంగా దేశానికి తెచ్చిన పేరు ప్రతిష్టలు ఇంకొక కారణం. ఏడున్నర దశాబ్దాలుగా దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి చూపిన చొరవ, అందులో దక్కిన విజయం కూడా కారణమే. కానీ తీర్పు బీజేపీ ఆశించినదానిని పాక్షికంగానే నెరవేర్చింది. పార్టీకి మూడోసారి అధికారం ఇచ్చిన మాట నిజం. కాంగ్రెస్ సహా విపక్షాలన్నీ బీజేపీ సీట్ల సంఖ్యకు సుదూరంగానే నిలిచిపోయాయి కూడా. కానీ బీజేపీ సానుకూల దృక్పథంతో నిర్మిస్తున్న జాతీయవాద రాజకీయాలను, నిర్మాణాత్మక దృష్టిని ఈ తీర్పు స్వల్పంగా గాయపరిచింది.

దాదాపు ఒక శాతం ఓట్లే బీజేపీని స్వంత మెజారిటీ నుంచి దూరం చేశాయి. 2019 ఎన్నికలలో కమలం పార్టీకి వచ్చిన ఓట్లు 37.3 శాతం. ఈ ఎన్నికలలో దక్కిన ఓట్లు 36.6 శాతం. అందుకు బీజేపీ చెల్లించిన మూల్యం 63 స్థానాలు కోల్పోవడం. 2019లో బీజేపీకి వచ్చిన స్థానాలు 303. అదే కాంగ్రెస్ విషయంలో జరిగింది చూస్తే వింతగానే ఉంటుంది. ఆ పార్టీకి 2019లో 19.5





శాతం ఓట్లు రాగా, ఇప్పుడు 21.2 శాతం పడ్డాయి. కానీ దాని సీట్ల సంఖ్య 52 నుంచి 99కి పెరిగింది. బీజేపీకి తమిళనాడులో 3.6 శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పుడు 11.2 శాతం దక్కాయి. కానీ సీట్లు రాలేదు. అనూహ్యంగా బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు కె. అన్నామలై కూడా కోయంబత్తూరులో ఓడిపోయారు. పంజాబ్‌లో జరిగినదీ ఇదే. 2019లో 9.6 శాతం ఓట్లు, ఇప్పుడు 18.6 శాతం వచ్చాయి. సీట్లు రాలేదు. కొద్ది స్థానాలు దక్కిన పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలోనూ ఇదే పరిణామం కనిపిస్తుంది. తక్కువ శాతం ఓట్లతో ఎక్కువ సీట్లు కోల్పోవడం.

అయినా ఇది ప్రజాతీర్పే. గౌరవించవలసిందే. కానీ ఆ తీర్పు మీద చాపకింద నీరులా సాగిన ప్రచారం ప్రభావం, ఆ ప్రచారంలోని విద్రోహపు కుట్రల గురించి చర్చించుకోవడం, సమీక్షించుకోవడం తప్పు కాదు. అది ప్రజాతీర్పును శంకించడం కాదు కూడా. దేశ సమగ్రతను సవాలు చేసే పార్టీలు, వ్యక్తులు, శక్తులు మళ్లీ తలెత్తడం ఈ ఎన్నికలలో కనిపించింది. ప్రజాతీర్పు పేరుతో అలాంటి పోకడలను విస్మరించడం దేశానికి క్షేమం కాదు. ఇది ప్రజాతీర్పు అనుకుంటూ ఇంతవరకు మోదీ ప్రభుత్వం దేశంలో తీసుకువచ్చిన మార్పుకు జరిగే చేటును ఉపేక్షించడమూ సరికాదు. ఈ ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేకత లేదు. కానీ ప్రచారమంతా విపక్షాల దుష్ప్రచారంతో మారుమోగింది. ఏమైనా ఫలితం ఒక్కటే. బీజేపీ ఇతర పార్టీల మీద ఆధారపడి, అంటే ఎన్‌డీఏ భాగస్వాముల మీద



ఆధారపడి మూడో దఫా పరిపాలన చేయవలసి ఉంటుంది.

బీజేపీకి 2014, 2019 సంవత్సరాలలో మాదిరిగా సొంతంగా ఆధిక్యం రాలేదు. 240 స్థానాల దగ్గర విజయం ఆగిపోయింది. మ్యాజిక్ నెంబర్ 272. అంటే 32 స్థానాలు తగ్గాయి. ఇప్పుడు బీజేపీతో ఉన్న రెండు పెద్ద పార్టీలు తెలుగుదేశం, జేడీ (యు) ప్రాంతీయ పార్టీలు. ఇటీవలనే బీజేపీకి దగ్గరయ్యాయి.

ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో బీజేపీకి అనూహ్యంగా ఎదురుగాలి వీచిందనే అనాలి. ఈ రాష్ట్రాలలో మొత్తం స్థానాలు 170. గతంలో ఇక్కడ నుంచి ఎన్డీఏకి 123 స్థానాలు ఉన్నాయి. ఇప్పుడు 64 వచ్చాయి. ఇవి 2019లో ఒక్క ఉత్తరప్రదేశ్ నుంచే వచ్చాయి. ఇలా ఎందుకు జరిగింది? ఇందుకు అనేక కారణాలు. కొన్ని నివారించడానికి సాధ్యం కానివి. కొన్ని నివారిస్తున్నా వేరే రూపంలో దారికి అడ్డం పడుతున్నవి. కాబట్టి వీటిని సమీక్షించాలి.

2024 ఎన్నికలలో 64.2 కోట్ల మంది ఓటు వేసి చరిత్ర సృష్టించారని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. ఇది దేశం గర్వించదగిన వాస్తవం. అయినా జాబితాలలోని ఓట్లన్నీ పడ్డాయని అర్థం కాదు. కొందరు ఓటు హక్కు వినియోగించుకోలేదు. ఉష్ణోగ్రతలు ప్రధాన కారణమైతే, పట్టణ, నగరవాసుల బద్ధకం కూడా కారణమే. దాని ఫలితం బీజేపీ మీద ఎక్కువ పడింది.

2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యం తగ్గిపోయింది. అంతకు ముందు రెండు దశాబ్దాల పాటు జాతీయ రాజకీయాలను ప్రాంతీయ పార్టీలే శాసించాయి. 1990 నాటి వీపీ సింగ్ జనతాదళ్ ప్రభుత్వ కాలం నుంచి ఈ ధోరణి మొదలయింది. పీవీ నరసింహారావు ప్రభుత్వం కూడా తన మనుగడ కోసం ప్రాంతీయ పార్టీలను నమ్ముకోవలసి వచ్చింది. అది మైనారిటీ ప్రభుత్వం. జార్ఖండ్ ముక్తి మోర్చా వంటి పార్టీలు అండగా ఉన్నాయి. ప్రాంతీయ పార్టీల బాధను బాగా ఎరిగిన వారు అటల్ బిహారీ వాజపేయి. అలా 2014 వరకు ప్రాంతీయ పార్టీలే కీలకంగా ఉన్నాయి. ఇలాంటి రాజకీయ అనిశ్చితి మూడు దశాబ్దాలు సాగింది. ఆ తరువాతే నరేంద్ర మోదీ 2014లో ప్రధానిగా ఎన్నికయ్యారు. ఆయన ఒక సమున్నత జాతీయ నేతగా ఆవిర్భవించారు. బలమైన కేంద్ర ప్రభుత్వాన్ని నిర్మించారు. దీనితో ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీలను ఆశ్రయించవలసి వచ్చింది. అయితే జాతీయ పార్టీలే ప్రాంతీయ పార్టీలను ఆశ్రయించవలసిన పరిస్థితి మళ్లీ 2024లో ఎదురయింది. ఇది అర్ధసత్యమే అనాలి. నిజంగానే ఈ ఎన్నికలు ప్రాంతీయ పార్టీలకు పట్టం కట్టాయా? అదే నిజమైతే ఆమ్ ఆద్మీ పార్టీ, బిజు జనతాదళ్, ఆర్‌జేడీ, వైఎస్ఆర్ కాంగ్రెస్, బీఎస్‌పీ, బీఆర్ఎస్, అన్నాడీఎంకే ఎంతో కొంతయినా ప్రభావం చూపాలి.



గట్టి ప్రభావం చూపిన ప్రాంతీయ పార్టీలు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, జేడీ(యు), బెంగాల్‌లో టీఎంసీ. ఈశాన్య భారతంలో ప్రాంతీయ పార్టీలు ఆధిక్యంలో ఉండడం కొత్త పరిణామం కాదు. ఏమైనా బీజేపీ కొన్ని ప్రాంతీయ పార్టీల మద్దతు తీసుకోక తప్పని పరిస్థితి ఇప్పుడు నిజం. ఇది మోదీ వంటి నాయకుని నిర్ణయాలకు, చేతలకు ఎంతో కొంత ప్రతిబంధకమే. బీజేపీ సిద్ధాంతాలు, హిందుత్వ ఛాయ మిగిలిన ఏ పార్టీకి అంతుపట్టేవి కావు.

బీజేపీ శ్రేణులలో అతి విశ్వాసం ఇలాంటి పరిస్థితిని సృష్టించిందన్న విమర్శ కూడా వచ్చింది. ఇంతకు ముందు ఎన్నికల వలే వారు పనిచేయలేదని విశ్లేషకుల అభిప్రాయం. నరేంద్ర మోదీయే పార్టీని నెగ్గిస్తారన్న నమ్మకంతో పార్టీ శ్రేణులు ఉన్నాయని, ఇలాంటి నమ్మకం కొంత చేటు చేస్తుందన్న వారు ఉన్నారు. 400 స్థానాలు బీజేపీకి అని మోదీ పిలుపు ఇచ్చారంటే ఆ మెజారిటీ తప్పక వస్తుందని అతి విశ్వాసం ప్రదర్శించారన్న మాట కూడా ఉంది.

కాంగ్రెస్ పార్టీకి 99 స్థానాలు, ఇండీ కూటమికి 234 స్థానాలు కట్టబెట్టినది ఒక తప్పుడు ప్రచారమే. అదే, బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేసి రిజర్వేషన్ల తొలగిస్తారన్న ప్రచారం. ఇది రాహుల్ ప్రారంభించారు. ఒక కర్ణాటక నేత బీజేపీకి 400 స్థానాలు వస్తే రాజ్యాంగంలో మార్పులు చేస్తారని అంటూ చెప్పిన మాట ఇందుకు ఆధారం. ఈ ప్రచారం బీజేపీ గెలుపు మీద తీవ్ర ప్రభావమే చూపించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గడచిన రెండు ఎన్నికలలో బీజేపీ వైపు ఉన్న యువత, దళిత వర్గాల యువతలో ఒక భాగం ఇప్పుడు కాంగ్రెస్ వైపు మొగ్గడానికి ఈ ప్రచారం దోహదం చేసిందని నమ్మక తప్పడం లేదు. గతంలో మండల్ రాజకీయాలలో ఉండి ప్రస్తుతం బీజేపీ వెంట ఉన్న యూపీ, మహారాష్ట్ర వర్గాల మీద కాంగ్రెస్ ప్రచారం బాగా పనిచేసింది. ఈ దుష్ప్రచారానికి బీజేపీ తగిన రీతిలోనే జవాబు ఇచ్చినప్పటికీ పనిచేయలేదని అనుకోవాలి. ఉత్తరప్రదేశ్‌లో మరొక అనూహ్య పరిణామం కూడా దీని ప్రాతిపదికగానే ఎస్‌పీ, కాంగ్రెస్‌లకు అనుకూలంగా మారింది. మాయావతికి ఉన్న 10 శాతం ఓట్లలో ఏడు శాతం ఆ కూటమికి తరలిపోయింది.

బీజేపీ, మతం పర్యాయపదాలైనట్టు మాట్లాడడం చాలామంది మేధావులు, మీడియా పెద్దలు చేసే పని. రాజ్యాంగానికి లోబడి ఉండాలని, మత చట్టాలకు కాలం చెల్లిందనీ, తమ విశ్వాసాలను కాపాడుకుంటూ మెజారిటీ ప్రజలతో మమేకం కావాలని బీజేపీ చెబుతోంది. ఇది ముస్లింలకు నచ్చడం లేదు. ఉమ్మడి పౌరసత్వ చట్టం, ఎన్ఆర్‌సీ వంటి వాటికి బీజేపీ అనుకూలంగా ఉంటుంది. మత ప్రాతిపదికను రిజర్వేషన్‌లను తిరస్కరిస్తుంది. ఆ విషయం ఆ పార్టీ దాచుకోదు. కాబట్టే ముస్లింలు బీజేపీని వ్యతిరేకిస్తారు.వాస్తవానికి ఇది ఒక్క బీజేపీ విషయంలోనో, భారత్‌లోనో కనిపించే పరిణామం కాదు. అంతర్జాతీయంగా ఉన్న పరిణామం. ఆయా దేశాలకు వలసవచ్చిన ముస్లింలను దృష్టిలో ఉంచుకుని, రాజ్యాంగాన్ని అన్ని వర్గాలు సమంగా గౌరవించాలని కొన్ని దేశాలు బాహాటంగానే ఆదేశించడం తెలిసిందే. కానీ అది భారతదేశంలో,



బీజేపీ సృష్టించిన సమస్య అయినట్టు మీడియా ప్రచారం చేసింది. దేశంలో బీజేపీ పెరుగుతూనే ఉంది. ముస్లింలు దూరం జరుగుతూనే ఉన్నారు. ఇన్నాళ్లూ ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసిన పార్టీలు చెత్తబుట్టకు చేరువలో ఉండడం అందుకు కారణం. ఆ పార్టీలనే అంటకాగిన ముస్లింలకు చట్టసభలలో ప్రాతినిధ్యం తగ్గింది. దీనికి బీజేపీ మీద నెపం వేస్తున్నారు. చట్టసభలలో ముస్లింలకు ప్రాతినిధ్యం తగ్గిపోవడం బీజేపీ వల్లనేనని ఒక వర్గం మీడియా ప్రచారం చేయడం కూడా కనిపిస్తుంది. ఐదువందల ఏళ్లు దేశాన్ని పట్టి పీడించిన సమస్యను పరిష్కరించడమూ ముస్లిం వ్యతిరేక చర్యగా, ఆలయ నిర్మాణం, అందులో ప్రాణప్రతిష్ట కూడా ఆ వర్గానికి చేటు చేసే కుట్రలుగా చిత్రించడం మరొక కోణం. తమ మనోభావాలను హిందువులు తావే అణచివేసుకుంటూ ముస్లింలకు ఆగ్రహం తెప్పించే ఏ చిన్న ధార్మిక కార్యక్రమం జరపకూడదన్న వాతావరణాన్ని దేశంలో నింపుతున్నారు. ముస్లింల పండుగ, హిందువుల పండుగ ఒకేరోజున వస్తే హిందువులను నిరోధిస్తున్నారు. ఆఖరికి దేశభద్రతకు సంబంధించిన చట్టాలు తీసుకురావాలన్నా ముస్లింల అనుమతి, అంగీకారం తప్పనిసరి అన్నట్టు భావించే స్థితికి తీసుకువచ్చారు సెక్యులరిస్టులు. అందుకు ఉదాహరణ సీఏఏ. అంతకు ముందు కశ్మీర్‌లో 370 అధికరణ రద్దు. 2019 ఎన్నికలలో మోదీకి ఓటు వేసిన ముస్లిం వర్గాలను ఈ రకమైన ప్రచారంతోనే బుజ్జగింపువాద పార్టీలు తమ వైపు తిప్పుకున్నాయి. రామాలయ నిర్మాణం, కశ్మీర్‌లో 370 అధికరణ రద్దులను పూర్తిగా వ్యతిరేకించే సాహసం సెక్యులరిస్టు పార్టీలు చేయలేదు. కానీ ఆ అంశాలనే బీజేపీని అధికారం నుంచి దించడానికి ముస్లింలను రెచ్చగొడుతూ వారిని పావులుగా ఉపయోగించుకున్నారు. ఇంతవరకు ముస్లింలకు కొన్ని రాష్ట్రాలలో ఇచ్చిన రిజర్వేషన్‌లను కూడా తొలగించి ఓబీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు పంచుతామని బీజేపీ చెప్పడం ముస్లింలలోనే వెనుకపడిన పస్మంద వర్గానికి నచ్చలేదని విశ్లేషకులు అంటున్నారు. మతాన్ని బట్టి రిజర్వేషన్‌లు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని బీజేపీ ఇచ్చిన సమాధానం ఆ వర్గాన్ని తాకలేదు. బీజేపీ ఇచ్చిన వాస్తవిక వివరణ కంటే, కాంగ్రెస్ చేసిన దుష్ప్రచారాన్నే ఆ వర్గాలు నమ్మాయి. లేదా నమ్మేటట్టు చేశారు. ఫలితమే కాంగ్రెస్‌కు, సమాజ్‌వాదీ పార్టీకి, టీఎంసీకి కూడా ఈ ప్రచారం కలసివచ్చింది. వారి స్థానాలు పెంచింది. నిజానికి పస్మంద ముస్లింలకు దగ్గర కావడానికి ప్రధాని మోదీ గట్టి ప్రయత్నమే చేశారు. 2019 ఎన్నికలలో 6 శాతం ముస్లిం ఓట్లు బీజేపీకి పడ్డాయి. వాటిలో మహిళల ఓట్లు కూడా ఉన్నాయి. ఆ శాతం ఇప్పుడు దారుణంగా పడిపోయింది. అయితే తమను బుజ్జగించే పార్టీల వెనుకే ముస్లింలు పూర్తిగా నిలబడలేదు. ఉదాహరణకి బెంగాల్‌లో కాంగ్రెస్ నాయకుడు అధీర్‌రంజన్ చౌధురి మీద పోటీ చేసిన యూసుఫ్ పఠాన్ (టీఎంసీ)ను వారు గెలిపించుకున్నారు. సెక్యులరిజం వల్లించే పార్టీలు తమకు మద్దతు ఇవ్వాలి. కానీ ముస్లింలు మాత్రం తమ వర్గీయుడినే గెలిపించుకుంటారు. ఎంత బుజ్జగించినా ముస్లింలు అధికంగా ఉన్నచోట హిందువును బరిలో నిలిపితే వారు పట్టించుకోరని చాలాసార్లు రుజువైంది. ఐదు లక్షల మంది ముస్లింలకు మమతా బెనర్జీ ప్రభుత్వం ఇచ్చిన ఓబీసీ సర్టిఫికెట్లు చెల్లవని పోలింగ్ మధ్యలో కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఆదేశం అనూహ్యంగా టీఎంసీకే లబ్ధి చేకూర్చినట్టు ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. మమత చేసినది రాజ్యాంగ విరుద్ధం. అదే కోర్టు చెప్పింది. కానీ ఈ పరిణామం మమతకు సీట్లు తెచ్చి పెట్టింది. రాజ్యాంగం, కోర్టు నిర్ణయాలు వంటి వీటిని పక్కన పెట్టి బుజ్జగించేవారిని మాత్రమే ఆ వర్గం అభిమానిస్తుందా?

అయినా ఈ ఎన్నికల ఫలితాలలో బీజేపీయే అత్యధిక స్థానాలు సాధించిన పార్టీగా అవతరించింది. కాబట్టి ప్రజలు ఆ పార్టీ పట్ల విశ్వాసం ప్రకటించారు. అంటే అర్థం? బీజేపీ తీసుకున్న నిర్ణయాలను భారత ప్రజలు సానుకూలంగానే అర్థం చేసుకున్నారు. అందుకే అయోధ్యతో కూడిన ఫైజాబాద్ లోక్‌సభ నియోజక వర్గంలో బీజేపీ ఓటమిని విశ్లేషకులు స్థానిక సమస్యగానే పరిగణించారు. ఇంకొందరు సమాజ్‌వాదీ పార్టీ కుల రాజకీయాలలో భాగంగా చూశారు. 'మతతత్వ' బీజేపీని ప్రజలు తిరస్కరించారని ఎవరూ అనడం లేదు. అయోధ్యలో మందిర నిర్మాణం భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పు మేరకు జరిగిందన్న సంగతిని సౌకర్యంగా మరచిపోయి, ఆ ఆలయ నిర్మాణం హిందూ మెజారిటేరియనిజానికి సూచనగా చెబుతూ సెక్యులరిస్టు పార్టీలు దేశాన్ని పెద్ద అగాథం వైపు తీసుకువెళుతున్నాయి.

కొంత మేరకే అయినా యువత, దళిత్, గిరిజన ఓటు ఇండీ కూటమిలోని కాంగ్రెస్‌కు మళ్లడానికి కారణం ఆ పార్టీ చేసిన దుష్ప్రచారం. 400 సీట్లు కావాలని కోరుతున్న బీజేపీ ఉద్దేశం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లు ఎత్తివేయడమేనంటూ దారుణమైన అబద్ధంతో కాంగ్రెస్ ఈ ఓట్లు రాబట్టుకుంది. అయితే కులగణన గురించి పదే పదే ఊదరగొట్టిన కాంగ్రెస్ 99 స్థానాల దగ్గరే ఆగిపోయింది. కులగణనను చేపట్టడం సాధ్యం కాదని చెప్పిన బీజేపీకి 240 స్థానాలు లభించాయి. ఇది గమనార్హం.

సంకీర్ణ రాజకీయాలలోకి ప్రవేశిస్తున్నప్పటికి బీజేపీ తనదైన ముద్రను పోగొట్టుకునే ఉద్దేశంలో లేదని కొన్ని వార్తలను బట్టి తెలుస్తున్నది. అధికారంలోకి వచ్చిన తరువాత వందరోజులలో అమలు చేయదలిచిన అజెండా గురించి ఆ పార్టీ వెనక్కి తగ్గే యోచనలో లేదని తెలుస్తున్నది. అందులో బీమారంగ సంస్కరణలు, దివాలాకోడ్, ఉత్పత్తితో కూడిన బీమా పథకం వంటివి ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రిత్వ శాఖ 20 కీలక పరిణామాల గురించి యోజన చేయనున్నది. ప్రధానిగా ప్రమాణం చేసిన వెంటనే మోదీ ఈ కార్యక్రమం చేపడతారని అంటున్నారు. ఇందుకు సంబంధించి ఆయా మంత్రిత్వ శాఖలు ఇప్పటికే జాబితాలు సిద్ధం చేశాయని కూడా చెబుతున్నారు. ★



### మా నేత మోదీ : ఎన్‌డీఏ

బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రాటిక్ అలయెన్స్ (ఎన్‌డీఏ) జూన్ 05న మోదీని తమ నాయకుడిగా ఎన్నుకొని, ముచ్చటగా మూడవసారి ప్రధాని పదవిని చేపట్టేందుకు మార్గాన్ని సుగమం చేసింది. కూటమి భాగస్వాములతో ప్రధాని నివాసంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటు గురించి చర్చించారు. మోదీజీ నాయకత్వంలో ఎన్డీయే 2024లో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు మేమందరం గర్విస్తూ, గౌరవనీయ ఎన్డీయే నాయకుడు నరేంద్ర మోదీని మా నాయకుడిగా ఆమోదిస్తున్నాం అని కూటమి ఆమోదించిన తీర్మానం పేర్కొంది. భారత వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారానూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వం తన పనిని కొనసాగిస్తుందని తీర్మానం హామీ ఇచ్చింది. ఈ సమావేశానికి వరుసగా 16, 12,7,5 స్థానాలు సాధించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జెడి(యు) నాయకుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, శివసేన నాయకుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఎల్‌జెపి (రామ్‌విలాస్) చిరాగ్ పాశ్వాన్ హాజరయ్యారు.







**దక్షిణాసియాలో ప్రాంతీయ శక్తిగా ఎదుగుతూ భౌగోళికంగా వ్యూహాత్మక ప్రాముఖ్యతను పెంచుకుంటున్న భారత్‌లో ఎన్నికలు అంతర్జాతీయ వ్యవహారం కావడం సమంజసమే. ముఖ్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్న కిరీటమే కాదు, ఉద్భవిస్తున్న ఆర్థిక, వ్యూహాత్మక శక్తిగా ప్రపంచం చూస్తున్న భారత్‌లో జరిగే ఎన్నికలు సహజంగానే అంతర్జాతీయ మీడియాను ఆకర్షిస్తాయి. ఈ క్రమంలోనే గతిశీలమైన డిజిటల్ ప్రపంచంలో ఇతివృత్తాలను ప్రతిపాదించడం వాటికి తప్పనిసరి అవుతుంది. ఆ కోణంలో చూసి, ప్రపంచ గతిశీలతపై దాని ప్రభావాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు భారత సార్వత్రిక ఎన్నికలు ముఖ్యమైనవే.**

# ఎన్నికలను ప్రభావితం చేసిన అదృశ్యహస్తాలు

ఉద్భవిస్తున్న ఆర్థిక, వ్యూహాత్మక శక్తిగా భారత్‌లో ఎన్నికల ఫలితాలు, నూతనంగా అధికారంలోకి వచ్చిన పార్టీ విదేశాంగ విధానాలు ప్రపంచ సమీకరణాలను మలచడంలో ప్రముఖ పాత్రను పోషిస్తాయి. భారత్ యుఎస్, చైనా, రష్యా వంటి అంతర్జాతీయ శక్తులతో ద్వైపాక్షిక సంబంధాలను సాగిస్తూ సున్నితమైన సమతుల్యతను కలిగి ఉంది. ఈ రకమైన భారత స్వతంత్ర వైఖరి అంతటి శక్తులనూ పలుమార్లు నిశ్చేష్టులను చేస్తున్నది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ – హమాస్ ఘర్షణ వంటి ప్రపంచ సంక్షోభాలు భారత్ ప్రత్యేక విదేశాంగ విధాన నమూనాను పట్టి చూపింది. ఈ క్రమంలోనే గత ఆరునెలల్లో భారతీయ ఎన్నికల నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేక వ్యాసాలు, ఓప్‌ఎడ్‌లు, పరిశోధనా పత్రాల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంలో ఆశ్చర్య పోవలసింది ఏమీ లేదు.

కోట్లమంది భారతీయులు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే తరుణంలో ప్రపంచ మీడియా, విద్యావేత్తలు వారి నిర్ణయాలను ప్రభావితం చేసేందుకు కుట్రలు పన్ని, తగిన నిధులతో దానిని అమలు చేశారు. ఈ ప్రభావితం చేసే ప్రచారంలో కేవలం పాశ్చాత్య మీడియానే కాదు, దేశీయ మీడియాకు చెందినవారు ముందువరుసలో నిలబడి అందుకోసం పని చేశారు. ఎన్నికల వ్యవస్థలు (ఇసిఐ) మొదలుకుని, ఎన్నికలను నడి వేసవిలో నిర్వహించడం వరకూ అవిశ్రాంతంగా విమర్శిస్తూ పాశ్చాత్య మీడియా ప్రచారం చేసింది.

అందుకే, గత ఎన్నికలలో 303 స్థానాలు సాధించిన బీజేపీ ఈసారి కేవలం 240 స్థానాలకే పరిమితం అయిందంటే, అది ప్రతిపక్షాల గొప్పదనమో లేక మోదీ పట్ల వ్యతిరేకతో అనుకుంటే పొరపాటే. దేశంలోని దేశ వ్యతిరేక రాజకీయ పార్టీలు విదేశాలలోని కొన్ని వామపక్ష సంస్థలతో చేసిన కుట్రల



వల్లనే ఈ ఫలితం వచ్చింది. యూరోపియన్ యూనియన్, అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌లోని ఒక సంస్థ కలిసి మీడియాలో, సామాజిక మాధ్యమాలలో చేసిన ప్రచారం కొంతవరకూ విద్యావంతులను ప్రభావితం చేసిందనిపిస్తుంది.

ఈసారి ఎన్నికల పట్ల విదేశీ మీడియా దేశంలోకి చొరబడి ప్రతి చిన్న విషయాన్నీ భూతద్దంలో పెట్టి చూపించి, ప్రతికూల వార్తలను ప్రచురించింది. భారతదేశం ఇంకా తమ వలస కాలనీ అని భావించే బీబీసీ, ఇస్లామిక్ మత మౌఢ్యంతో కునారిల్లే అల్‌జజీరా, ది గార్డియన్, ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్,తో పాటుగా భారతదేశానికి చెందిన ది వైర్ పత్రిక సహా పలు పత్రికలు ఈ వ్యతిరేక వార్తా ప్రచారంలో పాలుపంచుకుని, తమ రెండు ముఖాలను బయిటపెట్టుకున్నాయి. తమ దేశాలలో జరుగుతున్న అల్లర్ల గురించి ఏనాడూ ఇటువంటి వార్తలు రాసి ఇంటిగుట్టు బయిటపెట్టని అక్కడి మీడియా, భారతదేశంలో చీమచిటుక్కుమన్నా ఇక్కడ ఏదో అన్యాయం జరిగిపోతున్నట్టుగా గగ్గోలు పెట్టడం, సోషల్ మీడియాపై దానిని ప్రచారం చేయడం ఒకరకంగా ఎదుగుతున్న భారత్‌కు వ్యతిరేక చర్య.

ఈ రకమైన ప్రచారం చేసేందుకు ఈ మీడియా సంస్థలకు నేపథ్యం కలిగిన చీకటి సంస్థలు నిధులు సమకూర్చాయి. ముఖ్యంగా, వాట్సాప్ గ్రూపులలో వచ్చిన ప్రతికూల కథనాల నుంచి వండి వార్చడమే కాదు, పాకిస్తాన్ ప్రాయోజిత తొత్తులను హీరోలను చేయడం వరకూ ఒకటేమిటి, రకరకాల మసాలాలు వేసి కొత్త వంటకాలు వండాయి.

కాగా, ఇదంతా అంతో ఇంతో అక్షరాస్యత కలిగిన నగర, పట్టణ ఓటర్లను ప్రభావితం చేసేందుకు జరిగింది కాగా, క్షేత్రస్థాయిలో జోక్యం చేసుకుని, ఓటరును తమ వైపుకు తిప్పుకునేందుకు అవసరమైన, ప్రమాదకరమైన ఇతివృత్తాల నిర్మాణానికి తోడ్పడింది మాత్రం ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టఫర్ జెఫర్‌లా (సిజె) అనే వ్యక్తి. భారతదేశాన్ని అత్యంతగా ప్రభావితం చేయగల 'కుల గణన' అనే భావాన్ని విభజించే విధంగా ప్రచారం చేసేందుకు కథనాన్ని తయారు చేసింది మాత్రం అతడే. సుమారు 1980వ దశకంలో భారత్‌లో పర్యటించి, అధ్యయనం చేసిన జెఫర్‌లా విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రముఖ 'ఇండాలజిస్టు'గా పేరుగాంచాడు. దీనితో తక్కువ



సమయంలో అతడు కుల సమీకరణాల మీద మాట్లాడు తుంటే మీడియాలో కూడా అతడి విశ్వసనీయతను ఎవరూ అనుమానించలేదు. సోషల్ మీడియాకూడా తవ్వి చూస్తే, కుల గణనకు సంబంధించిన సిజె ప్రస్తావనలు గుట్టలు గుట్టలుగా కనిపిస్తాయి. 2021లోనే అతడు భారత్‌లో 'కుల గణన' అవసరంపై ఒక పత్రాన్నే ప్రచురించాడు. దీనితో దీనిపై చర్చలు ప్రారంభమయ్యాయి. అయితే, భారత్‌లో ఇవి క్షేత్రస్థాయిలో పుట్టిన అసంతృప్తుల కారణంగా జరిగిన చర్చలు కావు. నిజానికి ఫ్రాన్స్ నుంచి భారత్ వరకూ ఈ అంశం ప్రయాణించడం వెనుక ఏదో అదృశ్య హస్తం కనిపిస్తుంది.

ఈ విషయంపై 'డిస్ ఇన్ఫోలాబ్' పరిశోధన చేసి విడుదల చేసిన నివేదికలో ఇది నిజమేనని బయటపడింది. కులమనేది అత్యంత శక్తిమంతమైన ఆయుధం. ఈ కుల ఇతివృత్తానికి సమాంతరంగా, మరొక పరిణామం చోటు చేసుకోవడం ప్రారంభ మైంది. 'హెన్రీ లూస్ ఫౌండేషన్' (హెచ్ఎల్ఎఫ్), జార్జి సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ (ఓఎస్ఎఫ్) అనే లోకోపకారులమని చెప్పుకునే సంస్థల నుంచి భారీ నిధుల ప్రవాహం క్రిస్టఫర్ జెఫర్‌లాకు అందడం ప్రారంభమైంది. ఈ సంస్థల నుంచి అందిన నిధులు భారత వ్యతిరేక ప్రచారం కోసం పలు పనులు చేసేందుకు ఉపయో గించారు. 2020-21 నుంచి మూడేళ్లపాటు అంటే 2024వరకు ఆ నిధులను అందుకున్న సంస్థలు భారత్‌లో క్షీణిస్తున్న ప్రజాస్వామ్యం, హిందూ మెజారిటీవాదం, ఫాసిజం వంటిపదాలను పదే పదే ఉపయోగిస్తూ ప్రధాన స్రవంతిలో ప్రవేశపెట్టడంలో సఫలమయ్యాయి. ఎంతగా, వీటిని ప్రయోగించాయంటే, భారత్ ప్రస్తావన రాగానే ప్రధానస్రవంతి మీడియా కూడా ఇవన్నీ సాధరణమైన పదాలన్నంతగా అలవాటు పడి వాడేదాకా వీటిని ప్రయోగించారు. 2023లో జార్జి సోరోస్ భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ పై ఉపన్యాసం ఇచ్చిన విషయం గుర్తున్న వారందరూ దీనిని వెంటనే అర్థం చేసుకోగలరు.

ఈ పద ప్రయోగాలను ప్రధాన స్రవంతిలోకి తెచ్చేందుకు, భారత/ హిందూ వ్యతిరేక ఇతివృత్తాలను ప్రచారం చేసేందుకు పలు సంస్థలు నిధులను అందుకున్నాయి. అందులో ప్రముఖమైన సంస్థలు, అవి ప్రచారం చేసిన అంశాలు –

కార్నెగీ ఎండోమెంట్‌కు భారత దేశంలో పౌరసత్వాన్ని మతంతో ముడిపెట్టేందుకు 120,000 డాలర్లను అందించగా, సౌత్ ఏషియా స్కాలర్ యాక్టివిస్ట్ కలెక్టివ్ (ఎస్ఎఎస్ఎసి)కు 5000 డాలర్లను హిందూ జాతీయత గురించి డిజిటల్ సామాగ్రిని



(అంటే జాతీయ వ్యతిరేకత) సృష్టించేందుకు అందించింది. సైన్సెస్ పో అమెరికన్ ఫౌండేషన్ అనే సంస్థ హిందువులు మెజారిటీగా ఉన్న సమయంలో ముస్లింల పరిస్థితి అనే విషయాంశంపై ప్రచారాలను సృష్టించేందుకు 385,000 డాలర్లను సమకూర్చింది. అందరికీ తెలిసిన హ్యూమన్ రైట్స్ వాచ్ సంస్థ మతపరమైన హింసను ఎదుర్కోవడం, మయన్మార్, ఇండొనేషియా, భారత్‌లలో మతపరమైన అసహనంపై వదంతులకు తగ్గ సామాగ్రిని సృష్టించేందుకు 300,000 డాలర్లను సమకూర్చిందిట!

యుసి బర్క్లీ సెంటర్ ఫర్ రేస్ అండ్ జెండర్‌కు 'రాష్ట్రం నుంచి హోంలాండ్ (మాతృభూమి)వరకు: దక్షిణాసియాలో గల మతం, రాష్ట్రం గురించి ప్రచారం చేసేందుకు 370,000 డాలర్లను ఇచ్చింది. నమతి అనే సంస్థకు, ప్రజాస్వామ్యం, నైతికత, ప్రజా విశ్వాసానికి సంబంధించిన కార్యకలాపాల అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో విధానాలను రూపొందించేందుకు 300,000 డాలర్లను సరఫరా చేసింది.

బర్క్లీ సెంటర్ ఫర్ రెలీజియన్, పీస్ అండ్ వరల్డ్ ఎఫైర్స్ పేరుతో ఇతర దేశాల్లో చిచ్చు పెట్టేందుకు తోడ్పడే సంస్థకు అట్లాంటిక్ సముద్రాంతర మతం, దౌత్యంలో విధానపరమైన నెట్‌వర్క్‌కు తోడ్పడేందుకు 346,000 డాలర్లను ఇచ్చింది. మనందరికీ తెలిసిన ఘనమైన పులిట్జర్ సెంటర్‌కు మతం, అంతర్జాతీయ వ్యవహారాలలో విశ్వవిద్యాలయ సహకారంపై వార్తలు అందించడానికి వీలుగా 600,000 డాలర్లను ఇచ్చింది. వీటన్నింటికీ తోడుగా జార్జి సోరోస్ సంస్థలు ఉండనే ఉన్నాయి. ఇవన్నీ కూడా రకరకాల ముసుగుల్లో ప్రాథమిక హక్కులను అడ్డుపెట్టుకొని చేసిన ప్రచారం ప్రభావం ఇప్పుడు కనిపించింది.


వీటితో పాటుగా, హెచ్ఎల్ఎఫ్ అతివాద ఇస్లామిస్టులతోనూ, పాక్-ఐఎస్ఐతోనూ సంబంధాలు కలిగిన పలు సంస్థలకు కూడా భారత వ్యతిరేక ప్రచారం చేసేందుకు నిధులు సమకూర్చింది. దోషిగా నిరూపితమైన గులాం నబీ ఫాయ్ అనే పాకిస్తానీ గూఢచారితో స్నేహసంబంధాలు కలిగిన అంగనా ఛటర్జీ అనే మహిళ వంటివారికి కూడా ఈ నిధులు అందాయి. అబ్దుల్ మాలిక్ ముజాహిద్ అధ్యక్షతన కలిగిన ఇస్లామిక్ సర్కిల్ ఆఫ్ నార్త్ అమెరికా (ఐసిఎన్ఎ) అనే సంస్థ జస్టిస్ ఫర్ ఆల్ పేరుతోను, సిమి వ్యవస్థాపకుడు అహ్మదుల్లా సిద్దికి, సేవ్ ఇండియా, సేవ్ కశ్మీర్ ప్రచారంతో పని చేసే ఇమాన్ నెట్ అధ్యక్షుడు షేక్ ఉబైద్, హార్డ్‌వైర్డ్ వ్యవస్థాపక సభ్యురాలు నదీనా మేంజా వంటివారందరికీ భారత వ్యతిరేక ప్రచారానికి నిధులు అందాయి. ఈ సంస్థలన్నింటికీ కూడా జమాత్-ఎ-ఇస్లాం, లష్కర్-ఎ-తయ్యాబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి సంస్థలతో సంబంధాలు ఉండటం గమనార్హం.

దక్షిణాసియాలో 'పౌరసత్వం, మతం, వ్యక్తుల మధ్య ఉన్న అసమానతలను పరిశీలించడానికి ఆమె ముందు పిసిఇఆర్ఇఎస్-సిఆర్‌జి ఏప్రిల్ 2021లో 370,000 డార్లను పొందింది పొందింది. ఐవైకెవైకె దక్షిణ ఆసియా/వాస్తవానికి, ఇందుకు సంబంధించిన ఎబీసీడీలను రూపొందించేందుకు అంగనాతో కలిసి ఇండాలజిస్ట్ జాఫర్ లా కూడా ఉండటం గమనార్హం. అక్టోబర్ 2023 నుంచి పిసిఇఆర్ఇఎస్ కులపరమైన, ఇస్లామోఫోబియా, హిందూ జాతీయతా వాదం, భారత ఎన్నికలు 2024, మణిపూర్ (నమతా సహ వ్యవస్థాపకుడు నియాంగ్ హంగ్జో)తో కలిసి కార్యక్రమాలను 2024 ఎన్నికల ముందు వరకూ నిర్వహిస్తూ వచ్చింది.

వీరందరూ ఒక ఎత్తైతే, 'డిస్‌మాంట్లింగ్ గ్లోబల్ హిందుత్వ'పేరుతో భారీ ఎత్తున కార్యక్రమాన్ని ప్రారంభించి, తదనంతరం దానిని తగ్గించుకుని ఘనత వహించిన రట్గర్స్ యూనివర్సిటీకి చెందిన ఆడ్రీ ట్రుష్కే కు కూడా హెచ్ఎల్ఎఫ్ నుంచి నిధులు అందాయట. ఆమె సౌత్ ఏషియా స్కాలర్ యాక్టివిస్ట్ కలెక్టివ్ – ఎస్ఎఎస్ఎసి పేరుతో జులై 2021లో ప్రారంభించిన దుకాణానికి, అందిన నిధులతో 2023లో 'హిందూ జాతీయతావాదంపై రిపోర్టింగ్ గైడ్'ను ప్రచురించింది. ఈ రచనకు సామాగ్రిని పాకిస్తానీ ప్రాజెక్టు హిందుత్వ వాచ్ నుంచి ఆమె విషయాంశాలను తీసుకున్నదంటే, అందులో ఏమి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

ఇక నమతి సంస్థ జార్జి సోరోస్ కుమారుడు





జొనాథన్ సోరోస్ ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఆఫ్ డెమొక్రసీతో కలిసి భారత్‌ను కాపాడేందుకు అధికారపార్టీకి వ్యతిరేకంగా 2023 మార్చిలో పోరాటాన్ని ప్రారంభించింది. రష్యా నుంచి భారత్ ముడి చమురు కొనడానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం ద్వారా ఫ్రెండ్స్ ఆఫ్ డెమొక్రసీ భారత్‌ను కాపాడుతుందన్నమాట.

ఈ సంస్థ టైమ్ మ్యాగజైన్ వ్యవస్థాపకుడు హెన్రీ లూస్‌కు చెందింది. ఈ వ్యక్తికి డీప్ స్టేట్‌తో ఉన్న సంబంధాలు ఎప్పుడూ బయిటకు రాకుండా కాపాడుకుంటూ వచ్చారు. ఒక ప్రెస్బిటేరియన్ క్రైస్తవ మిషనరీల కుటుంబంలో జన్మించి, మరొక ప్రెస్బిటేరియన్ నాన్సీ మాకర్మిక్స్ మద్దతుతో పెరిగిన లూస్ సిఐఎ ప్రాజెక్టు అయిన 'మాకింగ్ బర్డ్'లో కూడా భాగం. ఈ ప్రాజెక్టు కింద సిఐఎ తన తెరచాటు కార్యకలాపాలకు మీడియాను, జర్నలిస్టులను ఉపయోగించుకుంది. టైమ్ బ్యానర్ కింద లూస్ సిఐఎ ఏజెంట్లకు రక్షణ కల్పించాడు. ఈ విషయం కొన్ని సందర్భాలలో బయిటపడింది కూడా.

తమ ఎడిటోరియల్ బోర్డులు స్వతంత్రమైనవని టైమ్, హెచ్ఎల్ఎఫ్ చెప్పుకున్నా అవి ఒకరిపై ఒకరు ఆధారపడినవి. అందుకే, టైమ్ పత్రిక 2024 ఎన్నికలలో చేసిన రిపోర్టింగ్ అంతా కూడా సిజెకు ఏ ఉద్దేశంతో హెచ్ఎల్ఎఫ్ నిధులు ఇచ్చిందో, ఏదో అదృశ్య హస్తం తోడ్పాటునిచ్చినట్టుగా అందుకు అనుగుణంగానే ఉంది. భారత్ ఎదుగుదలని భరించలేని, అహంకారపు, వలసవాద దేశాలు ఇచ్చే కుక్క బిస్కెట్లకు ఆశపడి అనేక భారత రాజకీయ పార్టీలు, మీడియా సంస్థలు పని చేయడం ఒక విషాదం. ఈ పార్టీలకు, మీడియా సంస్థలకు దేశం పట్ల ఉన్న గౌరవం, ప్రేమ ఎంతో ఇదే బయిటపెడుతుంది.

ఏడు బిలియన్ల మంది ఉన్న ఈ ప్రపంచంలో నిపుణులు, విద్యావేత్తలు కనీసం ఒక మిలియన్ మందే ఉన్నా, ఏదో ఒక విషయంలో ఒకే బృందం కనిపిస్తూ ఉంటుంది. వారికి స్థిరమైంది వారి ఫండింగు, వారి అజెండా! భారత వ్యతిరేకతే వారి అజెండా కాగా, నిధులు ఎటువంటివారికి, ఎవరికి వెడతాయో చెప్పనవసరం లేదు. ఒకనాటి కమ్యూనిస్టు దుష్ప్రచారాన్ని మించిపోయి నిస్సిగ్గుగా జరుగుతున్న ప్రచారాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. కమ్యూనిస్టు అజెండా ముతకగా, ముఖం మీద కొట్టినట్టుగా ఉండటమే కాదు వారు దేశంలో ఉన్నవారికి భవిష్యత్తు లేదని చెప్తుంటారు. వారి అబద్ధాలు వారికీ తెలుసు, ప్రజలకూ తెలుసు. అయినా వారు తమ అబద్ధాలను కొనసాగిస్తారు.

పెట్టుబడిదారీ దేశాల నుంచి వస్తున్న కమ్యూనిస్టు ప్రచారాన్ని ఎలా అర్థం చేసుకోవడం? అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజల పరిస్థితి కమ్యూనిస్టులు చెప్పినంత నిరాశాజనకంగా ఉందా? ఈ వ్యక్తులు, వారు ఏర్పాటు చేసిన సంస్థలు ప్రపంచం తమ క్రీడా స్థలంగా భావించి, అపారనిధులను ఉపయోగించి ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకోవడం ఎంత కాలం? ప్రజలు కళ్లు మూసుకున్నంతవరకే వారు ఈ పని చేయగలరు! అందుకే, ప్రజలు జాగృతం కావలసిన సమయం ఆసన్నమైంది. ★

## కాంగ్రెస్ మరో మహా త్యాగం

త్యాగాలు చేయడంలో చేయి పార్టీది అందె వేసిన చేయి. మేడమ్ సోనియా గాంధీ ప్రధాని పదవిని అలవోకగా త్యాగం చేసినట్టు ఆ పార్టీ నేతలు వీలైనప్పుడల్లా చెబుతూ ఉంటారు. ఇప్పుడు కూడా అలాంటి మహా త్యాగానికి కాంగ్రెస్ సిద్ధమైంది. మళ్లీ ప్రధాని పదవినే. అంతకు తక్కువ త్యాగాలు కాంగ్రెస్ చేయనే చేయదు కూడా. జూన్ 5న ఢిల్లీలో ఇండీ కూటమి సమావేశమైంది. జైళ్లలో ఉన్నవాళ్లు, అలకలో ఉన్నవాళ్లు అలా ఉండగా మిగిలిన వాళ్లు హాజరయ్యారు. సోనియా, రాహుల్, ఖర్గేలకు తప్పదు కాబట్టి వారూ వచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ ఒకటే మాట చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వైపు నుంచి ప్రధాని పదవిని ఆశించడం లేదు. అందుకే అసలు అభ్యర్థిని కూడా ప్రకటించడం లేదు అని.

అంతేకాదు. ఇండీ కూటమిలో ఉన్న అసంఖ్యాకమైన భాగస్వాములలో ఎవరైనా కనుక సాహసం చేసి అభ్యర్థిని ప్రకటిస్తే వారికి బయట నుంచి మద్దతు అనుగ్రహిస్తామని కూడా హామీ ఇచ్చారు. అంటే కూటమి ప్రభుత్వంలో (అదేదో పొరపాటున ఏర్పడితే సంగతి) అందులో కాంగ్రెస్ చేరదన్నమాట. పైగా ప్రభుత్వాన్ని ఎలా కావాలంటే అలా ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛను కూడా కాంగ్రెస్ పార్టీ భాగస్వాములకు ప్రసాదిస్తుందని కూడా రాహుల్ చెప్పేశారు. 99 స్థానాలు ఉన్నాయి కాబట్టి పెద్దన్నలా వ్యవహరించదన్నమాట.



కాబట్టి ఈ శుభసందర్భంలో ఇండీ బలం ఎంతో మరొకసారి గుర్తు చేసుకోక తప్పదు. కాంగ్రెస్ రెండంకెలతో సరిపెట్టుకుంది– 99 స్థానాలు. తరువాతి పెద్ద పార్టీ సమాజ్‌వాదీ. దీనికి 37 స్థానాలు. మూడోస్థానం టీఎంసీకి దక్కింది. దీదీకి వచ్చిన సీట్లు 29. డీఎంకే 22. ఎన్‌సీపీ 7.శివసేన (ఉద్ధవ్)9. అన్నీ కలిపితే 232. ఇప్పుడు స్పష్టంగా అర్థమై ఉండాలి– కాంగ్రెస్ పార్టీ త్యాగం వెనుక పరమార్థం. దీనికి మించిన రహస్యం కూడా ఉంది. జూన్ 4న విలేకరుల సమావేశంలో 'కొత్త భాగస్వాముల రాక' గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. ఆ రాకపోకలు ఏమీ లేవు కాబోలు. అందుకు కూడా ఈ త్యాగం చేయడానికి కాంగ్రెస్ ముందుకు వచ్చి ఉండాలి.

ఇదీ– జూన్ 5న ఖర్గే నివాసంలో జరిగిన సమావేశం సారాంశం. ప్రియాంక వాద్రా కూడా ఈ సమావేశానికి హాజరయ్యారట.

ఇంకా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే నాయకుడు ఎంకే స్టాలిన్, ఆ పార్టీవారే టీఆర్ బాలు, జార్ఖండ్ ముఖ్యమంత్రి చాంపయ్ సోరెన్, కల్పనా సోరెన్, శరద్ పవార్, సుప్రియ సూలే, అఖిలేశ్ యాదవ్, రామ్‌గోపాల్ యాదవ్, తేజస్వీ యాదవ్, సంజయ్ రౌత్, ఒమర్ అబ్దుల్లా (ఇతడు ఈ ఎన్నికలలో శ్రీనగర్‌లో ఓడిపోయాడు) కూడా వచ్చారు. సీపీఎం సీతారాం ఏచూరి, సీపీఐ డి రాజా ఎలాగూ వస్తారు. తమ నాయకుడు జైలులో కూర్చున్నాడని కాబోలు, ఆప్ నుంచి రాఘవ చద్దా కూడా విచ్చేశారు.

ఏమైనా కాంగ్రెస్ ప్రతిపాదన అద్భుతం. త్యాగం అంటే కాంగ్రెస్‌దే త్యాగం.



ఫలితాలు కొంత నిరాశ కలిగించాయి. కానీ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. కేంద్రంలో మూడోసారి సొంత బలంతో అధికారం చేపట్టేందుకు సిద్ధమైన బీజేపీకి అవసరమైన సీట్లు దక్కలేదు. కూటమి పేరుతో ఆ లోటు తీరింది. ప్రభుత్వ ఏర్పాటుకు అలా అవసరమైన సీట్లయితే వచ్చాయి. అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ దాదాపు సగం సీట్లు కోల్పోవాల్సి వచ్చింది. 2019 ఎన్నికల ఫలితాలతో పోలిస్తే, యూపీలో బీజేపీ దాదాపు సగం సీట్లు కోల్పోయింది. ఆ ఎన్నికలలో 62 సీట్లు సాధించిన బీజేపీకి ఈసారి 33 సీట్లు మాత్రమే వచ్చాయి.

# దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమూ అవసరమే!

అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టడంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని బీజేపీకి గుర్తు చేశాయి ఈ ఎన్నికలు.

నిత్యం ప్రజల మధ్యే ఉండే ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సత్వరం పరిష్కరిస్తారనే పేరుంది. ఆయన హయంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగాయి. శాంతి భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించారు. నేరగాళ్ల ఇళ్లు పడగొట్టి 'బుల్డోజర్ బాబా' గా పేరు తెచ్చుకున్నారు. అయితే అఖిలేశ్ యాదవ్ సారథ్యంలోని సమాజ్‌వాదీ పార్టీ నిలువరించడంలో ఎక్కడో లోపం జరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు.

బీజేపీ ఉత్థానానికి కారణమైన అయోధ్య ఉత్తరప్రదేశ్‌లోనే ఉంది. రామమందిర నిర్మాణం కోసం జరిగిన పోరానికి మద్దతు ఇచ్చిన ఏకైక రాజకీయ పక్షం బీజేపీయే. 2019లో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత భవ్య మందిర నిర్మాణాన్ని సాకారం చేసింది. ఆలయ శంకుస్థాపన, ప్రాణప్రతిష్ట కార్యక్రమాలను ప్రధాని మోదీ ముందుండి నడిపించారు. బీజేపీ నాయకులు కేంద్ర, రాష్ట్రభుత్వాల విజయాలతో పాటు అయోధ్య రామ మందిర నిర్మాణ అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు.

ఈసారి ఎన్నికల్లో సమాజ్‌వాదీ, కాంగ్రెస్ ఇండియా అలయెన్స్ పేరుతో కలిసి పోటీ చేశాయి. ఈ కూటమి ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి అంశాలను బలంగా ప్రచారం చేసింది. సమాజ్‌వాదీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తన ప్రసంగంలో ఎక్కువగా 'వెనుకబడిన (పిచ్‌డే) , దళితులు, అల్పసంఖ్యాక వర్గాలనే ప్రస్తావిస్తూ గణనీయంగా ఓట్లు రాబట్టారు.

బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని, రిజర్వేషన్లు ఎత్తేస్తుందన్న ప్రచారం అందులోనిదే. ఉత్తరప్రదేశ్ యువత పెద్ద సంఖ్యలో సైన్యంలో చేరుతుంటారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నివీర్ పథకం వారి ప్రయోజనాలను దెబ్బ తీస్తుందనే ప్రచారాన్ని కూడా రాహుల్, అఖిలేశ్ ద్వయం కాస్త అతిగా చేసింది. దీన్ని బీజేపీ సకాలంలో తిప్పికొట్టలేకపోయింది. బీజేపీ భారీ ర్యాలీలు, సభలకు ప్రాధాన్యత ఇచ్చింది. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ స్ట్రీట్ కార్నర్ సభలు ఎక్కుగా నిర్వహించాయి. ఫలితంగా పశ్చిమ, మధ్య, తూర్పు ప్రాంతాల్లో సమాజ్‌వాదీ పార్టీ అత్యధిక సీట్లు సాధించింది. చివరికి గతంలో బీజేపీ బలంగా ఉన్న బుందేల్‌ఖండ్‌లో విజయాలు నమోదు చేసింది.

అనేక మంది సిట్టింగ్ ఎంపీలపై వ్యతిరేకత ఉన్నప్పటికీ బీజేపీ నాయకత్వం వారిని కొనసాగించడం కూడా కొంత మేర నష్టం కలిగించింది. 30-35 శాతం మంది సిట్టింగ్ ఎంపీలకు టికెట్ నిరాకరించాలని మొదట బీజేపీ నిర్ణయించు కుంది. కానీ కొద్ది మందిని మినహా అందరికీ తిరిగి టికెట్లు




కేటాయించారు. వీరిలో గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో నెగ్గిన వారూ ఉన్నాయి. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ కుల, మతపరంగా సమాజంలో చీలిక తేవడంలో విజయం సాధించాయి. కానీ హిందూ ఓటును సమీకృతం చేయడంలో కొంత వెనుకంజ కనిపించింది.

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఉత్తర ప్రదేశ్‌లో కాస్త నిరాశకు గురి చేసి ఉండొచ్చు.కానీ అధైర్య పడాల్సిన అవసరం ఏమాత్రం లేదనే చెప్పొచ్చు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు చాలా సమయం ఉంది. ఈ లోగా ఈ లోపాలను సరిదిద్దుకుంటే పుంజుకోవడం సాధ్యమేనని చెప్పొచ్చు. అయోధ్య అంశంపై వెనక్కి తగ్గాల్సిన అవసరమే లేదు. అయోధ్య అభివృద్ధి సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు తాత్కాలికంగా అక్కడి ప్రజలను ఇబ్బంది పెట్టి ఉండొచ్చు. కానీ ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందితే అక్కడ ఆధ్యాత్మిక, పర్యాటక ఆదాయం పొందేందుకు స్థానికులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తాయనే విషయాన్ని ప్రచారం చేయాలి. ★





ప్రధాని మోదీ కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌లో మౌనంగా ధ్యానం చేసుకుంటానని అక్కడకు వెళ్లిన మరుక్షణం నుంచీ ఆ ఘట్టానికి ప్రతిపక్ష పార్టీలు శివమెత్తినట్టు ఊగిపోతూ, విపరీతమైన ప్రచారాన్ని ఇచ్చాయి. చివరి రౌండు ఓటింగ్ పూర్తి కాకుండా, ప్రధాని మోదీ ఇలా మౌనంలోకి వెళ్లడం కూడా ప్రచారమేనంటూ ప్రతి పక్షాలు మోదీకి ప్రచారం చేస్తున్నాయి. ప్రధాని మోదీ ఎన్నికల అనంతరం ఇలా చేయడం మొదటిసారి కాదు. అయితే, తమ భవిష్యత్తును తేల్చే ఎన్నికలుగా వీటిని ప్రతిపక్ష పార్టీలు భావిస్తుండడంతో, అవి మోదీ ఏమన్నా, అనకపోయినా కూడా ఉలికులికిపడుతున్నాయి. ఈ రకంగా ప్రధాని మోదీ 7వ విడత పోలింగ్‌కు బలమైన సందేశాన్ని పంపి, 'మౌనం సర్వార్ధ సాధనం' అన్న పంచతంత్ర సూక్తిని నిజం చేశారు.

# 'మౌనం సర్వార్ధ సాధనం'

ప్రతి ఎన్నికల తర్వాత ప్రధాని మోదీ ధ్యానం చేసేందుకు ఎంచుకున్న ప్రతి ప్రదేశానికీ ప్రాముఖ్యత ఉంది. ఈసారి ఆయన కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌ను ఎంచుకోవడానికి దాని నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ పాత్ర ఉండటం వల్ల మాత్రమే అనుకుంటే పొరపాటే. వివేకానంద రాక్ మెమోరియల్ నిర్వాహకులు, *'జాతిగా మనం మన వ్యక్తిత్వాన్ని, అస్తిత్వాన్ని కోల్పోయాం, అన్ని అనర్థాలకూ అదే కారణం. తను కోల్పోయిన వ్యక్తిత్వాన్ని మనం జాతికి తిరిగి ఇచ్చి, ప్రజలను జాగృతం చేయాలి'* అంటూ వివేకానందుడు అన్న మాటలను 'ఎక్స్'పై పోస్ట్ చేస్తూ ప్రధానిని ఆహ్వానించారు. ప్రధాని ఉద్దేశం కూడా ఇదే. మూడవ పర్యాయం అధికారాన్ని చేపట్టినప్పుడు బహుశ ఈ ప్రాంతం నుంచే జాగృతి కార్యక్రమం ప్రారంభం కావచ్చు! ప్రధాని 2014, 2019, 2024లో ధ్యానం చేసిన ప్రదేశాలు, వాటివెనుక ఉన్న పరమార్ధం –



**ప్రతాప్‌గఢ్**

ప్రధాని అభ్యర్థిగా 2014లో ప్రచారం నిర్వహించినప్పుడు, ఆఖరు రోజున మధ్య భారతంలోని ప్రతాప్‌గఢ్ ప్రాంతాన్ని ధ్యానం కోసం ఎంచుకున్నారు. దీని వెనుక ఉన్న కారణం హిందూ రాష్ట్ర భావనకు సంబంధించింది. శంకరుడు హిందువులను ఆధ్యాత్మికంగా, సాంస్కృతంగా ఐక్యం చేస్తే, ప్రతాప్‌గఢ్ యుద్ధం ద్వారా విదేశాలనుంచి వచ్చి భారత్‌ను ఆక్రమించుకున్న తురుష్కులపై సైనిక విజయం సాధించారు. అప్పుడప్పుడే అంకురిస్తున్న మరాఠా రాజ్యానికి, తురుష్క సామ్రాజ్యానికి మధ్య 1659లో సతారాలోని ప్రతాప్‌గఢ్‌కోట వద్ద ప్రతిష్ఠాత్మక యుద్ధం జరగడం, ఆ యుద్ధ విజయంతో హిందూ రాష్ట్ర భావనకు విత్తులు పడడం జరిగాయి.

ఈ యుద్ధం జరగడానికి కారణం కూడా తురుష్కులు హిందూ మందిరాలను ధ్వంసం చేయడమే. బీజాపూర్ సుల్తానుల సైన్యాధ్యక్షుడు అఫ్జల్ ఖాన్ తుల్జాపూర్‌లో శివాజీ కుటుంబం కులదేవతగా భావించే భవానీ మందిరాన్ని ధ్వంసం చేసి అపవిత్ర పరిచాడు. తర్వాత పండరిపురంలో విఠలుని ఆలయాన్ని, మరొక ఆలయాన్ని కూడా ధ్వంసం చేసి వాయీ అనే ప్రాంతంలో శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. అయితే, ఆలయ విధ్వంసాల పట్ల, హిందూమతం పట్ల చూపుతున్న నిరాదరణకు తీవ్ర అభ్యంతరాన్ని, ఆగ్రహాన్నీ వ్యక్తం చేస్తూ స్థానిక దేశ్‌ముఖ్‌లు అతడికి సహకరించేందుకు నిరాకరించారు. దీనితో ప్రతాప్‌గఢ్ యుద్ధానికి వేదిక సిద్ధమైంది. అంతకు ముందు అఫ్జల్ ఖాన్ నేతృత్వంలో జరిగిన యుద్ధంలో శివాజీ పెద్ద కుమారుడైన శంభాజీ మరణించడంతో శివాజీపైకి కూడా బీజాపూర్ సుల్తాన్లు అతడినే యుద్ధానికి పంపారు. అయితే ఈసారి కథ తిరగబడింది. బీజాపూర్ నుంచి తిరిగి వెడుతూ 1659లో సంధికోసం ఆహ్వానించిన సందర్భంలో అఫ్జల్‌ఖాన్ శివాజీపై దాడి చేయడానికి యత్నించి, అతడి చేతిలో తానే మరణించాడు. అఫ్జల్ ఖాన్ మరణానంతరం ఆయన సేనలు గందరగోళానికి గురయ్యాయి. శివాజీ నేతృత్వంలో జరిగిన ఈ యుద్ధంలో బీజాపూర్ దళాల పై మరాఠాలు తిరుగులేని విజయాన్ని సాధించి, భారత్‌కు, హిందుత్వకు ఆ దినాన్ని ఒక కొండగగుర్తును చేశారు. తర్వాత కొద్ది నెలల్లోనే శివాజీ 17 కోటలపై ఆధిపత్యాన్ని కైవసం చేసుకుని, ప్రతిష్ఠను సంపాదించాడు.

ప్రధాని మోదీ ఈ ప్రదేశాన్ని ఎంచుకోవడం ద్వారా ప్రజల మనసుల నుంచి మరుగవుతున్న హిందూరాష్ట్ర స్థాపకుడైన శివాజీ మహారాజును



గౌరవించ డమే కాదు, ఆయన ఎంతటి గొప్ప శక్తినైనా ఎదుర్కొని, తన ధర్మాన్ని కాపాడుకున్న తీరును పట్టి చూపారు. ఒకరకంగా చూస్తే, తాను దేశాన్ని ఏ దిశలో తీసుకువెళ్లను న్నారో ప్రధాని ఇక్కడ ధ్యానం చేయడం ద్వారా చెప్పకనే చెప్పారు.



**2019లో కేదార్‌నాథ్**

గత సార్వత్రిక ఎన్నికల ఆఖరు రోజున కేదార్‌నాథ్‌లో ధ్యానం చేయాలని నిర్ణయించుకున్నారు. దీనికి గల ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఒక ఎత్తు అయితే, హిందూ పునరుద్ధరణకు చరిత్రాత్మక పోరాటాన్ని ఆది శంకరులు ఇక్కడ నుంచే ప్రారంభించి నాయకత్వం వహించారన్న విషయం మరొక ఎత్తు. "భారత జాతీయ జీవనంలో శ్రీకృష్ణ పరమాత్మ తరువాత జగద్గురువులు శ్రీశంకరాచార్యుల అవతారమే దేశంలోని మౌలికమైన ఏకత్వానికి వ్యావహారిక రూపం చేకూర్చింది. కృష్ణభగవానుడి భిన్న భిన్న విచారశాఖలలో భగవద్గీత ద్వారా ఏకత్వాన్ని స్థాపించడానికి ప్రయత్నించి, ధర్మరాజు సామ్రాజ్యం ద్వారా జాతీయతను స్థాపించాడు. శంకరులు భారతీయ ఐక్యత కోసం ధర్మరాజువంటి రాజకీయ పురుషుడిని తయారు చేయలేదు. కానీ, జాతీయ జీవనంలోని ప్రతి ఒక్క క్షేత్రంలోనూ ఏకత్వం స్థాపించారు. ఆ ఏకత్వంలో పారంపర్యంగా సంస్కారం నిలుపుతూ వచ్చే వాళ్లని సృష్టించారు. దానితో సాంస్కృతిక జీవనంలోని ఏకత్వానికి శక్తి లభించింది. అందుచేత, ఆనాటిదాకా భిన్నమై, ఆంతరికంగాఉన్న భారతీయ ఐక్య భావం సత్యంగా పరిణమించింది. అనేకత్వంలో ఏకత్వమన్న ప్రాచీన సిద్ధాంతానికి శంకరాచార్యులే ఆధ్యాత్మిక, భౌతిక, నైతిక, ధార్మిక, సాంఘిక, రాజనైతిక క్షేత్రాలలో తన అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, వ్యవహారంలోకి తెచ్చారు. ఈ సిద్ధంతమే మానవజాతికి శాంతి, కళ్యాణాదులను ప్రతిపాదిం చటానికి కారణమైంది," అంటూ ఆదిశంకరుల ప్రాముఖ్యతను పండిత్ దీనదయాళ ఉపాధ్యాయ ఒక సందర్భంలో వివరించారు. అంతటి మహానుభావుడు తన కార్యానికి అవసరమైన జ్ఞానాన్ని పొంది, శ్రీకారం చుట్టిన క్షేత్రమే కేదార్‌నాథ్ అని చెప్పవచ్చు. ఈ భావనలకు జీవం పోసేందుకే ప్రధాని మోదీ తన రెండవ పర్యాయ పాలనను ప్రారంభించే ముందు ప్రతీకాత్మకంగా ఇక్కడ ధ్యానం చేశారు.

కేదార్‌నాథ్ మందిరానికి కిలోమీటర్ దూరంలో కూడా లేని రుద్ర గుహల్లో ఆయన ఆధ్యాత్మిక సాధనను సాగించారు. వలసవాద పాలనలో దోపిడీకి, విధ్వంసానికి గురైన మందిర వ్యవస్థకు పూర్వవైభవం తేవడం ద్వారా హిందు వులలో సాంస్కృతిక, ధార్మిక పునరుజ్జీవనానికి ఆయన చేస్తున్న కృషి ఎనలేనిది. ఆ గుహలను గఢ్వాల్ మండల్ వికాస్ నిగమ్ నిర్వహిస్తోంది. ప్రధాని మోదీ ధ్యానం చేసిన అనంతరం వాటికి తీవ్రమైన డిమాండ్ పెరిగిపోయినట్టు వార్తలు చెప్తున్నాయి. భక్తులు, పర్యాటకులూ కూడా మందిరంతో పాటు ఆ గుహలను కూడా సందర్శిస్తున్నారు. వారు ప్రధాని మోదీ స్ఫూర్తిని గ్రహించడం ముఖ్యం అన్నది వేరే విషయం.

**వివేకానంద రాక్ మెమోరియల్**

ఆ ప్రదేశంలో దేశ ప్రతిష్ఠ, ఆత్మగౌరవం, పురోగతి కోసం ధ్యానం చేసిన వారిద్దరూ 'నరేంద్రులు' కావడం విశేషం. నరేంద్ర దత్తుగా జన్మించి, అనంతరం స్వామి వివేకానందగా ప్రాచుర్యం పొందిన రామకృష్ణ పరమహంస శిష్యుడు 1892లో మొదటిసారి భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఏమిచేయాలనే దానిపై మూడు రోజులపాటు ధ్యానం చేసి, మార్గాన్ని తెలుసు కున్నారు. తాజాగా, 2024లో ప్రధాని మోదీ 'వికసిత భారత్'ను సాధించేందుకు మార్గాన్ని తెలుసుకునేందుకు ఇక్కడ రెండు రోజులు ధ్యానం చేశారు.

ప్రధాని మోదీ ఈ ప్రదేశాన్ని ఎంచుకోవడానికి ఎన్నో ఇతర కారణాలు కూడా ఉన్నాయి. దేశపు దక్షిణపు అంచుల్లో గల వివేకానంద రాక్ మెమోరియల్‌ను ఎంచుకోవడం అంటే, ఉత్తర, దక్షిణాల మధ్య కృత్రిమంగా గీసిన రేఖను చెరిపివేయడమే కాదు, 'హిందూత్వం డెంగ్యూ, మలేరియావంటిదంటూ' ప్రకటనలు చేసి ప్రజలను రెచ్చగొట్టేందుకు యత్నించిన నాయకుల బండారాన్ని బయటపెట్టే యత్నం. వాస్తవానికి, ప్రధాని మోదీ ఈ ఏడాది జనవరి నుంచే పలుమార్లు తమిళనాడును సందర్శించారు. అయోధ్య రామమందిర ప్రతిష్ఠ సందర్భంగా తాను చేపట్టిన దీక్ష విరమణకు ముందు ఆయన రామేశ్వరం సహా ఆ రాష్ట్రంలో పలు పుణ్యక్షేత్రాలను సందర్శించారు.

**ఇది ఒక సంగమ స్థలి:**

హిందూత్వ ఐక్యత కోసం కలలుగన్న స్వామి వివేకానందుడు ఈ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి కారణం అది ఒక సంగమస్థలం కావడమే. కన్యాకుమారి అనేక కలయికలకు వేదిక. దేశంలోని పవిత్ర నదులన్నీ భిన్న సముద్రాలలో కలుస్తాయి. కాగా, ఆ సముద్రాలు ఈ ప్రాంతంలో సంగమిస్తాయి. దీనితోపాటుగా, ప్రస్తుతం భారత్ భావన పట్ల గల అనేక సిద్ధాంతాల సంగమం కూడా కనిపిస్తుంది. ఇక్కడ వివేకానంద రాక్‌మెమోరియల్, తిరువళ్లువార్ విగ్రహం, గాంధీ మండపం, కామరాజార్ మణిమండపం ఉన్నాయి. ఈ మహానుభావుల ఆలోచనా స్రవం తులన్నీ కూడా జాతీయ ఆలోచనగా ఇక్కడ కలుస్తాయి. ఇది జాతి నిర్మాణానికి గొప్ప స్ఫూర్తిని ఇస్తుంది.

ఈ రాయిపైనే వివేకానందుడికి 'భారత్' అంటే ఏమిటో అవగతమైంది కనుకనే ఈ ప్రదేశానికి ఆయన పేరు పెట్టారు. జీవితంలో అర్థం కోసం అన్వేషిస్తూ దేశ సంచారం చేస్తున్న వివేకానందుడు అనేక కారణాలతో అనైక్యతతో కునారి ల్లుతున్న సామాన్య ప్రజలు పడే కష్టాలను, బాధలను చూశాడు. ప్రజలను విస్తృతమైన దారిద్ర్యం పట్టిపీడిస్తుండడంతో పాటు వారిలో ఆత్మగౌరవం, విద్య లేకపోవడం ఆయనను చాలా బాధపెట్టాయి. ఈ పేదలకు ఆయన ఏమైనా చేయాలని భావించారు. వారి ఆత్మగౌరవాన్ని, మర్యాదను పునరుద్ధరించాలని భావించాడు. కానీ, దానికి మార్గమేమిటన్నది ఆయన మనసులో రూపుదిద్దుకోలేదు.

అటువంటి మానసిక స్థితిలో ఆయన డిసెంబర్ 24, 1892న కన్యాకుమారిని చేరుకున్నారు. సముద్రంలో ఎత్తైన రాయిని గమనించిన ఆయన అక్కడ ధ్యానం చేయాలనుకున్నారు. అయితే, పడవవారెవరూ ఆయనను అక్కడకు తీసుకువెళ్లడానికి అంగీకరించలేదు. దీనితో, స్వయంగా సము ద్రంలో ఈదుకుంటూ వెళ్లారుట. ఆ రాయిపై కూర్చుని ఆయన





# నాడు నెహ్రూ... నేడు మోదీ...

భారత్ గతం, వర్తమానం, భవిష్యత్తుపై ధ్యానం చేయడం ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఆయన ధ్యానంలోనే ఉండి పోయారు. తన ధ్యానంలో వైదిక కాలపు వైభవం కళ్లముందు మెదిలి ఆయన కళ్లకు నీరు వచ్చిందిట. ఇక్కడే ఆయనకు 'ఐక్య భారతావని'కి మార్గమేమిటో దర్శనమైంది. అనంతరం ఆయన ఒక తీర్మాన రూపంలో దానిని ప్రతిపాదించారు. దానినే '1892 కన్యాకుమారి తీర్మానం' అని కూడా అంటారు. ఇక్కడ ధ్యానం చేసిన తర్వాతే ఆయన ఒక విషయాన్ని గ్రహించారు, 'కడుపు ఖాళీగా ఉన్నవాడితో భగవంతుడి గురించి చర్చించకూడదు' అని. అందుకే ఆయన తన తీర్మానంలో సన్యాసులందరినీ సామాజిక సేవలో నిమగ్నం చేయాలని, హిందువులలో అంతర్లీనంగా గల ఆధ్యాత్మికశక్తిని జాగృతం చేయాలన్నది ఆయన సంకల్పించారు. విస్తృతమైన దారిద్ర్య పరిస్థితులు నెలకొని కనీస అవసరాలైన ఆహారం, నీరు, నిలవడానికి నీడ, ధరించడానికి దుస్తులు, ఔషధాలు కూడా లేని సామా న్యులకు తక్షణమే కావలసింది ఆధ్యాత్మికత కాదని గ్రహించడం వల్లనే ఆయన పాశ్చాత్య దేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు.

భౌతికవాదం పాలించే పాశ్చాత్యదేశానికి వెళ్లి, మన దేశ ప్రజలకు వారు చేసే భౌతిక సహాయానికి బదులుగా నేను వేదాంత సందేశాన్ని ఇస్తానని స్వామీజీ తన అనుయాయులతో చెప్పి, చికాగో కాంగ్రెస్‌లో సర్వమత సమ్మేళన సభలో పాల్గొని ప్రసంగించారు. తిరిగి వచ్చిన స్వామీజీ యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రాబోయే యాభై ఏళ్ల వరకు మనకు కీలకమైంది. 'భారత మాత!' ప్రస్తుతానికి ఇతర దేవుళ్లని పక్కన పెట్టి, మన జాతిని జాగృతం చేయడమనే కార్యాన్నే భగవంతుడిగా చేసుకుందాం. 'మానవ సేవే మాధవ సేవ'– మన చుట్టూ విరాటస్వరూపంగా గల భగవంతుడిని మనం పూజించలేనప్పుడు ఇతర దేవుళ్లను పూజించి ఉపయోగమేమిటి? మనం ఈ మానవాళిని పూజించినప్పుడే ఇతర దేవుళ్లను పూజించగలం. అందుకు కావలసింది చిత్తశుద్ధి మాత్రమే. అది మన చుట్టూ ఉన్న సర్వజీవులను గౌరవించి పూజించినప్పుడు మాత్రమే వస్తుంది. మనం ఒకరి పట్ల ఒకరం అసూయతో ఉంటూ నిరంతరం కొట్టుకోవడం కాకుండా పరస్పర గౌరవంతో ఐక్యత సాధించాలి. అనైక్యత అనే ఈ ఘోర కర్మ వల్లనే మనం బాధలను అనుభవిస్తున్న ప్పటికీ, మనం కళ్లు తెరవడం లేదంటూ ఆయన వారిలో స్ఫూర్తి నింపారు. ( CW-III 300-301)

ప్రస్తుత ప్రధాని నరేంద్రుడు కూడా భారతదేశాన్ని కులమతాల ఆధారంగా అనైక్యం చేస్తున్న శక్తులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, 'వికసిత భారత్'ను సాధించడం కోసమే ఈ ధ్యానం. స్వామి వివేకానందుడు – నరేంద్రునిగా ఉన్న సమయంలో దేశంలో హిందువుల మధ్య కులం సహా పలుకారణాల వల్ల గల అనైక్యతను చూసి చలించిపోయి పరిష్కారం కోరుకున్నారో, ప్రధాని కూడా అవే పరిస్థితులకు పరిష్కారాన్ని కోరుకుంటున్నట్టు ఉంది. ఇరువురి ఆశయమూ 'భారత మాత' తన పూర్వవైభవాన్ని పొందేలా చూడటమే. ఆ మార్గంలోనే పయనిస్తున్న ప్రధాని తన మూడవ విడత పాలనలో దానిని సంపూర్ణంగా సాధిస్తారని ఆశిద్దాం. ★

ఈసారి ఫలితాలలో మనకి 400 స్థానాలు ఇవ్వాలని ఒక పిలుపు ఇచ్చేసి, అతి విశ్వాసంతో మోదీ ఉండిపోలేదు. ఆ లక్ష్య సాధనకు తను నడుం కట్టారు. తన సహచరులను, శ్రేణులను అందుకు తగ్గట్టే కదిలించారు.

ఎన్నికల ప్రకటన వెలువడిన తరువాత మోదీ 65 రోజుల పాటు అవిశ్రాంతంగా ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఏప్రిల్ 13న ఆయన జమ్ములో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 28న తమిళనాడులో ముగించారు. 73 ఏళ్ల మోదీ, నడి వేసవిలో ఈ మహా యజ్ఞం నిర్వహించారు. భారత దేశమంతటా పార్టీ గెలుపు కోసం మోదీ ప్రచారం సాగించారు. భారత ఉత్తర, దక్షిణ అంటూ విధ్వంసక నినాదాలను ఆయన తుత్తునియలు చేశారు. దక్షిణ ప్రాంతంలోను తమ పార్టీకి ఆదరణ ఉన్నదని ఆయన నిర్ద్వంద్వంగా నిరూపించగలిగారు.

ఈ ప్రచారంలో సహజంగానే మోదీ మహా సేనాని పాత్ర వహించారు. ఇంకా అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వశర్మ, అన్నామలై, సువేందు అధికారి, ఈటల రాజేంద్ర వంటివారు తమ వంతు పాత్ర నిర్వహించారు.

## రికార్డులు

–1962 తరువాత పూర్తి మెజారిటీతో ఒక పార్టీ మూడు దఫాలు వరసగా అధికారంలోకి మళ్లీ ఇప్పుడే. అంతకు ముందు అది ప్రథమ ప్రధాని నెహ్రూ కాలంలో జరిగింది.

–జూన్ 2, 2024 వరకు చూస్తే–

కాంగ్రెస్ పార్టీ (వేర్వేరు పేర్లతో) 54 సంవత్సరాల, 123 రోజులు అధికారంలో ఉంది.

బీజేపీ (వాజపేయి, మోదీ) 16 సంవత్సరాల, 87 రోజులు పాలించింది.

జనతాదళ్ 2 సంవత్సరాల 269 రోజులు.

జనతాపార్టీ 2 సంవత్సరాల 126 రోజులు.






సుజాత గోపగోని, 6302164068

సార్వత్రిక సమరానికి తెరపడింది. భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ తరపున ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధానమంత్రి పదవిని అధిరోహించారు. అయితే బీజేపీకి ఈసారి దక్షిణాది నుంచి బాగా కలిసొచ్చింది. పార్టీ గతంలో కంటే బాగా పుంజుకుంది. ఉత్తరాదిలోనే కాదు.. దక్షిణాదిలోనూ సత్తా చూపిస్తామని నిరూపించింది. క్షేత్రస్థాయిలో మూలాల నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా దూసుకెళ్తోంది. అందుకే క్రమక్రమంగా సీట్లను, ఓట్లను పెంచుకుంటూ పోతోంది. ముఖ్యంగా తెలంగాణలో ఎనిమిది ఎంపీ సీట్లలో విజయం సాధించడం పార్టీకి ఊతం ఇచ్చింది. తోటి తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎన్డీఏ కూటమి అఖండ విజయం నమోదు చేసుకుంది అక్కడ. సొంతంగా బీజేపీ మూడు సీట్లను గెలుచుకుంది. భావి ఎన్నికలకు భరోసాను ఇచ్చింది. పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపింది.

# రెట్టింపైన బలం..

బీజేపీ దక్షిణాది రాష్ట్రాల్లోకెల్ల తెలంగాణలో ముందంజలో నిలిచింది. ఎక్కువ సీట్లను అందించింది. ఎన్డీఏ హ్యాట్రిక్‌లో తనదైన మార్క్‌ను చూపించుకుంది. పదేళ్ల అధికారంలో కన్నూ మిన్నూ కానకుండా.. ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసేలా చట్టసభల్లో సభ్యులను, చివరకు మంత్రులను కూడా కట్టడిచేసి ప్రగతి భవన్‌ను గడీలా మార్చుకున్న వారిని తెలంగాణ ఓటర్లు ఆమడ దూరం విసిరి కొట్టారు. దాంబికాలకు పోకుండా, అరచేతిలో స్వర్గం చూపించకుండా.. అలవికాని హామీలు ఇవ్వకుండా.. ప్రత్యర్థి పార్టీలను పరుష పదజాలంతో విమర్శించకుండా.. గంభీరమైన రాజకీయాలు చేస్తున్న బీజేపీని ప్రజలు ఆదరించారు. ఆదరిస్తున్నారు.. ఇకపైనా ఆదరించబోతారన్న సంకేతాలను తెలంగాణ ఓటర్లు ఇచ్చారు. అందుకే ఉవ్వెత్తున ఎగిసిపడ్డా అథఃపాతాళానికి పడిపోయిన బీఆర్ఎస్ స్థానాన్ని బీజేపీ ఆక్రమించబోతోంది. అసెంబ్లీ ఎన్నికల్లోనే ఆ సంకేతాలు కనిపించినప్పటికీ.. లోక్‌సభ ఎన్నికలకు వచ్చేసరికి ఆ భరోసా స్పష్టంగా తేటతెల్లమయ్యింది. జాతీయత, దేశభక్తి, ప్రాంతీయ భక్తి, నిజాయతీ, ముక్కుసూటి రాజకీయాలు తెలంగాణ ఓటర్లను ఆకట్టుకున్నాయన్న అంశం బాహాటమయ్యింది. అధికార కాంగ్రెస్ పార్టీతో కలబడి.. ఆ పార్టీతో సమానంగా లోక్‌సభ సీట్లు సంపాదించుకున్న బీజేపీ భారత రాష్ట్ర సమితికి దాదాపు సమాధి కట్టింది.

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ సీట్లు మాత్రమే కాదు..ఓట్లను కూడా భారీగానే పెంచుకుంది. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాలకు గాను హైదరాబాద్ స్థానాన్ని ముస్లిం సామాజిక వర్గ ఓట్లు ఎక్కువగా ఉన్న ఎంఐఎం ఎప్పటిలాగే గెలుచుకుంది. ఇక మిగతా 16 నియోజకవర్గాలను బీజేపీ, కాంగ్రెస్ చెరి సమానంగా పంచుకున్నాయి. రాష్ట్రంలో దశాబ్దకాలం పాటు ఓ వెలుగు వెలిగిన భారత రాష్ట్ర సమితి కనుమరుగైపోయింది. గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే చతికిలబడిపోయిన ఆ పార్టీ, ఆరునెలలకు జరిగిన సార్వత్రిక ఎన్నికల నాటికి అసలు పోటీలోనే లేకుండా పోవడం రాష్ట్రంలో ప్రధాన చర్చనీయాంశమైంది. ఆ స్థానాన్ని అధికారంలోని కాంగ్రెస్ పార్టీ కాకుండా.. బీజేపీ భర్తీ చేయడం ఇక్కడ విశేషంగా చెప్పుకోవచ్చు.

**ప్రతీ ఎన్నికల్లో.. పక్కా వ్యూహంతో... :**

రాష్ట్రం నుంచి పార్టీ లోక్‌సభలో గతంలో ఉన్న స్థానాల నుంచి క్రమంగా పుంజుకొంటూ వస్తోంది. గత ఎన్నికల్లో నాలుగు స్థానాలు దక్కించుకున్న బీజేపీ.. ఇప్పుడు రెట్టింపు స్థానాలను సాధించింది. ఈ లెక్కలు తెలంగాణలో పెరుగుతున్న బీజేపీ ప్రభావానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక తర్వాత తెలంగాణనే అధికారంలోకి వచ్చేందుకు లక్ష్యంగా ఎంచుకున్న కమల నాథులు, ప్రతి ఎన్నికల్లోనూ ఓట్లు, సీట్ల సంఖ్యను పెంచుకుంటూనే ఉన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే సీటు గెలుచుకున్న పార్టీ ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నాలుగు లోక్‌సభ స్థానాలు గెలుచుకుంది. ఇక, ఇటీవలి అసెంబ్లీ పోరులో 8 సీట్లతో పట్టును మరింత పెంచుకుని, ప్రస్తుత లోక్‌సభ సమరంలోనూ 8 స్థానాల్లో గెలిచి సత్తా చాటింది.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఐదు నెలల పాటు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతూ, అధికార, ప్రతిపక్షాల కంటే ముందే బలమైన అభ్యర్థులను ఎంపిక చేసింది. అభ్యర్థులు దాదాపు రెండు నెలల పాటు ప్రచారం నిర్వహించే అవకాశం కల్పించింది. అధికార కాంగ్రెస్‌పార్టీలోని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో లోపాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేలా ప్రణాళికల్ని అభ్యర్థులు అమలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌షా, పార్టీ



జి. కిషన్ రెడ్డి
సికింద్రాబాద్




బండి సంజయ్
కరీంనగర్



డి.కె. అరుణ
మహబూబ్‌నగర్



ఈటల రాజేందర్
మల్కాజ్‌గిరి



కొండా విశ్వేశ్వర్ రెడ్డి
చేవెళ్ల





జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులను రాష్ట్రానికి వివిధ సభలు, సమావేశాలకు రప్పించింది. రాష్ట్రంలో పట్టు పెంచుకునేందుకు రూపొందించుకున్న వ్యూహాన్ని పక్కాగా అమలు చేసి, లక్ష్యాన్ని సాధించింది. అసలు ఎన్నికల ప్రక్రియ మొదలు కాకముందే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక దఫా రాష్ట్రంలో ప్రచారాన్ని ముగించారు. మూడుసార్లు రాష్ట్రానికి వచ్చి ఐదు బహిరంగ సభలు, ఒక రోడ్ షోలో పాల్గొన్నారు. ఇక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత మూడుసార్లు వచ్చి ఐదు బహిరంగ సభల్లో పాల్గొన్నారు.

**భరోసా ఇచ్చిన మోదీ గ్యారెంటీ**

మోదీ గ్యారెంటీ, డబుల్ ఇంజిన్ నినాదాన్ని బీజేపీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లింది. 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్య రామ మందిరం నిర్మాణం వంటి సాహసోపేత అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కమల దండు విజయవంత మైందని లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయి. దీనికి తోడు ఇవి రాష్ట్రానికి సంబంధించిన ఎన్నికలు కావని దేశంలోని పాలనను నిర్ణయించేవన్న ప్రచారాన్ని జనంలోకి తీసుకెళ్లారు. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికలతో సంబంధం లేదని, కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలో వచ్చే అవకాశం లేదని విస్తృతంగా ప్రచారం చేశారు. కేంద్రంలో అధికారం చేపట్టే బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చేసిన ప్రచారం కూడా ప్రయోజనం చేకూర్చింది. రాష్ట్రంలో గతంలో పట్టణ ప్రాంతానికే పరిమితమైన బీజేపీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల ఓటు బ్యాంకును కొల్లగొట్టి ఎక్కువ సీట్లను సాధించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేక ఓట్లు బీజేపీకి బదలాయింపు జరిగింది.

**పరువు నిలుపుకున్న కాంగ్రెస్**


ఆరునెలల క్రితం 64 అసెంబ్లీ స్థానాలను గెల్చుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ.. తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఆధిక్యాన్ని సాధించింది. ఈ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలని తీవ్రంగా ప్రయత్నించింది. మంత్రులను, ముఖ్యనాయకులను లోక్‌సభ స్థానాల వారీగా ఇన్‌ఛార్జులుగా నియమించి హోరాహోరీగా పోరాడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముమ్మరంగా ప్రచారం చేశారు. అయితే ఒక్క మహబూబ్‌నగర్ మినహా మిగిలిన 8 స్థానాలను కాంగ్రెస్ గెల్చుకొంది. మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కంటే లక్ష ఓట్ల ఆధిక్యాన్ని సాధించిన కాంగ్రెస్, లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం గట్టిగా పోరాడి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయింది. బీఆర్ఎస్ భారీగా ఓట్లను కోల్పోయిన చోట బీజేపీ ఎక్కువగా లబ్ధి పొందింది. నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్ తదితర లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీకి అసెంబ్లీ ఎన్నికలకు మించి ఓట్లు వచ్చాయి. ఆదిలాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో 3 స్థానంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు బీజేపీకి గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ.. అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర పోటీ ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు భారీ తేడాతో చాపచుట్టేసింది.

అసెంబ్లీ ఎన్నికల్లో నామమాత్రంగా సీట్లు పొందిన బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా ఎనిమిది సీట్లు గెలుచుకొంది. కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అన్నట్లుగా నిలిచింది. బీజేపీ అధిష్ఠానం అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు అన్ని జాగ్రత్తలూ తీసుకుంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టి విజయం సాధించింది. ఆ పార్టీకి ఆయువుపట్టు లాంటి కరీంనగర్‌లో భారీ ఆధిక్యంతో విజయాన్ని నమోదు చేసింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న మెదక్ లోక్‌సభ స్థానాన్ని కూడా దక్కించుకొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ ఉండే మహబూబ్‌నగర్ కూడా బీజేపీ ఖాతాలో చేరింది. కరీంనగర్‌లో బండి సంజయ్ 2.25 లక్షల ఓట్ల మెజార్టీని సాధించారు.

**గ్రేటర్ హైదరాబాద్‌లో కమల వికాసం**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాలుగు లోక్‌సభ నియోజకవర్గాల్లో హైదరాబాద్ మినహా సికింద్రాబాద్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి నియోజకవర్గాల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. గ్రేటర్ పరిధిలో అధికార పార్టీ గానీ, ప్రతిపక్ష పార్టీ గానీ ఒక్క స్థానంలో కూడా ప్రభావం చూపించలేకపోయారు. బీజేపీ అభ్యర్థులు జి.కిషన్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ తమ సమీప ప్రత్యర్థులపై సునాయాసంగా గెలుపొందారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పాగా వేస్తే.. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారం లోకి తీసుకురావచ్చన్న ఆలోచనతో బీజేపీ అగ్రనేతలు ఇక్కడి లోక్‌సభ నియోజకవర్గాలపై దృష్టి కేంద్రీక రించారు.

గతేడాది జులై నుంచే అగ్రనేతలు నరేంద్రమోదీ, అమిత్‌షా పకడ్బందీగా ప్రణాళికలను రూపొందించారు. ఎన్నికల షెడ్యూలు ప్రారంభం కాగానే.. నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, పీయూష్‌గోయల్ తదితరులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇక్కడ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వీరికి అదనంగా ఇతర రాష్ట్రాల నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ అభ్యర్థుల






విజయం కోసం శ్రమించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈటల రాజేందర్ రికార్డులు తిరగరాశారు. రాజధాని పరిధిలో ఇప్పటి వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ 2,82,186 కాగా... ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పేరిట ఉన్న ఆ రికార్డును మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన ఈటల రాజేందర్ తిరగరాశారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిపై 3,91,475 ఓట్ల ఆధిక్యం సాధించారు.

**భారీగా పెరిగిన బీజేపీ ఓట్లశాతం**

2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ శాతాన్ని పరిశీలిస్తే అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ 39.40శాతం, బీఆర్ఎస్ 37.35 శాతం, బీజేపీ 13.90శాతం ఓట్లు సాధించింది. ఈ లెక్కల్ని పరిశీలిస్తే 39 ఎమ్మెల్యే సీట్లను గెలుచుకున్న బీఆర్ఎస్ ఒక్క సీటు గెలుచుకోలేదు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 40.10 శాతం ఓట్లు రాగా, బీజేపీకి 35.08 శాతం, బీఆర్ఎస్‌కు కేవలం 16.68 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. బీఆర్ఎస్ ఓటు బీజేపీకి గణనీయంగా మళ్లినట్లు ఫలితాలను బట్టి స్పష్టమవుతోంది. కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల కంటే ఓటు శాతాన్ని పెంచుకున్నా, బీఆర్ఎస్ గణనీయంగా కోల్పోయిన ఓటు బీజేపీకి లాభించింది. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, భువనగిరి, నాగర్‌కర్నూల్, జహీరాబాద్, పెద్దపల్లి స్థానాలను కాంగ్రెస్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల, మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ స్థానాలను బీజేపీ, హైదరాబాద్‌ను ఎంఐఎం దక్కించుకున్నాయి. బీజేపీ నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా పోటీ చేసిన మరో ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు గెలుపొందారు. నల్గొండ నుంచి గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌కు తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే అత్యధికంగా 5.5 లక్షల మెజార్టీ వచ్చింది. మహబూబ్‌నగర్ నుంచి బీజేపీ తరపున డి.కె. అరుణ అతి తక్కువగా 4,500 ఓట్ల తేడాతో గెలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండే మహబూబ్ నగర్ లోక్‌సభ స్థానంలో బీజేపీ గెలిచింది. రాష్ట్రంలో పైకి త్రిముఖ పోటీలా కనిపించినా ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీల మధ్యనే సాగిందన్న విషయం ఫలితాలను బట్టి స్పష్టమవుతోంది.



ధర్మపురి అర్వింద్
నిజామాబాద్



ఎం. రఘునందనరావు
మెదక్



గోడం నగేశ్
ఆదిలాబాద్


**రంగు వెలసిపోయిన గులాబీ జెండా**

తెలంగాణ ఆవిర్భావం తర్వాత తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమిపాలైన బీఆర్ఎస్‌ను లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ ఎన్నికల్లో గులాబీ జెండా వైభవం కోల్పోయింది. పార్టీ అధినేత కేసీఆర్ సహా ముఖ్యనేతలు విస్తృతంగా ప్రచారం చేసినా ఫలితం దక్కకపోగా, పలు నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు నామమాత్రపు పోటీ కూడా ఇవ్వలేకపోయారు. ఫలితంగా సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పత్తా లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఏ ఒక్క నియోజకవర్గంలోనూ ప్రభావం చూపలేకపోయింది. ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ రౌండ్‌లోనూ ఆధిక్యం కనబర్చలేకపోయారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక్క సీటునూ గెలుచుకోలేక చతికిలపడింది. కేవలం ఖమ్మం, మహబూబాబాద్‌లలో మాత్రమే రెండో స్థానం పొందింది. 14 సీట్లలో మూడో స్థానం, హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో నాలుగో స్థానానికి పరిమితమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం తీవ్ర నైరాశ్యంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కకపోవడం పెద్ద ఎదురుదెబ్బే. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకూ తెలంగాణలో ఒక్క ఎంపీ సీటును కూడా గెలుచుకోకపోవడం ఇదే తొలిసారి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైనా.. కనీసం 39 స్థానాలు సాధించి ప్రధాన ప్రతిపక్ష హోదాలో నిలిచింది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి.. స్థానాల పరిధిలో తన ఆధిక్యాన్ని చాటింది. లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఏడు స్థానాల్లో కూడా ఉనికిని చాటుకోలేకపోయింది. అవన్నీ బీజేపీ గెలుచుకొంది. బీఆర్ఎస్‌కు కంచుకోటగా భావించే మెదక్ పార్లమెంటు స్థానంలోనైనా గెలుస్తామని ఆశించినా.. అది కూడా భంగపాటే అయింది.

ఈ ఎన్నికల్లో జాతీయస్థాయిలో కేసీఆర్ పాత్ర ఏమీ ఉండదనే భావనతో పార్టీ శ్రేణులు కూడా బీఆర్ఎస్ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోలేదని అర్థమవుతోంది. కాంగ్రెస్, బీజేపీలకు తామే బలమైన ప్రత్యామ్నాయమనే విశ్వాసాన్ని పార్టీ శ్రేణుల్లో నింపడంలో బీఆర్ఎస్ అధిష్ఠానం విఫలమైంది. పార్లమెంటులో ప్రశ్నించే తెలంగాణ గొంతుకను గెలిపించాలని ఆ పార్టీ చేసిన విజ్ఞప్తిని ప్రజలు తిరస్కరించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ మొదటి టికెట్‌ను సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డికి ప్రకటించారు. కానీ ఆయన కాంగ్రెస్ గూటికి చేరారు. ఆ తర్వాత వరంగల్ టికెట్‌ను అరూరి రమేశ్‌కు ఇస్తామంటే ఆయన వద్దని బీజేపీలో చేరారు. కడియం శ్రీహరి కుమార్తె కావ్యకు టికెట్ ఇస్తే.. ఆమె వెంటనే కాంగ్రెస్‌లో చేరి, ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పక్షాన సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా నిలబడ్డారు. మరికొందరు ఎమ్మెల్యేలు కూడా బయటకు వెళ్లిపోతారనే ప్రచారం జోరుగా సాగడం పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన అభద్రతా భావం కొట్టుమిట్టాడింది. అధిష్ఠానం ఈ పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం కూడా చేయలేదు. కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అనే విశ్వాసాన్ని.. పార్టీలో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల్లో పెంపొందించలేకపోయారు. దీంతో ఎన్నికల పోరు మొదలుకాకముందే బీఆర్ఎస్ పోటీలో లేకుండా పోయిందని విశ్లేషకులు చెబుతున్నారు. 16 రోజులపాటు కేసీఆర్ బస్సు యాత్రతో ప్రచారం చేసినా ఫలితం దక్కలేదు. ఒకప్పటి టీఆర్ఎస్ ఇప్పుడు బీఆర్ఎస్‌గా మారిన తర్వాత తొలిసారిగా పార్లమెంటులో ప్రాతినిధ్యం కోల్పోయింది. 23 ఏళ్ల పార్టీ చరిత్రలో ఇంతటి పరాభవం ఎప్పుడూ చవిచూడలేదు. ఎంపీటీసీ మొదలు ఎంపీ వరకు ఏ ఎన్నికలు జరిగినా ఎంతో కొంత విజయమే దక్కింది తప్ప పూర్తి ఓటమి పొందిన చరిత్ర లేదు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**






26

# నేటి కాలానికి రామాయణ సందేశం

ప్రజలు మంత్రులు సామంతులు శ్రీరాముని ధర్మనిష్ఠకు ముగ్ధులై ఆయననే ప్రభువుగా వరించారు.

**యథా యథా దాశరథిః ధర్మపినాస్థితో ధవత్**
**తథా తథా ప్రకృతయః రామం పతి మచింతయన్**

తాను స్వయంగా చిత్రకూటానికి వచ్చి అభ్యర్థించినా, వీడని అన్న ధర్మనిష్ఠ భరతుడిని ఆకర్షించింది. తాను కూడా మనసార రాముడినే ప్రభువుగా స్వీకరించాడు. కనుకనే చిత్రకూటంలో సింహాసనాన్ని స్వీకరువు చేసేందుకు ఎన్నో విధాల రామునకు చెప్పి చూచాడు. చెప్పించాడు. తుదకు సత్యాగ్రహం కూడా చేశాడు. రాముడు అడవికి వెళ్లేటప్పుడు తల్లి కౌసల్య,

**'యం పాలయసి ధర్మత్వం ప్రకృత్యా నియమేహా**
**నవై రాఘవ శార్దూల ధర్మస్త్వా మభిరక్షతుః'**

అని ఉపదేశించింది. 'ధైర్యంతో కట్టుబాటుతో ధర్మాన్ని రక్షించు' అన్న తల్లి ఉపదేశాన్ని కాదని తాను సింహాసనా న్ని ఎట్లా కోరుతాడు?'ధర్మో రక్షతి రక్షితః'...ధర్మాన్ని రక్షించితే కదా ధర్మం మనలను రక్షించేది! ' భరతునకు గత్యంతరం లేకపోయింది. శ్రీరామునికి, ధర్మానికి ప్రతినిధిగా పాదుకలను స్వీకరించాడు. ప్రపంచంలో కనీవినీ ఎరుగని రీతిని అభూతపూర్వమైన పాదుకా పట్టాభిషేకాన్ని చేయించాడు.పద్నాలుగు సంవత్సరాలు రాజ్యపాలన సాగింది. ఇక్కడ మనమొక విషయాన్ని గమనించాలి.

ఈ పద్నాలుగు సంవత్సరాలు పాలన చేసిన దెవరు? రాముడా? భరతుడా? పాదుకలా? రాముడు సింహాసనాన్ని త్యజించాడు. భరతుడు కోరనే లేదు. పాదుకలా జడములు, అచేతనములు, మరి ఎవరు పాలించినట్లు? రాజ్యపాలన చూద్దామా!! క్రమబద్ధంగా సాగింది. నాథుడు లేని రాజ్యం అనే అప్రతిష్ఠ లేనే లేదు. మరి పాలించిన దెవరు? రామాయణంలో ఇది ఒక విచిత్ర సన్నివేశం. రామాయణానికి మణిపూస వంటిది పాదుకా పట్టాభిషేకమే లేకపోతే తరువాత రామాయణమే లేదు. రాముడు మూర్తీభవించిన ధర్మం. 'రామో విగ్రహవాన్ ధర్మః' ధర్మ స్వరూపుడైన రాముని పాదాల మీదే ప్రజలకు సదా దృష్టి. మహాత్ముల పాదాలు ధర్మపీఠాలు.వారి పాదవందనం ధర్మదేవతా వందనమే అవుతుంది. నేటికినీ భారతదేశంలో పాదవందన సంప్రదాయ మనుస్యూత మౌతూనే ఉన్నది కదా! ఆలయాలలో పాదుకలను అందుకోవడం గురుపాదుకా పూజలుపై సంప్రదాయాన్నే ప్రబోధిస్తు న్నాయి. పాదుకలు మహాత్ములకు ధర్మానికి ప్రతీకలు. రాజ్యంలో అభిషిక్తములైన పాదుకలు కూడా శ్రీరాముని కంటే భిన్నం కావు. ధర్మదేవతా విగ్రహాలు. ప్రజలకు కావలసినది శ్రీరాముని పాదాలే. పాదుకల ద్వారా వారికి శ్రీరాముని పాదసన్నిధి ఏర్పడింది. కనుకనే వారు శ్రీరాముని పాదాలను సేవిస్తున్నామనే తృప్తితో సుఖశాంతులతో జీవించారు. ప్రజలను పాలించినది, వారి జీవితాలలో ఆనందాన్ని వెల్లివిరియించినదీ పాదుకారూపంతో ప్రతిష్ఠితమైన ధర్మదేవతే. ఆ ధర్మదేవత శ్రీరాముడే. సింహాసనంపై ప్రత్యక్షంగా ఉండడం,లేకపోవడం కాదు.ఆయన ఎక్కడ ఉన్నా పాలించేది ఆయన ధర్మదీక్షయే. ప్రజలనుగానీ, పాలకులను గాని సంఘటిత పరుస్తూ వారికి క్రమశిక్షణ, విజ్ఞాన సంపదను (తపః స్వాధ్యాయ ములను) అనుగ్రహించేది ధర్మనిరతియే. ధర్మాన్ని త్రికరణశుద్ధిగా సేవించే వారిని ధర్మమెప్పుడూ రక్షిస్తూనే ఉంటుంది. 'ధర్మోరక్షతి రక్షితః'...ఇదే రామాయణం అందించే సందేశం. ఇది సార్వ కాలికం. కలికరాళమైె ఈ కాలంలో ఈ సందేశాన్నికి ఎంతైనా ప్రాముఖ్యముంది.

**ధర్మోధారయతి ప్రజాః!**

కుటుంబంలో పెద్దలు ధర్మనిరతులైనపుడే ఆ కుటుంబంలో శాంతి.అలాగ్లే గ్రామంలో, రాష్ట్రంలో దేశంలో కూడ. రాముడు ఆదర్శ విద్యార్థియై, పుత్రుడై, సోదరుడై, భర్తయై, ఆదర్శ ప్రభువైనాడు. రావణు డెంతటి తపస్సంపన్నుడైనా విజ్ఞానసంపద (స్వాధ్యాయ సంపద) లేక క్రమశిక్షణ లేక పతితుడైనాడు. వాలి కూడా అంతే. కనుక ధర్మనిరతి, పెద్దలపట్ల గౌరవభావం, క్రమశిక్షణతో కూడిన యుక్తాయుక్త విచక్షణ– ఇవి.. నిత్య జీవితం సుఖశాంతులతో వర్ధిల్లడానికి అత్యంత ఆవశ్యకాలు.

– శ్రీ హరి లక్ష్మీనరసింహశర్మ

'జాగృతి' 04-07-1981 సంచిక నుంచి

ఆధ్యాత్మికం

సప్త రుషులు

# సర్వలోక శ్రేయోభిలాషి విశ్వామిత్రుడు



పంతానికి, పట్టుదలకు మారు పేరు విశ్వామిత్రుడు.ఆయన చర్యలు లోక కల్యాణ కారకాలు.విశ్వామిత్రుడు అనే పేరే ఆ మహర్షి ఉన్నతిని, మహత్వాన్ని చాటుతోంది. 'విశ్వస్య మిత్రం విశ్వామిత్రః'...విశ్వానికే మిత్రుడైన వాడు ఎంతటి మహాత్ముడై ఉండాలన్నది ఆలోచింపచేసేది. ఎంత చండశాసనుడో, అంత దయాశీలి. ఎందరినో ఉన్నతులుగా నిరూపించాడు. ప్రత్యేకించి ఇక్ష్వాకుల తిలకులు హరిశ్చంద్ర, శ్రీ రామచంద్రుడి అజరామ కీర్తిమత్వానికి ప్రేరకుడు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారం శ్రీ రామచంద్రమూర్తికి పరమగురు స్థానం పొందిన పూజనీయుడు. ఆయన ఆజ్ఞమేరకే శ్రీరాముడు జానకీ వల్లభుడయ్యాడు.

గాధి రాజు కుమారుడు విశ్వామిత్రుడు. కుశిక వంశానికి చెందినవాడు కనుక కౌశికుడు అనే పేరు కూడా ఉంది. శ్రీమద్రామాయణం, భాగవత, మహాభారత, మార్కండేయ పురాణ తదితర కావ్యాలలో, వేదవాఙ్మయంలో ఆయన గురించి అనేక విశేషాలు ఉన్నాయి. వాల్మీకి రామాయణంలోని బాలకాండ 51వ శ్లోకం నుంచి ఆయన కథ ప్రారంభమవుతుంది.

విశ్వామిత్రుడు పూర్వాశ్రమంలో కుశాసనుడు అనే బ్రాహ్మణుడి వద్ద అస్త్ర శస్త్ర విద్యలు నేర్చి గొప్ప విలుకాడిగా పేరుపొందాడు. తండ్రి మరణా

# 26 శ్రీకృష్ణుడు రాజకీయవాది కాడు!?




రాజకీయాలు వేరు..ఆత్మరక్షణ, లోకరక్షణ వేరు.శ్రీకృష్ణుడు దీనికే కట్టుబడ్డాడు. మేనమామ కంసుడిని చంపడానికి కారణం ఇదే.కంసవధ ఆత్మరక్షణకు అవసరం అయింది. లోకరక్షణకు కూడా అవసరమే అది. రాజ్యాధికారం కోసం మాత్రం కాదు. అధికారం కోసమే అయితే కృష్ణుడే సింహాసనము ఎక్కేవాడు. అలా చేయలేదు. ఉగ్రసేనుడ్ని రాజుని చేశాడు. అలాగే కౌరవ పాండవుల విషయంలో కూడా. అది రాజ్యానికి సంబంధించి ఏర్పడిన అన్నదమ్ముల తగాదా .అక్కడ ధర్మాధర్మ విచక్షణ చేసి కృష్ణుడు పాండవులలో చేరాడు. పాండవ పక్షపాతి అని అనిపించుకోవటానికి కూడా వెనుదీయలేద. 'పక్షపాతి' అనే పదమే వాడవలసి వస్తే కృష్ణుడిని మనం 'ధర్మ పక్షపాతి' అని పిలవాల్సి ఉటుంది. కృష్ణుడు పాండవుల పక్షాన చేరటం అధికార పిసాసవల్ల కానీ, పదవీ వ్యామోహంతో కానీ కాదు. రాజ్యక్షేమాన్ని, సమాజక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ విధి చేశాడు. యుద్ధానంతరం ధర్మరాజుకే 'పట్టం కట్టడంలో కూడా ఇదే భావన కనిపిస్తుంది.

రాజకీయవాదికి ఉండే లక్షణాలలో అధికార కాంక్ష ముఖ్యమైనది. దానివల్ల అతనికి కొన్ని పరిమితులు ఏర్పడతాయి. ప్రజలలో మెజారిటీ తనను సమర్థించేట్లు చేసుకోవాలని రాజకీయవాది తాపత్రాయపడుతూ ఉంటాడు. పాండవులు అరణ్యవాసంలో ఉండగా, దుర్యోధనుడు అలాగే తాపత్రాయపడ్డాడు. ధర్మరాజు సత్పరిపాలనను ప్రజలు మరచిపోయి తనను కీర్తించాలి అనే దృష్టితో, అంటే ప్రజలను మంచి చేసుకొనేందుకు, మెజారిటీని తన వైపు తిప్పుకొనేందుకు ఎన్నో తంటాలు పడ్డాడు. ఓటు బ్యాంకులు నిర్మించుకొనేందుకు ఎంతో అవస్థ పడ్డాడు. తాత్కాలికంగా కొంత లాభం కలిగిన మాట కూడా వాస్తవమే. మొత్తం 18 అక్షౌహిణులలో 11 అక్షౌహిణులు దుర్యోధనునివైపే ఉన్నాయి. చివరి క్షణంలో పార్టీమార్పిడులు కూడా జరిగినాయి. పాండవుల శిబిరానికి పోతున్న శల్యుడు ససైన్యంగా కౌరవ సైన్యంలో చేరాడు దుర్యోధనుడి రాజకీయంవల్ల.

శ్రీకృష్ణుడికి ఈ పరిమితులు ఏమీలేవు. శ్రీకృష్ణుడు రాజకీయవాది కాడు. ఆయన ఆదర్శవాది. ధ్యేయవాది. ఆదర్శవాదులు మెజారిటీ, మైనారిటీల గురించి ఆలోచించరు. వారికి ఓటు బ్యాంకులు దృష్టిలో ఉండవు అధికారకాంక్ష దృష్టిలో ఉండదు.

బుద్ధుడు, మహావీరుడు, శంకరుడు మొదలయిన వారు తమ మతాలను ప్రతిపా దించినపుడు మొదట ఏ ఒక్కరు వారివెంటలేరు. "నేను ఓట్ల బిచ్చగాడిని కాదు. కనుక నేను సత్యం అనుకొన్నదానిని నిర్భయంగా చెప్పగలను" అని పూజ్యశ్రీ గురూజీ చెప్పారు. వారు ఆదర్శవాది కనుక, రాజకీయవాది కాదు కనుక అలా చెప్ప గలిగారు. ఆయా కాలాలలో బుద్ధుడుగాని, మహా వీరుడుగాని, ఏసుక్రీస్తుగాని, మహమ్మదు గాని, శంకరుడు గాని, చివరకు శ్రీకృష్ణుడయినాసరే ఎన్నికలలో కనుక నిలుచున్నట్లయితే చిత్తుగా ఓడిపోయేవారు. మెజారిటీ వారి వైపులేదు. అయినాసరే వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయటానికి వెనదీయలేదు.

కాబట్టి శ్రీకృష్ణుడి విషయంలో రాజకీయవాది అని చెప్పటం ఉసముచితంగా ఉండదు.ఆయనను ఆదర్శవాది అని చెప్పడమే సమంజసం.ఈ అర్థంలో 'రాజనీతిజ్ఞుడు' (States Man) అని కూడా అనవచ్చు. రాజనీతిజ్ఞుడు కూడా ఆదర్శవాదే. రాజనీతిజ్ఞుడు, ఆదర్శవాది అయినవాడు రాబోయే తరాలను గురించి ఆలోచిస్తాడు.

రాజకీయవాది రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. కొందరు ఆదర్శవాదులుగా, కొందరు రాజకీయవాదులుగా ఉంటారు. కొందరు ప్రధానంగా ఆదర్శవాదులు, తరువాత రాజకీయవాదులుగా వుంటారు. మరికొందరు ప్రధానంగా రాజకీయవాదులు, తరువాత ఆదర్శవాదులుగా ఉంటారు.

ఉదా: **కేవల రాజకీయవాది** – శ్రీమతి ఇందిరాగాంధి
**ప్రధానంగా రాజకీయవాది** – శ్రీ నెహ్రూ
**ప్రధానంగా ఆదర్శవాది** – మహాత్మాగాంధి తరువాత రాజకీయవాది
**ఆదర్శవాది** – పూజ్య శ్రీ గురూజీ

ఈ రకమైన వర్గీకరణలో శ్రీకృష్ణుడిని మనం ఆదర్శవాదిగా గొప్ప రాజనీతిజ్ఞుడుగా (States Man)య గుర్తించాలి.
రాజకీయవాదిగా (Politicion) గా కానే కాదు.
ఇదే మన పరంపర.

**– వైశంపాయన**

**'జాగృతి' 11-09-1982 సంచిక నుంచి**

---

నంతరం పాలనా పగ్గాలు చేపట్టి ధర్మప్రభువుగా ప్రజారంజకంగా పాలించాడు. ఒకనాడు వశిష్ఠాశ్రమంలోని కామధేనువును బలవంతంగా తరలించబోయి భంగపడి విరక్తితో, కుమారుడికి పట్టం కట్టి హిమాలయాల్లో తపస్సు చేసి శివానుగ్రహం పొందాడు.

బ్రహ్మత్వం కలిగిన వశిష్ఠుని వంటి మహనీయులపై పైచేయి సాధించేందుకు కేవలం క్షాత్రం సరిపోదని భావించి మళ్లీ తపస్సు చేయగా బ్రహ్మ, రాజర్షిత్వం అనుగ్రహించాడు. పంతానికి పోయి సృష్టికి ప్రతి సృష్టి (త్రిశంకు స్వర్గం) లాంటి వాటి ద్వారా తపోబలన్నంతా వృథా చేశానన్న భావనతో, పుష్కర తీర్థం అనే ప్రదేశంలో తపస్సు చేసి బ్రహ్మర్షిత్వం సాధించాడు. ఆ ప్రదేశాన్నే బ్రహ్మ పుష్కరం అంటారు. దానికే బ్రహ్మకుండీ, ఉత్తర కుండీ అని పేర్లున్నాయి. బ్రహ్మదేవుడికి ఆలయం గల ఏకైక ప్రదేశం అదే.

కౌశికి నదీతీరంలోని తన 'సిద్ధాశ్రమం'లో నిర్వహించే యజ్ఞయాగాదులకు మారీచాది రాక్షస గణం విఘాతం కలిగిస్తుండడంతో రామలక్ష్మణులు సహకారంతో క్రతువును చక్కపెట్టారు. రామావతారం ఆవశ్యకతను ఎరిగిన విశ్వామిత్రుడు యాగరక్షణకు రామలక్ష్మణులను వెంట తీసుకువెళ్లడం కేవలం మిష మాత్రమేనని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు.రాక్షస సంహారానికి రాముడు అయోధ్య దాటాలి. పైగా, ఆయన తలపెట్టిన యాగం లోక క్షేమం కోసం. విష్ణు స్వరూపుడైన రాముడినే ఎదుట నిలిపి క్రతువును నిర్వహించాలన్న ఆయన సంకల్పం. అది నెరవేరింది కూడా.

**– రామచంద్ర రామానుజ**

---

## వివేకానంద సూక్తిశతి


**We want that Education by which character is formed, strength of mind is increased, the intellect is expanded, and by which one can stand on one's own feet.**



విద్యయన్న బతుకు విద్యతోపాటుగా
బుద్ధిపెంచవలయు వృద్ధికలుగు
శీలమిచ్చువిద్య శీఘ్రమ్ముగావలె
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్



ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్‌డిఏ కూటమి సునామీ సృష్టించింది. వైసీపీ అత్యంత దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కే అవకాశం లేని దీనస్థితికి జారిపోయింది. వైసీపీ ఐదేళ్ల పాలనపై ప్రజలు తిరుగులేని తీర్పునిచ్చారు. గతంలో ఎన్నడూలేని విధంగా జిల్లాలకు జిల్లాలు తుడిచిపెట్టుకుపోయాయి. వైసీపీ ఎనిమిది జిల్లాల్లో కనీసం బోణీ కొట్టలేదు. జగన్‌మోహన్ రెడ్డి నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతూ ఎన్‌డిఏ కూటమికి ఘన విజయం అందించారు. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ వైసీపీ కనీస స్థాయిలో కూటమికి పోటీ ఇవ్వలేకపోయింది. 'వార్ వన్ సైడ్' అన్నట్లుగా రాష్ట్రంలో దాదాపు అన్ని స్థానాల్లోనూ కూటమి దుమ్మురేపింది. కూటమి అభ్యర్థుల మెజారిటీ 20 వేల నుంచి 80 వేల ఓట్ల వరకు ఉందంటే ప్రజలు ఎలా తీర్పు ఇచ్చారో అర్థం చేసుకోవచ్చు. పోస్టల్ బ్యాలెట్ల దగ్గర నుంచి అన్ని రౌండ్లలోనూ ఎనిమిది చతికిలపడిరది. ప్రజాతీర్పు స్పష్టం కావడంతో ఆరేడు రౌండ్లు తర్వాత వైసీపీ అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాల నుంచి ఇంటిముఖం పట్టారు.

# కూటమికే మకుటం

రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో ఎన్‌డిఏ కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో 10 స్థానాల్లో మాత్రమే కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి జిల్లాలు విశాఖలో 2, ప్రకాశంలో ఒకటి, కడపలో మూడు, కర్నూలులో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాలను వైసీపీ దక్కించుకుంది. ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 11 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో కూటమి గెలుపొందింది. కూటమిలో భాగస్వామ్యపక్షంగా ఉన్న జనసేన పార్టీ 21 స్థానాల్లో పోటీ చేసి మొత్తం సీట్లు గెల్చి వంద శాతం విజయం నమోదు చేసి రికార్డు సృష్టించింది. ప్రతిపక్ష హోదాకు కనీసం 18 సీట్లు కావాల్సి ఉండగా వైసీపీ మూడో స్థానానికి పరిమితమైంది.

పొత్తులో భాగంగా 144 శాసనసభ స్థానాల్లో పోటీచేసిన టీడీపీ 135 స్థానాల్లో విజయం సాధించగా, బీజేపీ పోటీచేసిన 10 నియోజకవర్గాలకు గాను 8 స్థానాల్లో గెలిచింది. కూటమి 175 స్థానాలకుగాను 164 స్థానాల్లో విజయం సాధించి రికార్డు సృష్టించింది. కూటమి సృష్టించిన సునామీకి మంత్రుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా మిగిలినవారంతా ఘోర పరాజయం పొందారు. చివరకు వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గమైన పులివెందులలోనూ ఈసారి మెజార్టీ తగ్గడం గమనార్హం. సమీప టీడీపీ అభ్యర్థి బీటెక్ రవిపై ఆయన 61,176 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించిప్పటికీ గత ఎన్నికలతో పోలిస్తే ఆ ఆధిక్యం 28 వేల మేరకు తగ్గింది. జగన్ సొంత జిల్లా కడపలో గతంలో అన్ని స్థానాలను వైసీపీ గెల్చుకోగా, ఈసారి సగానికే పరిమితమైంది. కడప అసెంబ్లీ నియోజక వర్గంలోనూ వైసీపీ ఓటమి పాలైంది. హోరాహోరీ పోరు నెలకొన్న కుప్పంలో చంద్రబాబు, పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్, మంగళగిరిలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్, హిందూపురంలో నందమూరి బాలకృష్ణ భారీ మెజార్టీతో విజయం సాధించారు. గుడివాడలో కొడాలి వేంకటేశ్వరరావు(నాని), గన్నవరంలో వల్లభనేని వంశీ, నగరిలో ఆర్కే రోజా, చీపురుపల్లిలో బొత్స సత్యనారాయణ ఓటమి పాలయ్యారు.





**ఎన్‌డియే కూటమికి 21 ఎంపీ సీట్లు**

పార్లమెంటు నియోజకవర్గాల ఫలితాల్లోనూ ఎన్‌డిఏ హవా కొనసాగించింది. రాష్ట్రంలో 25



టి.ఎన్.భూషణ్



పార్లమెంటు స్థానాలకుగాను 21 స్థానాలను కూటమి కైవసం చేసుకోగా, 2019 ఎన్నికల్లో 22 ఎంపీలు గెల్చుకున్న వైసీపీ ఈసారి కేవలం 4 సీట్లకే పరిమితమైంది. మచిలీపట్నం, కాకినాడ ఎంపీ స్థానాలను జనసేన కైవసం చేసుకుంది. కడపలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గట్టి పోటీ

# టం

ఇచ్చినట్లు ప్రచారం జరిగినప్పటికీ ఆమె మూడవ స్థానానికి పరిమితమయ్యారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాశ్‌రెడ్డిని ఓడించాలని షర్మిల, సునీత విస్తృత ప్రచారం చేసినప్పటికీ విజయం అవినాశ్‌రెడ్డినే వరించింది. టీడీపీ మొత్తం 16 ఎంపీ స్థానాలు గెల్చుకోగా, బీజేపీ ఆరు చోట్ల పోటీ చేసి మూడు స్థానాల్లో విజయం సాధించింది.

**వైసీపీ ఓటమికి కారణాలనేకం**

రాష్ట్రంలో వైసీపీ ఓటమికి ఎన్‌డిఏ విజయానికి అనేక కారణాలు దోహదపడ్డాయి. వైసీపీ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలు, ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనుసరించిన నియంతృత్వ ధోరణి కూటమి గెలుపునకు బాగా తోడ్పడ్డాయి. 2019లో 151 సీట్లతో భారీ విజయాన్ని సాధించిన జగన్, సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే రివర్స్ టెండరింగ్ పేరుతో అమరావతి రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పనులన్నింటినీ అకస్మాత్తుగా నిలిపివేశారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనంతో నిర్మించిన ప్రజావేదికను కూల్చివేశారు. ఈ ఘటన జగన్ విచిత్ర మనస్తత్వాన్ని ప్రజలకు తెలియజేసింది. అలాగే అదే సంవత్సరం డిసెంబరులో అసెంబ్లీ సమావేశాల్లో మూడు రాజధానులు బిల్లు ప్రవేశ పెట్టారు. దీనిపై రాజధానికి ఉచితంగా భూము లిచ్చిన రైతులు ఆందోళన ప్రారంభించగా, వారి ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసేందుకు ప్రయత్నించారు. కనీసం మహిళలని కూడా చూడకుండా వందల కేసులు బనాయించారు. పోలీసులతో కొట్టించారు.

నాలుగున్నరేళ్లుగా రాజధాని కోసం పోరాడుతున్న అమరావతి రైతులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఒకసారి తిరుపతి, మరోసారి అరసవిల్లి పాద యాత్రలు నిర్వహించగా, వాటిని వైసీపీ శ్రేణులతో దౌర్జన్యంగా అడ్డుకునే ప్రయత్నం చేయడం కూడా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఇసుకను బంగారంగా మార్చి ప్రజలకు దూరం చేయడంతో నిర్మాణరంగం కుదేలైంది. దీంతో నిర్మాణ రంగానికి అనుబంధంగా పనిచేసే లక్షలాది కార్మికులు జీవనోపాధి కోల్పోయారు. ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు, పదవీ విరమణ తర్వాత లభించే ప్రయోజనాలు సక్రమంగా చెల్లింపులు చేయలేదు. జీతాలు కూడా ఏ నెలా ఒకటవ తారీఖు బ్యాంకు ఖాతాలలో జమ కాలేదు. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇక ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆందోళనలను కూడా ఉక్కుపాదంతో అణచివేశారు. చివరకు వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకే ఆయనను కలిసే అవకాశం లేకపోయింది.

మద్యనిషేధం క్రమేపీ విధిస్తానని చెప్పిన జగన్, దానిని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్నారు. మద్యం షాపులు ప్రభుత్వమే నిర్వహించడం, సొంత బ్రాండ్లు అమ్మడం, పక్క రాష్ట్రాల కంటే రెట్టింపు ధరలకు విక్రయించడం వంటి కారణాలు మందు బాబుల్లో వ్యతిరేకతను పెంచాయి. ఇక అప్పులు భారీగా చేయడం, ఆర్టీసీ, విద్యుత్ భారాలు పెంపు, చెత్త పన్ను విధించడం వంటి అంశాలు కూడా ప్రజాగ్రహానికి కారణమయ్యాయి. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి కులాల ప్రస్తావన తరచూ తీసుకురావడం, ప్రతిపక్ష నేతను టార్గెట్ చేస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలతో తిట్టించడం వంటి చర్యలు, సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ తీరును విమర్శించేవారిపై అక్రమ కేసులు బనాయిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టించడం జగన్‌పై ప్రజల్లో ఏహ్య భావాన్ని పెంచాయి. మరోవైపు భారీస్థాయిలో అప్పులు తీసుకురావడం, ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టడం, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేకపోవడం, రహదారులను పట్టించుకోక పోవడం, పారిశ్రామిక వృద్ధిని విస్మరించడం, వంటి అంశాల్లో ... జగన్ మాటలు మనిషే తప్ప చేతల మనిషి కాదని ప్రజలు భావించారు.

దళితులు, బీసీలపై వైసీపీ శ్రేణులు చేసిన దాడులు కూడా ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం చూపాయి. అన్నింటికి మించి ఎన్‌డియే కూటమి తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ. 4 వేల పెన్షన్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, ప్రతి మహిళకు నెలకు రూ. 1500, నిరుద్యోగులకు రూ. 3వేలు చెల్లింపు వంటి హామీలు ఓటర్లను ఆకర్షించగా, నవరత్నాలు ప్లస్ పేరుతో వైసీపీ ప్రకటించిన మేనిఫెస్టోలో కొత్త హామీలు లేకపోవడంతో ప్రజలు పట్టించుకోలేదు.

ఇక చంద్రబాబుని అకస్మాత్తుగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇరికించి జైలుకి పంపడం కూడా జగన్‌కి పెద్ద మైనస్ కాగా, కూటమికి సానుభూతి ఓట్లు కురిపించింది. ఇలాంటి అనేక కారణాలు వైసీపీ ఘోర పరాజయానికి దారితీయగా, ఎన్‌డిఏ కూటమి విజయానికి అవే వరాలుగా మారాయి. ముఖ్యంగా 6 నుంచి 8శాతం ఓట్లున్న జనసేనతో ఎన్నికల పొత్తు పెట్టుకోవడం టీడీపీకి బాగా కల్సి రాగా... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో పొత్తు పెట్టుకోవడం పార్టీ క్యాడర్లో ధైర్యం







నింపడానికి ఉపయోగపడింది. ఇవన్నీ కూటమి విజయానికి ఉపయోగపడ్డాయి.

**బీజేపీతో కూటమికి భరోసా**

భారతీయ జనతా పార్టీ రాకతోనే కూటమికి భరోసా వచ్చింది. అయిదేళ్లుగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిపక్షంగా బీజేపీ ఎంతో పోరాటం చేసింది. అమరావతి రాజధాని ఉండాలని కోరుతూ రాష్ట్రంలో మొదటగా ఉద్యమం చేసింది. రైతు వ్యతిరేక విధానాలపై రైతాంగంతో కలసి పోరాడింది. జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల కోసం ఉద్యమాలు చేసింది. అలాగే ఉద్యోగుల డిమాండ్లపై మద్దతు ఇచ్చింది. ప్రాజెక్టులు నిర్మించాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ అవినీతిపై ప్రజలను చైతన్యవంతులను చేస్తూ వీధి ప్రదర్శనలు చేసింది.

వైసీపీ ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతూ ఛార్జిషీట్‌లను రూపొందించి ప్రజలకు తెలియచేసింది. వీలైనప్పు డల్లా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ఎంపీలు రాష్ట్రంలో పర్యటించి కేంద్రం రాష్ట్రానికి అందచేసిన సహాయ సహకారాల గురించి ప్రచారం చేశారు. ప్రభుత్వ అవినీతిపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అసెంబ్లీ పార్లమెంటు స్థానాలకు గెలిపించకున్నా బీజేపీ శ్రేణుల పోరాట పటిమ చూసి అదే ప్రతిపక్షం అనేలా ప్రజలు నమ్మారు. కేంద్ర ప్రభుత్వం తన ధర్మంగా రాష్ట్రానికి రావాల్సిన అన్ని రకాల నిధులు, ప్రాజెక్టులను అందిస్తూ వచ్చింది. అయితే వైసీపీ చేస్తున్న ఒత్తిడికిలోకైన టీడీపీ చేష్టలుడిగింది. కనీసం బయటకు రావడానికే ఆ పార్టీ నేతలు భయపడే పరిస్థితి ఎదురైంది. ఈ విపత్కర పరిస్థితి నుంచి మోదీ సహాయంతో బయటకు రావాలని తెదేపా భావించి ఎన్నికల్లో కూటమి కట్టేందుకు ముందుకు వచ్చింది.వైసీపీ అండతో చెలరేగిపోతున్న అధికార యంత్రాంగాన్ని బదిలీ చేయడం, వైసీపీకి అనుకూలంగా నకిలీ ఐడీ ఓటరు కార్డుల అంశంపై సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు వైసీపీ అధికార దుర్వినియోగాన్ని అడ్డుకుంది. ప్రధానితో పాటు అమిత్‌షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ తదితరులు బహిరంగ సభల్లో ఎన్నికల ప్రచారం చేశారు. దాంతో ప్రజలు కూడా బీజేపీ అండ ఉండటంతో కూటమికి మద్దతును ఇచ్చి అఖండ విజయం అందించారు.


ఆదినారాయణరెడ్డి
జమ్మలమడుగు


కామినేని శ్రీనివాసరావు
కైకలూరు


పీవీ పార్థసారథి
ఆదోని


ఎన్. ఈశ్వరరావు
ఎచ్చెర్ల


నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
అనపర్తి


వై.సత్యకుమార్
ధర్మవరం


సుజనాచౌదరి
విజయవాడ వెస్ట్


పి. విష్ణుకుమార్‌రాజు
విశాఖ నార్త్

బీజేపీ పోటీ చేసిన 10 అసెంబ్లీ అభ్యర్థుల్లో ఎచ్చెర్ల నుంచి ఈశ్వరరావు, విశాఖ నుంచి విష్ణుకుమారరాజు, అనపర్తి నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కైకలూరు నుంచి కామినేని శ్రీనివాసరావు, విజయవాడ వెస్ట్ నుంచి వైఎస్ చౌదరి, 1ఆదోని నుంచి పార్ధసారథి, ధర్మవరం నుంచి సత్యకుమార్, జమ్మలమడుగు నుంచి ఆదినారాయణ రెడ్డి మంచి మెజారిటీతో ఎన్నికయ్యారు. ఎంపీలుగా అనకాపల్లి నుంచి సీఎం రమేష్ 2,96,530 ఓట్లు, రాజమండ్రి నుంచి పురందేశ్వరి 2,39,139, నరసాపురం నుంచి భూపతిరాజు శ్రీనివాసవర్మ 2,76,802 ఓట్ల ఆధిక్యతతో ఎన్నికయ్యారు. ఓటమి పాలైన అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులకు సైతం గణనీయమైన ఓట్లు లభించాయి.బొజ్జా రోషన్న (బద్వేలు) పాంగి రాజారావు (అరకు) అరకు పార్లమెంటు నియోజకవర్గం నుంచి కొత్తపల్లి గీత, తిరుపతి పార్లమెంటు నుంచి వరప్రసాదరావు, రాజంపేట నుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి గణనీయమంగానే ఓట్లు వచ్చాయి.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**



# రాణీ అహల్యాబాయి మనకు స్ఫూర్తి కావాలి






**నెల్లూరు :** రాష్ట్ర సేవికాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రాంత, 2024 సంవత్సర ప్రవేశ్ శిక్షావర్గ నెల్లూరు సమీపంలోని బొడ్డువారిపాలెం, ఓవెల్ ఇండియా స్కూల్ ప్రాంగణంలో మే 15న సాయంత్రం ప్రారంభమై, 30వ తేదీ సాయంత్రం ముగిసింది.

ఈ శిక్షావర్గలో ప్రాంతంలోని 9 విభాగ్‌లలోని 12 జిల్లాలకు చెందిన 40 ప్రదేశాల నుంచి 75 మంది శిక్షార్థులు హాజరైనారు. 13 మంది శిక్షికలు యోగా, నియుద్ధ, దండ, యష్టి, యోగచాప్ వంటి శారీరక అంశాలలో ప్రశిక్షణనిచ్చారు. వివిధ క్షేత్రాల ప్రముఖులతో శిక్షార్థుల మనో,మేధోవికాసాల కొరకు సైద్ధాంతిక అంశాలు, సనాతన చరిత్ర, ఇతిహాసాలు, చర్చ, సంవాదం, ప్రహేళిక వంటి బౌద్ధిక్ అంశాలను బోధించారు. 30 మంది కార్యకర్తలు ప్రబంధికలుగా సహకారం అందించారు. మే 27వ తేదీ సాయంత్రం బుచ్చిరెడ్డిపాలెం పురవీధులలో పథ సంచలన్ జరిగింది. దీనికి స్థానిక సంఘ వివిధక్షేత్ర బంధువులు, పురజనులు ముఖ్యంగా మహిళలు ఉత్సాహంగా సహకరించి ఘనస్వాగతం పలికారు.

మే 30వ తేదీ సాయంత్రం సార్వజనికోత్సవం తిలకించడానికి పురప్రజలు, శిక్షార్థుల తల్లిదండ్రులు సుమారు 350మంది విచ్చేశారు. ముఖ్య అతిథి డా. లలితా శిరీషా, గౌరవఅతిథి పి.శ్రీదేవి తమ సందేశాన్ని అందించారు. రాష్ట్ర సేవికాసమితి అఖిల భారతీయ ప్రముఖకార్యవాహిక అన్నదానం సీతా గాయత్రి ముఖ్యవక్తగా పాల్గొని మార్గదర్శనం చేస్తూ “రాష్ట్ర సేవికా సమితి మూడు ఆదర్శాలలో కర్తృత్వం ఒకటి అని, దానికి ప్రతీకైన దేవీఅహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా ఆమెను స్మరించుకొని ప్రేరణ పొందాలని చెప్పారు. ముసల్మానుల ఆక్రమణలలో విధ్వంసమైన సోమనాథ్, వారణాసి, బదరీనాథ్ వంటి వందలాది దేవాలయాలను పునఃనిర్మించి హైందవ ధర్మ వైభవాన్ని కాపుకాసి హిందూచైతన్యానికి కారణ భూతురాలైనది అహల్యాబాయి అని, ప్రకృతి వైపు పయనించే సంస్కృతి వారసులయిన దేశ ప్రజలను వికృతి వైపు ఆకర్షించేందుకు అనేక శక్తులు నేడు ఏకత్రితమవుతున్నాయని ఆమె గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద యువజనశక్తి కలిగిన భారతదేశ సంస్కృతిని పరిరక్షించే బాధ్యత యువతదే అనీ, అందుకు సంసిద్ధులను చేసే ప్రశిక్షణను రాష్ట్ర సేవికాసమితి అందిస్తున్నదని అన్నారు. ఏటా దేశం మొత్తం నుండి 20,000 మంది యువతులు శిక్షణ పొందుతున్నారని సీతాగాయత్రి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర కార్యవాహిక సావిత్రి సోమయాజులు ప్రాంత సంచాలిక సోమేశ్వరి, ప్రాంత కార్యవాహిక వెంకటభాను, ఇతర ప్రాంత అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ★

# యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి






పిరమిడ్ ప్రదర్శన

**విశాఖపట్నం :** యువతలో దేశభక్తి మాతృభూమి పట్ల భక్తిని పెంపొందించుకోవడం ద్వారా దేశ సమైక్యత సమగ్రత నెలకొల్పుతోందని భీమిలీ యోగ చైతన్య సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకటరమణ అన్నారు.

గుడిలోవ విజ్ఞాన విహార్ ఆవాస విద్యాలయంలో మే 18 నుంచి ప్రథమవర్ష సంఘశిక్షావర్గ జరిగింది. 440 మంది శిక్షార్థులు శిక్షణ తీసుకున్నారు. జూన్ 1న జరిగిన సార్వజని కోత్సవంలో ముఖ్య అతిథిగా యోగా గురువు వెంకట రమణ పాల్గొని మార్గదర్శనం చేశారు. ఆయన మాట్లాడుతూ శిక్షావర్గలో శిక్షణ పొందిన యువత ఏ రంగంలో ఉన్నా అది నాది అన్న భావం నుంచి మనదన్న భావనతో తన పనిని తాను చేసుకుంటూ జీవనం సాగిస్తారన్నారు. స్వయంసేవకులు అంటేనే స్వయంగా తనకు తాను దేశం కోసం పనిచేయడ మన్నారు. ఈ సందర్భంగా 15 రోజులపాటు నేర్చుకున్న యోగా, కరాటే, కర్రసాము శారీక వ్యాయామాలను ప్రదర్శించారు. ఇవి ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సార్వజనికోత్సవంలో ప్రధానవక్తగా ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ పుట్టాశేషు పాల్గొని మార్గదర్శనం చేశారు. విశాఖ నగర స్వయంసేవకులు పాల్గొన్నారు. ★




"నిజమే! నీవు సరోగేట్ మదర్ కావడానికి అంగీకరించింది మాతృత్వ అనుభూతి కోసమే. ఇది పిల్లల్ని కనటానికి అన్ని విధాల నీవు తగినదానివని తెలియటానికీ, అందుకు నీ మనసును సంసిద్ధం చేయడానికీ మాత్రమే పనికి వస్తుంది. కానీ, నీవు తొమ్మిది నెల్లు మోసి కన్న ఆ బిడ్డను కనీసం కంటితో కూడ చూడలేవు.

"నీకూ, ఆ తల్లిదండ్రుల మధ్యనున్న ఒప్పందమే అది కదా! పైగా అది ఆర్థికపరమైంది కాబట్టి అనుబంధాలకి తావు లేదు. వారి అనర్హతను నీవు అర్హతగా నీ సామర్థ్యంగా గ్రహించి, నీ గర్భాన్ని తొమ్మిది నెలలు అద్దెకిస్తున్నావంతే. అంటే మనం ఉద్యోగరీత్యా వేరే ఊరు వెళ్లి, స్వంత ఇల్లు కాకుండా అద్దె ఇంట్లో బాడుగ ఇస్తూ నివసిస్తాం. మన పని అయిపోగానే ఖాళీ చేసేస్తాం.

"ఇదీ అలాగే! నిజమైన తల్లి గర్భంలో పెరగాల్సిన బేబి, అక్కడ వీలుకాక, నీ గర్భంలో కేవలం తొమ్మిది నెల్లు పెరుగుతుందంతే!" వివరించింది వరద.

మనసులో మాత్రం "ఈ అమ్మాయి శారీరకంగానే కాదు, మానసికంగాను ఆరోగ్యంగా ఉంది. ధైర్యంగా ఉంది.

ప్రస్తుతం, తన 'పృథ్వి ప్రతిసృష్టి సంతాన సాఫల్య కేంద్రం'లో మూడు జంటలు వచ్చాయి.

అందులో ఒకటి ఉషా అనిరుద్ జంట. ఈ కేసులో భర్తలో లోపం లేదు. కాబట్టి, అనిరుద్ వీర్యంతో, ఎగ్ డోనర్ సహాయంతో వారికి బిడ్డ కావాలి.

కుంతల, దుష్యంత్ జంట. వీరిద్దరూ ఆరోగ్య వంతులైనా అమ్మాయిలే పుదుతున్నారు. కాబట్టి–ఎక్స్, వై క్రోమోజోములతోనే ఫలదీకరించి, కేవలం అబ్బాయే కావాలి.




గాంధారి, రాష్ట్రాయ్ జంట విషయంలో రాష్ట్రాయ్ అనారోగ్య కారణంగా సంతానాన్నివ్వలేదు. ఫలితంగా, ఆ ఇంటి వారసత్వం కలిగిన డాక్టర్ వ్యాస్ సెమన్ ప్రిజర్వులోంచి, గాంధారి అండంతో ఫలధీకరించిన పిండాన్ని, ఆమె అంగీకరించక పోవడం వల్ల సరోగేట్ మదర్‌ని ఎంచుకున్నారు.

ఇందులో, కుంతల అత్తగారికి, మనుమడే కావాలి. ఇక గాంధారి బావగారి వీర్యంతో తాను గర్భవతి కావటానికి ఇష్టపడటం లేదు. కాని, ఆ శిశువు తన అండంతో పుట్టాలనుకుంది. అనిరుధ్ ఆరోగ్యవంతుడు. కాని ఉష గర్భం అండాల్ని విడుదల చెయ్యలేకపోయింది. అతనితో ఆరోగ్యవంతమయిన వీర్యకణాలున్నాయి. ఇది సక్సెస్ కాగలదు. గాంధారి కేసు కూడా విజయం వైపుగానే ప్రయాణిస్తుంది.

గీరా 'ముగ్గుర్ని అయినా కనగలనంటున్నది' అనుకోగానే డాక్టర్ వరద బుర్ర ప్రయోగశాలగా మారిపోయింది. దానికి, ఆమె వ్యాపారబుద్ధి సహకరించింది.

"ఓకే గీరా! నీ కోర్కె కూడ తీర్చగలను. అలాంటి దంపతులు రెడీగా ఉన్నారు. నీవు కూడా సిద్ధం



## 'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

కావడమే తరువాయి" చెప్పింది.

"థాంక్యూ డాక్టర్!" అంటూ లేచింది గీరా!

✻ ✻ ✻

ఉష ఒక్కతే, డాక్టర్ వరద ముందు కూర్చుంది. ఎప్పుడు అందంగా అలంకరించుకునే ఆమె, దయనీయంగా దుఃఖంతో తడిసిపోతున్నట్లుంది.

"చెప్పండి 'ఎగ్‌డోనర్'కే కాదు, సరోగేట్‌గా ఉండటానికీ క్లయింట్ దొరికింది." కుదిర్చినట్లుగా చెప్పింది వరద.

"అదృష్టవంతురాలు. మోసేది పరాయి గర్భమే అయినా తొమ్మిది నెలలు ఉండగలుగుతోంది. డాక్టర్! చేసిన పాపానికి పరిహారం చెల్లించాల్సిందే అంటారు. అది నా విషయంలో నిజమయింది. చదువు పేరుతో ఇంట్లోవాళ్లిచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేసి పబ్బుల్లో క్లబ్బుల్లో తిరిగి నా మాతృత్వాన్ని అతి తేలికగా వదిలించుకునే దాన్ని.

"ఆనాడు అనుభవించటం, ఆనందాన్ని పొందటం తప్ప జీవన విలువల గురించి ఆలోచించలేదు. దిగజారిన నైతిక విలువలు నన్ను నన్నుగా నిలబెట్టే ప్రయత్నం చేసినా తెలుసుకోలేక గర్భసంచిని విషతుల్యం చేసుకున్నాను.

"కనీసం, రెండు వారాల బేబినైనా పొందానన్న ఆనందం కూడా లేకుండా గర్భసంచినే తీయించు కున్నాను." తొలిసారిగా డాక్టర్ చేతుల్లో తలవాల్చుకుని దుఃఖించింది.

"ప్లీజ్ ఉషా! రిలాక్స్. ఎవరి ఖర్మ వాళ్లనుభవించా



సంబరాజు లీల (లట్టుపల్లి)

ల్సిందే. ఇప్పుడయినా నీ మనస్సాక్షికి చెప్పుకుని ఓదార్పు పొందావు. నీ అదృష్టం. అనిరుధ్ నిన్ను అన్ని రకాలుగా గౌరవించి ఆదరిస్తున్నాడు. అతని కోరిక మేరకు సంతానాన్నివ్వటం నీ ధర్మం" ఓదార్చింది.

"ఓకే!" దూరం జరిగి కళ్లు తుడుచుకుంది.

"ఈ విషయాలన్నీ మీ భర్తకు తెలుసా?" ప్రశ్నించింది.

"తెలియదు. మిగిలిన వాటి సంగతేమోకానీ, ఇలాంటి వాటిల్లో ఆడవాళ్లు గుట్టుగానే ఉంటారు" ఏడవలేక నవ్వింది.

"ఒకమ్మాయి సరోగేట్‌గా దొరికింది. అయితే, రేట్ చాలనే చెప్పింది" చెప్పింది అంది వరద.

"ష్యూర్! ఇవ్వగలం. ఒకటి నా తప్పు దాస్తున్నందుకు. రెండు, నా భర్త కోరిక తీరుస్తు న్నందుకు" అంది ఉష.

"అమ్మాయి అంటున్నారు. వాళ్ల తల్లిదండ్రులు ఒప్పుకుంటారా? ప్రాబ్లమ్స్ ఏవీ రావా?" తిరిగి అడిగింది.

"వాళ్లిక్కడ ఉండరు. బాంబే వలసపోయారు. అక్కడే ఏవో పనులు చేస్తుంటారట. అమ్మాయి ఇక్కడ చదువుకుంటున్నది" వివరించింది.

ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది ఉష.

ఆ అమ్మాయికి డబ్బుతో అవసరముండొచ్చు. కానీ, మాతృత్వాన్ని పంచివ్వగల అవకాశాలిలా అతి తేలికగా, ఎదురుగా నిలబడుతున్నాయా?

సుమారు ఎనిమిదేండ్ల క్రితం భారతీయ జీవన విలువల్ని కాదనుకుని, మితిమీరిన విదేశీ వ్యామో హంతో, అతి తేలిగ్గా జీవిత దిశ మార్చుకుంది తను. అయినా, ఆ పాపం తన్నిలా వెంటాడుతూనే ఉంది. కాని... ఇప్పుడిలా ఒక పల్లెటూరి యువతి ఇంత ధైర్యంగా మాతృత్వాన్ని అమ్ముకోవటానికి సిద్ధపడింది డబ్బుల కోసం.

అదే విషయం చెబుతూ, "నాకు సహాయం చేయటానికి ముందుకొచ్చిన, ఆ అజ్ఞాత మాతృమూర్తికి ఇవే నా కృతజ్ఞతలు. కానీ ఇంత డబ్బు ఆమె ఏం చేస్తుందట?" ప్రశ్నించింది ఉష.

నవ్వింది వరద "ఏం చేస్తుంది! ఈ రోజుల్లో డబ్బు సంపాదించటం, దాన్ని వాడుకోవటం రెండూ

సులభమే! ఆ అమ్మాయి చాల వెనకబడిన తెగల అమ్మాయి. భర్త వదిలేశాడు. గర్భం ధరించటం, అలా అక్రమంగా కన్న శిశువుల్ని ఏ చెత్త కుప్పల్లోనో పారేయటం సర్వసాధారణం. దానికన్నా ఇది నయమంది. లీగల్‌గా చేయటం, రెండోది, ఫ్రీగా కాదు. ఓ ఉద్యోగంలా దాన్ని ఎన్నుకుంది. ఎన్నో సంవత్సరాలు కష్టపడితే వచ్చే డబ్బు, తొమ్మిది నెలల్లో చాలా కొద్ది సమయంలో వస్తుంది గదా!'' వివరించింది డాక్టర్ వరద.

'ఓ! నడలించిన కట్టుబాట్లు ఇలా ఉపయోగపడుతున్నాయా? అందుకే, పూర్వకాలంలో ఆచారాలు, సంప్రదాయాలు, సామాజికంగా అంత దృఢంగా ఉన్నాయి' అనుకుంది ఉష.

డాక్టర్‌కు చెప్పి లేచింది.

* * *

దుష్యంత్ సెల్‌కు మెసేజ్ వచ్చింది చిన్న శబ్దంతో. బటన్ ఒత్తి, మెయిల్ బాక్స్‌లోకి వెళ్లి చూశాడు. అది డాక్టర్ వరద నుంచి. కుంతలతో కలిసి వెంటనే తనను కలవమని వచ్చింది. టైం చూసాడు. అది డాక్టర్ విజిటింగ్ సమయమే!

శనివారం కాబట్టి తనకు ఆఫ్. వెంటనే రిసెప్షనిస్టుకు ఫోన్‌చేసి, అపాయింట్‌మెంట్ తీసుకుని, తల్లికి చెప్పి, కుంతలతో కలిసి, 'పృథ్వీ ప్రతిసృష్టి' కేంద్రానికి బయలుదేరాడు.

డాక్టర్ వరద వెంటనే కలుసుకుంది.

ఆమె రాగానే "నమస్తే డాక్టర్!" చెప్పాడు దుష్యంత్.

"ఓకే! మెయిల్ చూసుకుని వచ్చారా?" నవ్వింది రిలాక్స్‌గా కూర్చుంటు.

"విషయం చెప్పండి" అడిగాడు.

కుంతల మాత్రం నిస్తేజంగా కూర్చుంది. అందమైన బట్టలు, ఆరోగ్యం, నగలు అన్నీ ఉన్నా ముఖంలో జీవకళ లేదు.

"అందమైన కళ్లు, ముక్కు, నోరు, పెదవులు, చెవులు, చేతులు, కాళ్లు... ఇలా.. వీటి వెనకనున్న మన దేహాన్ని ఒక్కసారి చూసుకుంటే మనం క్షణమైనా నిశ్చింతగా ఉండగలమా? రక్తమాంసాలతో నిర్మించిన ఈ శరీరానికి, అతి దట్టమైన చర్మపు పొరనే భగవంతుడు కప్పకుంటే, నవరంధ్రాలతో నిర్మించిన ఈ ఆకారం ఎంత భయంకరంగా ఉంటుంది?



అడవిలో క్రూరమృగాల్ని చూసి వణికిపోతున్న లేడిపిల్లలా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న భీతిహరిణిలా కనిపించింది. అతి నాజూకయిన ఆ శరీర లావణ్యంతో, పదె పదే గర్భం ధరించి పోగొట్టు కున్నట్లు పొట్ట మీద సన్నటి చారలు కనిపిస్తున్నాయి.

"మీకు అబ్బాయిని మాత్రమే కనిచ్చె, 'ఎగ్' డోనర్ దొరికింది. ఐ.వి.ఎఫ్. పద్ధతి ద్వారా అది సాధ్యమవు తుంది. మీరిద్దరూ ఆరోగ్యవంతులే కాబట్టి, ఆ ప్రయోగం మీ భార్యతోనే చేయవచ్చు.

"అయితే, ఇన్నిసార్లు గర్భస్రావలయిన కుంతల గర్భసంచి దాన్ని ఎంతవరకు నిలుపుకుంటుందనేది నాకు సంశయమే" అంది.

కుంతల తలఎత్తి చూసింది. ఆ కళ్లలో అనేక అనుమానాలు.

మళ్లీ ఏ దుర్మార్గానికీ ప్రయోగాలన్నట్లుగా చూసింది.

కుంతల పెద్దగా చదువుకోలేదు.

పదోతరగితి పాసయిన ఆమె అందాన్ని రూప లావణ్యాన్ని చూసి దుష్యంత్ ఇంట్లో అందర్నీ ఒప్పించి పెళ్లి చేసుకున్నాడు.

"డాక్టర్‌గారూ! ముందు నాకీ పద్ధతుల గురించి వివరించండి. లేకుంటే, పాపభీతితో నా ప్రాణం పోయేలా ఉంది" భయంగా అడిగింది.

"భయపడద్దు కుంతలా! ఇందులో మనమేమి తప్పు చేయటం లేదు. పెరిగిన శాస్త్ర విజ్ఞానంతో, మన అవసరాల్ని తీర్చుకుంటున్నామంతే! దానికింత ఆందోళన చెందనవసరంలేదు. అయితే, చేయబోయే పనుల గురించి తెలిస్తే క్యాండిడేట్‌కు భయం ఉండదు." అనునయంగా చెప్పింది వరద.

తలూపింది కుంతల. ఆమె చెయ్యి స్నేహ పూరితంగా తీసుకుంటూ "కుంతలా! ప్రకృతి మన దేహాన్ని అన్ని అవసరాలకు అనుగుణంగా సృష్టిం చింది. ఆ అద్భుత శిల్పికి ఏమిచ్చినా రుణం తీరదు.

"అందమైన కళ్లు, ముక్కు, నోరు, పెదవులు, చెవులు, చేతులు, కాళ్లు... ఇలా.. వీటి వెనకనున్న మన దేహాన్ని ఒక్కసారి చూసుకుంటే మనం క్షణమైనా నిశ్చింతగా ఉండగలమా? రక్తమాంసాలతో నిర్మించిన ఈ శరీరానికి, అతి దట్టమైన చర్మపు పొరనే భగవంతుడు కప్పకుంటే, నవరంధ్రాలతో నిర్మించిన ఈ ఆకారం ఎంత భయంకరంగా ఉంటుంది? అందుకే, ఆ అద్భుత శిల్పి, ఈ శరీరాన్ని అన్ని పొరల చర్మంతో చేసాడు. అది కూడా ఈ రక్తమాంసాల బరువుని మోయలేనని మొరాయించ కుండా సృష్టించి మనకు మనశ్శాంతినిచ్చాడు.

"అలాగే, ఈ దేహసృష్టికి అనుగుణంగా ఉండి, సృష్టికార్యాన్ని నిర్వర్తించటానికి స్త్రీకి గర్భాశయాన్నిచ్చి ప్రకృతికవసరమైన స్త్రీ పురుషుల్ని సృష్టించాడు. మనకన్ని రకాల అవకాశాలున్నాయి. నీవీ సృష్టి ధర్మాన్ని మాత్రం గ్రహించు!" వివరించింది నచ్చచెబు తున్నట్లు.

"హు... నా దేహం ఆడపిల్లనే కంటుందనేది నిజం. ఈ వాస్తవం అయినా నన్ను వంధ్యగా చిత్రించకుండా చేసింది. కానీ, దానికి విరుద్ధంగా నేను మగపిల్లాడినే కనాలంటే నా దేహం సహకరించటం లేదు. ఆ కారణంగా పదే పదే ఆ పసిప్రాణాల్ని బలిపెట్టటానికి నా మనసంగీకరించటం లేదు. దయచేసి, ఆ ఐ.వి.ఎఫ్ అంటే ఏమిటో వివరణ ఇవ్వండి!" అడిగింది.

(సశేషం)





ఎంతో విద్వేషాన్నీ, విమర్శలను ఎదుర్కొన్నా తొణకకుండా తన పని తాను చేసుకుపోయిన కర్మయోగి. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తాను అందించే ప్రయోజనాలు అందాలని తపించి రాజధర్మాన్ని పాటించిన ఉన్నతుడు. అందరూ బాగుండాలి, అందులో మనముండాలన్న ఏకాత్మ మానవతావాదాన్ని సంపూర్ణంగా నమ్మిన వ్యక్తిగా సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్‌లను త్రికరణ శుద్ధితో అమలు చేసిన కార్యకర్త. వ్యక్తి కన్నా రాష్ట్రం గొప్పదన్న విషయాన్ని విస్మరించకుండా, ప్రతి చోటా భారతదేశపు గొప్పదనాన్ని ప్రదర్శించి, పరిచయం చేసిన కార్యదక్షుడు.

# ఆయన విజేత!

దేశీయ, విదేశీ వ్యూహాలలో కూడా చాణక్యనీతిని అనుసరించి, ప్రపంచాన్ని అచ్చెరువుకు లోనుచేసిన నాయకుడు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచి దానికి తిరిగి పునర్వైభవాన్ని తేవాలని కలలుగన్న ఆర్థికవేత్త. తాను ఏం చేస్తే భవిష్యత్ తరాలకు మేలో అది చేసేందుకు తరాల మధ్య అంతరాన్ని విస్మరించిన నాయకుడు. యువతలో కలిసిపోయి, గేమింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల గురించి తెలుసు కుని, ప్రోత్సహించిన యువకుడు. తనను పొగిడినా, విమర్శించినా ఒకేరకంగా స్వీకరించి, చిరునవ్వుతో ముందుకు సాగిన స్థితప్రజ్ఞుడు. ఎన్నికల వేళ దేశంలోని అన్ని రాష్ట్రాలలోని ప్రజలను పలకరించిన నాయకుడు. 'మోదీ కా గ్యారంటీ' తన అక్కచెల్లెళ్లకు అందిందో లేదో తెలుసుకునేందుకు తహతహలాడిన సోదరుడు. ఆకలి విలువ తెలుసు కనుకే, దేశంలోని నిరుపేదలకు ఉచిత రేషన్ ఇచ్చి వారి కడుపు నింపడమే కాదు, దేశం కటిక దారిద్ర్యాన్ని నిర్మూలించిన దార్శనికుడు. భారతీయతలో, భారత్‌లో ఉన్న ఘనత తెలిసిన వ్యక్తిగా విద్యా వ్యవస్థను సంస్కరించాలనుకున్న విద్యావేత్త. అభివృద్ధి ఎప్పుడూ మానవ కేంద్రితంగా ఉండాలన్న విషయాన్ని జి20 దేశాలకు గుర్తు చేసిన రాజనీతిజ్ఞుడు.

భారత్‌లో ప్రతిపక్షాలన్నీ విమర్శించినా, విదేశాలు ఆ వజ్రాన్ని గుర్తించాయి. ప్రతిపక్షాలు మాత్రమే ఆయనను బొగ్గుగా భావిస్తున్నాయి, అందుకే అది ప్రసరించే వెలుగులను చూడలేకపోతున్నాయి. తమ ఓటమిని మోదీకి ఆపాదించి తాము సంబరాలు చేసుకుంటున్న ప్రతిపక్షంలోని మూర్ఖత్వాన్ని కార్యకర్తలకు పట్టి చూపి, వారిని ప్రోత్సహించిన వ్యక్తి. కేరళలో మొదటిసారి ఒక స్థానాన్ని గెలిచిన శుభసందర్భాన్ని, తెలంగాణ, ఆంధ్రలలో క్షేత్రస్థాయిలో అనూహ్య ప్రభావాన్ని చూపిన వైనాన్ని గుర్తు చేసి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపినవాడు.

- 1.3 లక్షల కిలోమీటర్ల మేర ప్రచార యాత్ర
- మొత్తం 210 ర్యాలీలలో భాగస్వామ్యం
- 35 రోడ్‌షోలలో
- మీడియాకు 80 ఇంటర్వ్యూలు
- 10,000 మంది బీజేపీ నేతలతో సమావేశం
- 5 కోట్ల మందిని పలకరింపు
- కొంచెం నీరు కొంచెం నిప్పులాంటి ఎన్నికల ఫలితాలు
- 1962 తర్వాత వరుసగా మూడవ విడత ప్రధానిగా
- దేశంలోని 28 రాష్ట్రాలలో 12లో బీజేపీ పాలన
- కాంగ్రెస్ స్వంతగా పాలిస్తున్న రాష్ట్రాలు మూడు నక్సల్ ప్రభావిత ప్రాంతంలో గెలుపు

తొలి ప్రధాని నెహ్రూ తర్వాత ఎవ్వరూ చెయ్యని గిమ్మిక్కును చేసి ముచ్చటగా మూడవసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్న వ్యక్తి. తమ నాయకుడిని సూపర్ హీరోగా ఊహించుకుని భంగపడిన కార్యకర్తలను ఫలితాలను అతిగా విశ్లేషించవద్దంటూ తండ్రిలా ఓదార్చి భుజం తట్టిన అనుభవజ్ఞుడు. మూడవ పర్యాయం తాను చేయబోయే పెద్ద పనుల్లో అవినీతి సొమ్మును తిరిగి సొంతదార్లకు చేరుస్తానని హామీ ఇచ్చిన సమవర్తి.

మండుటెండలకు, తన వయసుకు పొంతన పెట్టుకోకుండా 260 ఎన్నికల ర్యాలీలలో పాల్గొన్న ప్రజా నాయకుడు. దాదాపు 41–45 డిగ్రీల ఎండలో ప్రతి రోజూ 4 కార్యక్రమాల్లో పాల్గొని సగటున 3500 కిలో మీటర్లను ప్రయాణించిన బాటసారి. ఇంత బిజీ షెడ్యూలులోనూ సభలకు రాలేని ప్రజలను పలకరించేందుకు 80 మీడియా ఇంటర్వ్యూలు ఇచ్చిన మాటకారి. ఏడు దశల్లో 82 రోజుల పాటు సాగిన ఈ ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నాయకులతో ఢీ అంటే ఢీ అంటూ తలపడిన యోధుడు. సభలలో, రహదారులపై తన కోసం నిరీక్షిస్తున్న ప్రజల కోసం తపించిన నాయకుడు. ప్రతిపక్షాలు తాను ఎక్కడ గెలుస్తానోనన్న భయంతో ఈవీయంలను అడ్డుపెట్టుకొని చేసిన విమర్శలను పొగడ్తలలా స్వీకరించిన వినయశీలి.

నమోదు చేసుకున్న 2,660 పార్టీలలో పోటీ చేసిన చిన్నా పెద్దా పార్టీలతో ఎన్నికలలో అభిమన్యుడిలా పోరాడి పద్మవ్యూహాన్ని ఛేదించగలిగినా, ఊహించిన స్థానాలు దక్కకపోవడంతో కలిగిన నిరాశతో మనం ఆయన పద్ద శ్రమను, ప్రధానిగా చేసిన సేవలను విస్మరించడం అంటే నైతికంగా సరైన పని కాదు.

–జాగృతి డెస్క్



*ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్తాన్‌తో మనకేంటి సంబంధం, వారి బతుకు వారిది, మనది మనది అంటూ ఒక ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పినప్పటి నుంచీ పాక్‌లో కలకలం ప్రారంభమైంది. గుండెల మీద కుంపటిలా ఆర్థిక సంక్షోభం, ఒకవైపు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత, మరొకవైపు అఫ్ఘాన్ నుంచి ఎదురవుతున్న ద్వేషం అన్నీ కూడా పాక్ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దేశ విభజనకు కారణమవడమే కాదు, భారత్‌లో తీవ్రవాదాన్ని రెచ్చగొట్టిన పాక్, నేడు తాము చేసిన నయవంచనలను ఒప్పుకుంటోంది. కశ్మీర్‌లో తీవ్రవాదాన్ని రెచ్చగొడుతూ, అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను అవమానించిన పాకిస్తాన్, అవన్నీ ఎలా ఉంటాయో నేడు రుచి చూస్తోంది. ఇటీవలే పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తాము భారత్‌తో చేసుకున్న ఒప్పందాలలోని నిబంధనలను ఉల్లంఘించామని, కార్గిల్ యుద్ధానికి తామే కారణమని అంగీకరించినప్పుడు భారత్‌లో ఎవరూ ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే, భారత్‌తో చేసుకున్న ప్రతి ఒప్పందాన్నీ పాక్ ఉల్లంఘిస్తూ వచ్చింది. అందుకే, ఇటువంటి ప్రకటనలు ఈ సమయంలో ఎందుకు వచ్చాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.*

# “ఒప్పందాన్ని ఉల్లంఘించి యుద్ధం చేశాం!”

నిజానికి పాకిస్తాన్ విభజన ఒప్పందాన్ని, నెహ్రూ–లియాకత్ ఒప్పందాన్ని, కశ్మీర్ ఒప్పందాన్ని, ఇండో పాక్ సరిహద్దు ఒప్పందాలను, కశ్మీర్ శాంతి ఒప్పందాలను, కార్గిల్ ఒప్పందాలను కూడా ఉల్లంఘించింది. తాము హిందువులతో కలిసి ఉండలేమంటూ విభజనకు కారణమైన ఇస్లామిక్ పాక్ డిఎన్‌ఎ హిందూ ఆధిపత్య దేశంగా భావించే భారత్‌తో చేసుకున్న ఏ ఒప్పందాన్నీ గౌరవించ లేదని, మేధావి, తుగ్లక్ ఎడిటర్ ఎస్.గురుమూర్తి అన్న మాటలు అక్షర సత్యాలు.

**ఎవరితోనూ సత్సంబంధాలు లేవు:**

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్‌కు ప్రస్తుతం చైనాతో తప్ప తన పొరుగుదేశాలు వేటితోనూ సత్సంబంధాలు లేవు. పాకిస్తాన్ తీవ్రవాదాన్ని వదిలిపెడితే తప్ప వారితో చర్చలకు రామంటూ ప్రతి వేదికపైనా భారత్ స్పష్టం చేస్తుండడంతో, పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా అయింది. పాక్‌లో స్థిరత్వం రావాలంటే, దానికి పొరుగుదేశాలతో సత్సంబంధాలు అవసరం. అలాగే, దేశంలో స్థిరత్వం ఉంటేనే అంతర్గతంగా సరైన విధానాలను పాక్ అమలు చేయగలదు. ఈ షరతులు అన్నీ నెరవేరితేనే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) వంటి సంస్థలు నిధులను విడుదల చేయవు. ప్రస్తుతం ఈ ప్రకటన వెలువడడం వెనుక ఇది కూడా ఒక కారణం కావచ్చని విశ్లేషకులు అంటున్నారు.

**ఇంతకీ నవాజ్ ఏమన్నారు?**

భారత అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయితో 1999లో చేసుకున్న శాంతి ఒప్పందాన్ని ఇస్లామాబాద్ ఉల్లంఘించిందని, అందువల్లనే కార్గిల్ యుద్ధం ప్రారంభమైందని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ప్రకటించడం పెద్దగా సంచలనం కలిగించక పోవడానికి కారణం బహుశ అది అందరికీ తెలిసిన విషయం కావడం కావచ్చు. “మే 28, 1998లో పాకిస్తాన్ ఐదు అణు పరీక్షలను నిర్వహించింది, ఆ తర్వాత వాజ్‌పేయి సాహెబ్ ఇక్కడకు వచ్చి మాతో ఒప్పందం చేసుకున్నారు. కానీ ఆ ఒప్పందాన్ని మేం ఉల్లంఘించాం, అది మా తప్పు” అంటూ నవాజ్ వెల్లడించడం భారత్‌లోని పాక్ ప్రేమికులకు కొంత అశనిపాతంలా అనిపించి ఉండవచ్చు.

పాక్ అణు పరీక్షల కారణంగా బస్సు యాత్ర చేపట్టిన వాజ్‌పేయి, లాహోర్‌కు చేరుకున్నప్పుడు అక్కడి నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికి నప్పుడు మాట్లాడుతూ, “పాకిస్తాన్‌తో శాంతి, సామరస్యాన్ని కొనసాగించాలని కోరుకునే నా తోటి భారతీయుల సద్భావన, ఆశను నేను తీసుకు వస్తున్నాను... దక్షిణాసియా చరిత్రలో ఇది ఒక నిర్ణయాత్మక ఘట్టం అనే భావనలో ఉన్నాను. ఈ సవాలును ఇరువురం స్వీకరించగలమని నేను భావిస్తున్నాను” అని వాజ్‌పేయి అన్నారు. ఆ సమయంలో నవాజ్ షరీఫ్ పాక్ ప్రధానిగా ఉన్నారు.

**లాహోర్ ఒప్పందంపై సంతకాలు**

బస్సు శాంతియాత్ర అనంతరం ఫిబ్రవరి 21, 1999న న్యూఢిల్లీలో జరిగిన శిఖరాగ్ర సదస్సులో వాజ్‌పేయి, షరీఫ్‌లు ‘లాహోర్ డిక్లరేషన్’పై సంతకాలు చేశారు. భారత్– పాక్ సంబంధాలలో దీనిని ప్రముఖ మైలురాయిగా నాడు భావించారు. అణ్వాయుధాలు కలిగిన పొరుగుదేశాల మధ్య ఘనీభవించిన సంబంధాలను సాధారణ స్థితిలోకి తీసుకువచ్చే లక్ష్యం ఈ శిఖరాగ్ర సమావేశం నుంచి ఉద్భవించింది.

కాగా, రెండు దేశాల మధ్య శాంతి, సుస్థిరతలను సాధించే దార్శనికత గల ఈ ఒప్పందం జరిగిన కొద్ది నెలలకే, జమ్ము కశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలోకి పాకిస్తానీలు చొరబడిన ఫలితంగా కార్గిల్ యుద్ధం జరిగింది. ‘అణు పరీక్షలను నిర్వహించడాన్ని నిలిపివేసేందుకు 5బిలియన్ డాలర్లను అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఇవ్వచూపారు, కానీ నేను తిరస్కరించాను. ఒకవేళ ఇమ్రాన్‌ఖాన్ (మాజీ ప్రధాని) వంటి వ్యక్తి ఆ స్థానంలో నాడు ఉండి ఉంటే, క్లింటన్ ఆఫర్‌ను అంగీకరించి ఉండేవాడు,’ అంటూ షరీఫ్ చెప్పుకున్నారు. తొలి అణు పరీక్షలను నిర్వహించి 26 ఏళ్లు అయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

**ఇంతకీ ఏమిటీ లాహోర్ డిక్లరేషన్ - శాంతికి దార్శనికత:**

భారత్, పాకిస్తాన్‌ల మధ్య సుదీర్ఘకాలంగా నలుగుతున్న సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో రూపొందించిన సమగ్ర చట్రంగా లాహోర్ డిక్లరేషన్ పని చేయాలని ఉద్దేశించారు. శాంతి, భద్రత అనేవి కీలక లక్ష్యాలుగా అది ప్రాధాన్యత ఇచ్చింది. లాహోర్ డిక్లరేషన్‌లోని అంశాలు ఈ ఆకాంక్షలతో నిండి ఉన్నాయి –‘భారత్ రిపబ్లిక్, పాకిస్తాన్ రిపబ్లిక్



ప్రధానులు తమ దేశాల మధ్య శాంతి, సుస్థిరతలు, తమ ప్రజలకు ప్రగతి, సంపన్నతల దార్శనికతను పంచుకోవడంతో పాటుగా, ఇరు దేశాల ప్రజల కీలక ప్రయోజనాల కోసమై ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక, సామరస్యపూర్వక సంబంధాలు సాగించడమన్నది ఈ ప్రాంతంలో సుస్థిరమైన శాంతి, అభివృద్ధిని అందించగలదని డిక్లరేషన్ భావిస్తోంది.'

**లాహోర్ డిక్లరేషన్‌లో కీలకాంశాలు:**

ఈ ఒప్పందం పలు కీలక అంశాలను పట్టి చూపింది –

***కశ్మీర్ సమస్య పరిష్కారం:***

జమ్ము,కశ్మీర్ సహా అన్ని సమస్యలను పరిష్క రించేందుకు యత్నాలను తీవ్రతరం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉండటం.

***తీవ్రవాదం:***

ఇరువక్షాల నాయకులు తీవ్రవాదాన్ని ఖండించడమే కాక దాని నిర్మూలనకు దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

***అణు నిరాయుధీకరణ:***

అణ్వాయుధాల దుర్వినియోగ ముప్పును తగ్గించేందుకు తక్షణ చర్యలను తీసుకుంటామని భారత్, పాకిస్తాన్‌లు ప్రతిజ్ఞ చేయడమే కాక, విశ్వాసాన్ని పెంపొందించేందుకు చర్యలను తీసుకుంటామని నొక్కి చెప్పారు.

***చర్చ – సార్క్ లక్ష్యాలు:***

సానుకూల ఫలితాల కోసం చర్చలను తీవ్రతరం చేయడం, సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఫర్ రీజినల్ కోఆపరేషన్ (సార్క్) లక్ష్యాలను కూడా కీలక ప్రాధాన్యతలుగా భావించారు.

***మానవ హక్కుల పరిరక్షణ:***

మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛలను పరిరక్షించి, ప్రోత్సహించేందుకు ఇరు దేశాలూ ప్రతిజ్ఞ చేశాయి.

**లాహోర్ డిక్లరేషన్ ఉల్లంఘన: కార్గిల్ యుద్ధం -**

కాగా, 1999లో కార్గిల్ యుద్ధం ప్రారంభం కావడంతో లాహోర్ డిక్లరేషన్ పై పెట్టుకున్న ఆశలన్నీ నిర్వీర్యమయ్యాయి. సంఘర్షణను నివారించి, శాంతియు తంగా వివాదాన్ని పరిష్కరించు కోవాలంటూ డిక్లరేషన్ ఇచ్చిన పిలుపును ఉల్లంఘిస్తూ జనరల్ పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలో పాకిస్తానీ దళాలు జమ్ముకశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలోకి చొర బడ్డాయి. కార్గిల్ దుస్సాహసానికి సంబంధించి ఒక పాకిస్తానీ నాయకుడు దానిని గుర్తించడమే కాదు, బాధ్యత తీసుకోవడం అన్నది చాలా అరుదుగా జరిగే విషయం.

**ఫలితం:**

కార్గిల్ యుద్ధం ఫలితంగా సైనిక మరణాలే కాక, రెండు అణ్వాయుధ దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగి, శాంతి ప్రక్రియను పట్టాలు తప్పించి, అప్పటికే ఉన్న అపనమ్మకాలను పెంచింది. నిజానికి, 1999 నాటి లాహోర్ డిక్లరేషన్ అన్నది భారత్, పాకిస్తాన్‌లు శాంతి దిశగా ఒక కొత్త మార్గాన్ని దాదాపుగా రూపొందించుకున్న కీలక క్షణం. దాని ఉల్లంఘన సంఘర్షణకు, అపనమ్మకానికి దారి తీసినా, దాని లక్ష్యాలు ఉపయుక్తమైనవిగా నిలిచిపోతాయి.

**ఇరు దేశాల మధ్య శాంతి సాధ్యమేనా?**

'అమన్ కీ ఆశా' పేరుతో ఉదారవాదులు దశాబ్దాల తరబడి పాకిస్తాన్ ప్రతి చర్యనూ సమర్థిస్తూ రావడంతో, వాస్తవాలు ఎప్పుడూ మరుగునే ఉంటూ వచ్చాయి. అక్కడి రాజకీయ నాయకులు ఎవరైనా కూడా వాస్తవ రూపంలో ఇరు దేశాల మధ్య శాంతిని సాధించేందుకు దౌత్యపరంగా ఎటువంటి ప్రయత్నం చేసినా పాక్ సైన్యం మాత్రం వాటిని పడనివ్వలేదన్నది నిజం. నిజానికి జమ్ముకశ్మీర్ బూచిని చూపించే పాక్‌పై తమ ఆధిపత్యాన్ని, పట్టుని సైన్యం సాధించింది. అలాగే, జమ్ముకశ్మీర్‌లోని మతతత్త్వ వాదులను గుప్పిట్లో పెట్టుకుని అక్కడ అరాచకాన్ని సృష్టించింది. అయితే, ప్రధాని మోదీ ప్రభుత్వం జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని ఎత్తివేయడం,అక్కడి ప్రజలు పీడా విరగడైందన్నట్టుగా వ్యవహరిస్తుండడంతో, పాక్ సైన్యానికి పనిలేకపోవడమే కాదు, పాక్ ఆక్రమిత్



'పాకిస్తాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్ దేశంలో అంతర్భాగం కాదు' ఇది ఏ బీజేపీ నాయకుడు ఇచ్చిన ప్రకటన కాదు. సాక్షాత్తు పాకిస్తాన్ ప్రభుత్వ న్యాయవాది మున్వర్ ఇక్బాల్ దుగ్గల్ ఇస్లామాబాద్ హైకోర్టులో అంగీకరించిన మాట. పత్రికా రచయిత అహ్మద్ ఫర్హాద్ షాను కోర్టులో ప్రవేశ పెట్టడానికి ఆక్రమిత జమ్ముకశ్మీర్ భూభాగం నుంచి సమాఖ్య రాజధాని ఇస్లామాబాద్‌కు తీసుకురావడం సాధ్యం కాదని, ఆక్రమిత జమ్ముకశ్మీర్ దేశంలో అంతర్భాగం కాదని ఆ న్యాయవాది ప్రకటించారు. అది విదేశీ భూభాగమనీ, అది కోర్టు పరిధిలోకి రాదని కూడా స్పష్టం చేశారా ప్రభుత్వ న్యాయవాది. అతడి మీద వచ్చిన ఆరోపణలు కూడా ఆక్రమిత జమ్ముకశ్మీర్ భూభాగంలో నమోదైనవేననీ, అందుకే అతడు జూన్ 2 నుంచి అక్కడి పోలీసుల కస్టడీలోనే ఉంటాడని కూడా ప్రభుత్వ న్యాయవాది జూన్ 1న కోర్టుకు తెలియచేశారు. ఫర్హాద్ కుటుంబ సభ్యులు తనను కలిశారని హెబియస్ కార్పస్ పిటిషన్ కొట్టివేయాలని కోరారని కూడా ఆయన కోర్టుకు తెలియచేశారు. ఫర్హాద్ భార్య దాఖలు చేసిన పిటిషన్ మేరకు జస్టిస్ మొహిసిన్ అఖ్తర్ కయాని ఆ పిటిషన్‌ను పరిగణనలోనికి తీసుకున్నారు. తన క్లయింట్ కేవలం ఆమె భర్త తిరిగి రావాలని మాత్రమే కోరుకోవడం లేదని, ఆయనను మాయం చేసిన వారిపై కఠిన చర్యలకు ఆదేశించాలని కూడా ఆశిస్తున్నారని ఆమె తరఫు న్యాయవాది మజారి కోర్టుకు విన్నవించారు. అయితే ఫర్హాద్‌ను ఈ కోర్టులో హాజరు పరిస్తేనే కేసు కొలిక్కి వస్తుందని న్యాయమూర్తి ప్రకటించారు. ఫర్హాద్ కుటుంబం ఇస్లామాబాద్ నుంచి ధిర్కోట వెళ్లి పోలీసులను కలుసుకున్నారని, వారు తీవ్రవాద కార్యకలాపాల ఆరోపణలతోనే పర్హాద్‌ను ముజఫరాబాద్ పంపించామని చెప్పారని న్యాయవాది చెప్పారు.

కశ్మీర్‌లో కూడా చలనం వచ్చింది. వీటన్నింటినీ మించి, పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సైన్యాన్ని సవాలు చేసి మరీ వారి పరువు అంతర్జాతీయంగా తీయడంతో సైన్యం వెనక్కి తగ్గవలసి వస్తోంది. ఈ నేపథ్యమే బహుశ నవాజ్ షరీఫ్ చేత ఆ మాటలు పలికించి ఉంటుంది.

**పాక్ అస్తిత్వానికి భారత్‌తో సంబంధాలు అవసరం:**

పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభానికి ప్రధాన కారణం, ఆ దేశంలో ఉగ్రవాద ఉత్పత్తి తప్ప మరే వస్తువులు ఉత్పత్తి చేసే సంస్థలు లేకపోవడం. నిన్నటివరకూ ఉగ్రవాదాన్ని అడ్డుపెట్టుకొని అటు అమెరికా, రష్యా, సౌదీ అరేబియా నుంచి డాలర్లు గుంజి జల్సా చేసిన పాక్‌కు ఇప్పుడు ఎటువైపు నుంచీ డబ్బులు అందడం లేదు. ఐఎంఎఫ్ కూడా సవాలక్ష షరతులతో నిధులు ఇస్తున్నది. మరోవైపు, భారత్‌తో వ్యాపారం లేకపోవడంవల్ల నిత్యావసర వస్తువుల ధరలన్నీ చుక్కలనంటుతున్న పరిస్థితి.

దీనితో సాధారణ ప్రజలు తిరగబడుతున్నారు. పైగా, పాక్‌ను పూర్తిగా విస్మరించి, భారత్ తన పని తను చేసుకుపోతుండడం, ఆ విషయాన్నే ప్రధాని పదే పదే నొక్కి నొక్కి మీడియాలో స్పష్టం చేస్తుండడంతో తమ అహంకా రాన్ని విడిచి దిగిరావడం మినహా పాక్‌కు గత్యంతరం లేకుండా పోయింది.

అతలాకుతలమవుతున్న పాక్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే నవాజ్ తమ తప్పులను బహిరంగంగా ఒప్పుకుంటున్నట్టు కనిపిస్తున్నది. ప్రపంచ సమీకరణాలలో వస్తున్న మార్పులతో భౌగోళికంగా తాము అత్యంత కీలక ప్రదేశంలో ఉన్నామన్న గర్వాన్ని పాక్ వదులుకోక తప్పడంలేదు. బెలూచిస్తాన్‌లో



చైనా వృద్ధి చేస్తున్న రేవుకు పోటీగా భారత్ ఇరాన్‌లో చాబహార్‌ను వృద్ధి చేసేందుకు ఒప్పందం చేసుకోవడం, చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌కు ప్రత్యామ్నా యంగా నార్త్‌సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ అభివృద్ధికి హామీ ఇవ్వడం పాక్‌లో చలనం తెచ్చినట్టున్నాయి. ఎందుకంటే, భారత్ చేపట్టనున్న ఈ మొత్తం ప్రాజెక్టుల్లో ఎక్కడా పాకిస్తాన్‌ను తాకే అవసరం రాదు.

తాజాగా ప్రధాని మోదీ, తాము తలపెట్టిన కారిడార్ ద్వారా అటు ఈశాన్య ప్రాంతాలను, ఇటు కోల్‌కతాను సౌత్ ఈస్ట్ ఏషియాకు ప్రధాన ద్వారాలుగా వృద్ధి చేస్తామని చెప్పడం కూడా పాక్‌కు శరాఘాతమే. వసుధైక కుటుంబ భావనతో వ్యవహరించే భారత్‌కు, సూది మొన చోటు దొరికినా అదే మాదే అంటూ తమ హక్కును ప్రకటించే చైనాకు మధ్య ఉన్న తేడా పాక్‌కు స్పష్టంగా అర్థమవుతుండడం వల్లనే 'తప్పు తెలుసుకున్నాం... క్షమించండి బాబోయ్' అన్నట్టుగా మాట్లాడుతున్నది. ★

# బోధన వృత్తి కాద

**భా**రతీయమైన విలువలతో కూడిన విద్యను అందించే కృషిలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. విద్యాభారతి అఖిలభారతీయ శిక్షా సంస్థాన్‌కు అనుబంధంగా ఇది శిశు మందిర్ విద్యాలయాలను నిర్వహిస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ సుమారు 400కు పైగా విద్యాలయాలు నడుస్తు న్నాయి. దేశ వ్యాప్తంగా 23 వేలకు పైగా పాఠశాలలు పనిచేస్తున్నాయి. వీటిలో ఒకటిన్నర లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు.

**ఉద్దేశం**

పిల్లలకు భారతీయ సంస్కృతి, అసలైన చరిత్ర, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం ఈ పాఠశాలల విశిష్టత. ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్య ప్రణాళిక మేరకు గణితం, సైన్సు, సోషల్ స్టడీస్, భాషలను బోధిస్తారు. పిల్లల పూర్తిస్థాయి వికాసానికి ఆటపాటలు, చిత్రలేఖనం, ప్రాజెక్టు వర్క్, కళలు పరిచయం చేస్తారు. అదే సమయంలో అసలైన భారతీయతను తెలుసుకొనేందుకు సంస్కృత బోధనకు పెద్దపీట వేస్తారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయం అంశాలను సదాచారం అనే విషయంగా ప్రతి సంవత్సరం సిలబస్ ప్రకారం బోధిస్తూ, పరీక్షలు నిర్వహిస్తారు.

భారతీయ మార్గంలో పిల్లలను తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయులకు కూడా అవగాహన ఉండాలి. శిశుమందిర్ పాఠశాలల్లో పనిచేసే పురుష ఉపాధ్యాయులను ఆచార్య అని, ఉపాధ్యాయురాండ్రను మాతాజీ అని పిలవడం సంప్రదాయం. మహిళల పట్ల గౌరవ భావాన్ని చిన్నతనం నుంచి నూరి పోయడం శిశు మందిర్‌ల ప్రత్యేకత.

**ఆవశ్యకత**

మారుతున్న సమాజం అవసరాలకు అనుగుణంగా శిశుమందిర్‌లలో కూడా ఇంగ్లీష్ మీడియం అమలు చేస్తున్నారు. అందుచేత బీఎస్సీ, బీఏ, ఎంఎస్సీ వంటి కోర్సులతో పాటు, బీ.ఈడీ., డి.ఈడి. వంటి ఉపాధ్యాయ కోర్సులు చేసిన వారు



# ము...జీవితకాలపు దీక్ష..!



బోధన చేపడుతున్నారు. ఈ ఆచార్యులకు శిశుమందిర్ విలువల పట్ల అవగాహన కల్పించేందుకు శిక్షావర్గలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ.

**ప్రస్థానం**

1972లో అదిలాబాద్ కేంద్రంగా విభాగ్ స్థాయి శిక్ష వర్గాలకు అప్పటి సంఘటన కార్యదర్శి శఠగోపం లక్ష్మీనరసింహాచార్యులు శ్రీకారం చుట్టారు. 1974 లో కాగజ్‌నగర్ వేదికగా రాష్ట్రస్థాయి శిక్షావర్గ నిర్వహించారు. 1978 నుంచి హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పూర్వార్ధ, ఉత్తరార్ధ అనే రెండు భాగాలుగా శిక్షణ నిర్వహిస్తున్నారు. 2018 నుంచి ప్రతి ఏడాది 20 రోజులు పూర్వార్ధ, 20 రోజులు ఉత్తరార్ధ శిక్షణ నడుస్తుంది. శిశుమందిర్ పాఠశాలల్లో ఉద్యోగం పొందిన ఆచార్యులు, మాతాజీలు తప్పనిసరిగా ఈ శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది.

**శిక్షణ తీరు**

పాఠశాలల్లో ప్రధాన సబ్జెక్టులు గణితం, సైన్స్, సోషల్ స్టడీస్‌లతో పాటు ఇంగ్లీష్, తెలుగు, హిందీ సబ్జెక్టు నిపుణులను పిలిపించి బోధన పద్ధతుల్లో తర్ఫీదు ఇస్తారు. దీనితో పాటుగా శారీరక , బౌద్ధిక్, బోధన, ఐచ్ఛికాంశాలలో శిక్షణ ఉంటుంది. రామాయణ, మహాభారత, భాగవతం వంటి పురాణాలు, ఇతిహాసాల పట్ల అవగాహన కల్పిస్తూ బోధించడం జరుగుతుంది సదాచారం సబ్జెక్టు విశ్లేషణతో సహా అందిస్తున్నారు.



**రెండు చోట్ల ప్రశిక్షణ**

తెలంగాణకు సంబంధించి బండ్లగూడ జాగీర్‌లోని శ్రీ శారదాధామంలో ప్రారంభమైతే, ఏపీలో నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ విద్యా సంస్థల ప్రాంగణంలో ఆచార్యుల ప్రశిక్షణ వర్గ జరిగింది.

తెలంగాణ ప్రశిక్షణ వర్గను విద్యాభారతి దక్షిణమధ్య క్షేత్ర కార్యదర్శి అయా చితుల లక్ష్మణరావు ప్రారంభిస్తే, ఏపీలో దక్షిణమధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి ప్రారంభించారు

ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... జాతీయ విలువలతో కూడిన విద్య, మనదైన భారతీయ విలువలతో కూడిన విద్య ఉండాలని, స్వతంత్రం వచ్చిన తర్వాత దీనిని రూపొందించు కోవాలని ఆనాడు జాతీయవాదులు భావించారని గుర్తు చేశారు. కానీ కుహనా లౌకికశక్తుల కారణంగా అది రూపుదిద్దుకోలేక పోయిందన్నారు.

వారి కృషి, సమర్పణ భావం కారణంగా మొదటి శిశుమందిరం గోరఖ్‌పూర్‌లో ప్రారంభమైందని గుర్తుచేశారు. ఆనాడు ప్రారంభమైన విద్యా ఉద్యమం నేడు దేశమంతటా విస్తరించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈనాడు "విద్యా భారతి" విద్యారంగానికే తలమానికమైందని, ఈ స్థాయికి రావడానికి కారణం శిశుమందిరంలో సేవలందించే ఆచార్యులేనని ప్రకటించారు.

ఆచార్యులలో కర్తృత్వ నిష్ఠ, సేవా తత్పరత, సమర్పణ భావం కారణంగా శిశు మందిరాలు సమాజంలో ప్రశంసలు పొందుతున్నాయని అన్నారు. మంచి ఆచార్యులతో మంచి విద్యార్థులు, ఉన్నత సమాజం, సమాజం కోసం సేవ చేయాలనే భావన నిర్మాణం అవుతాయని విశదీకరించారు. ఆచార్యులలో నిగూ ఢంగా వున్న అంతర్గత శక్తిని వెలికితీయాలని, ఆ శక్తి మన శిశు మందిరాలు బలోపేతం కావడానికి ఆధారభూతం కావాలని ఆకాంక్షించారు. శిక్షణ ద్వారానే వికాసం జరుగుతుందని, ఆచార్యునిలో వికాసంకోసమే "ఆచార్య ప్రశిక్షణ వర్గ" నిర్వ హిస్తున్నామని అన్నారు. ఆచార్యత్వం ఉద్యోగం కాదని, ఇదో దీక్ష అని ఓ నిరంతర తపస్సు అని, సామాజిక దీక్ష అని కూడా వివరించారు.

ఇక... శారదాధామంలో జరిగిన ఆచార్యుల ప్రశిక్షణవర్గలలో దక్షిణమధ్య క్షేత్ర కార్యదర్శి అయాచితుల లక్ష్మణరావు మార్గదర్శనం చేశారు. ఆచార్యుల వికాసం కోసమే ప్రతి యేడాది ఆచార్య ప్రశిక్షణ వర్గను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమాజంలో విద్యారంగం అత్యంత ప్రభావవంత మైందన్నారు. ఆచార్యులు అన్న పదంతో సంబో ధించటం శిశుమందిరాల్లోనే ఉందని ఆయన వివరించారు. అందుకే ఇక్కడ పనిచేసే ఆచార్యులకు బోధన విషయాలతో పాటు సమగ్ర వికాసం కలిగే విధంగా యోగ, కళాత్మక అంశాలు, వ్యాయామం, విద్య అన్నీ జోడిస్తూ శిశు మందిరాల్లోకి నూతనంగా వచ్చే వారికి శిక్షణ ఇస్తామని అన్నారు. శిశు మందిరాల్లో ఇచ్చే ఆచార్య శిక్షణ సమగ్ర వ్యక్తిత్వ వికాస శిక్షణ అని అభివర్ణించారు. జాతి భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణమవుతుందన్నారు.

**ఈ ఏడు శిక్షణ**

20 రోజులపాటు నిర్వహించిన ఆచార్య ప్రశిక్షణ వర్గలో అనేకమంది సబ్జెక్టు నిపుణులు పాలుపంచు కుంటున్నారు. పూర్తిస్థాయి సబ్జెక్టు నైపుణ్యంతోపాటు ఆధునిక బోధనా రీతులు అందిస్తున్నారు. నిరంతర శిక్షణ కోసం హైదరాబాద్ బండ్లగూడ జాగీర్ శారదాధామంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు అయింది. ఈ భవనంలో ఆచార్యుల వసతి శిక్షణ కోసం ఏర్పాట్లు ఉన్నాయి దీంతో పాటుగా లైబ్రరీ సాహిత్య విభాగం, లాబరేటరీలు. కంప్యూటర్ సంబంధిత వసతులు ఉన్నాయి. ఏడాది పొడవునా వివిధ అంశాల పట్ల శిక్షణ కార్యక్రమాలు జరిగాయి.

**రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ క్రమం తప్పకుండా..**

ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులకు శిక్షణ అందించే ఏకైక విద్యాసంస్థ శ్రీ సరస్వతీ విద్యాపీఠం అనడంలో సందేహం లేదు. విలువల గల విద్యను పిల్లలకు అందించడంలో ఈ ప్రశిక్షణ చాలా దోహద పడుతుంది.

తెలంగాణ ప్రశిక్షణ వర్గను ప్రాంత సంఘటనా మంత్రి పతకమురు శ్రీనివాస్ రావు, ఆంధ్రప్రదేశ్ ప్రశిక్షణ వర్గను ప్రాంత సంఘటన మంత్రి కన్నా భాస్కర్ సమన్వయం చేస్తున్నారు. క్షేత్ర ప్రశిక్షణా ప్రముఖ్ రావుల సూర్యనారాయణ, ప్రాంత శైక్షణిక ప్రముఖులు కృష్ణమాచార్యులు, కోవెల శ్రీనివాసా చార్యులు సబ్జెక్టుల నిపుణులతో శిక్షణ ఇప్పించారు.

*రమ విశ్వనాథన్, ప్రచార ప్రముఖ్*



కాలచక్రంలో క్షణాలు, నిమిషాలు, గంటలు, రోజులు, నెలలు, సంవత్సరాలు యుగాలూ కల్పాలూ, కల్పాంతాలూ... అజేయంగా తిరుగుతూ, అమేయంగా వెలుగుతూ! ఇందులో మనిషికి నిర్ణీతం, జీవన సంజీవనం... ఏమిటీ అంటే సర్వసహజంగా అందరూ కోరుకునే శత వసంతం. మిసిమి ప్రాయమైనా, ముదిమి వయస్సయినా జీవితేచ్ఛ మటుకు ఒకటే. ఒక్కటే. అచ్ఛమైన, స్వచ్ఛమైన ఇచ్ఛాశక్తి మాత్రమే! మానవుడిని మాననీయుడిగా చేస్తుంది, మానవిని మహనీయగా దిద్ది తీరు స్తుంది. అంతటి మానవత, మహనీయతకు ఏకరూపత ఎవరంటే అహల్య. అహల్యాబాయి హోల్కర్.

# మహారాణి..

ఆమె గురించిన తలపు సమత, మమత, నవతలన్నింటికీ మేలిమి పిలుపు. జనతకు మేలు కొలుపు.

సుస్వరూపం, 'అహల్య' పదానికి ఇదీ అర్థం.

సేవా సమగ్రం. ఇదే అహల్యాబాయి గుణతత్వం.

రామ పదస్పర్శ పొందిన అహల్య గురించి విన్నాం. పురాణ పాత్ర కదా.

సకలజన సమ్మత మత ధర్మాన్ని నిలువెత్తు పతాకగా నిలబెట్టిన లలామను ఇప్పుడు స్మరించి నమస్కరించుకుందాం. చేతులెత్తి మొక్కాల్సినంత మూర్తిమత్వం ఆమెది.

జీవితకాలం డెబ్బయ్ వత్సరాలు. మహోదయం 1725 మే నెలాఖరు. అంటే... వచ్చే 2025కు త్రిశత వసంత సందర్భం. ఇప్పుడే కాదు; ఎప్పుడైనా, ఎక్కడైనా ఏ కాలమైనా, ఏ లోకాన అయినా సుస్థిర చిరస్థాయిన నిలిచే చరిత్ర తనది. సామాజికం, సేవ, సంస్కృతి, ఆధ్యాత్మిక రంగాలన్నింటిలో కూడా, ప్రత్యేకించి వనితారూప వజ్రం. సర్వసువర్ణం. మహారాష్ట్ర. పేరులోనే ఉంది విస్తృతత్వం. భౌగోళికంగా సువిశాలం, మరాఠాల నేతృత్వం. అలనాడు ఛత్రపతి శివాజీ అజమాయిషీ. ఆయనది స్వరాజ్యం. హిందూమత జీవన విధాన శాశ్వత పరిరక్షణే జీవిత లక్ష్యం.

పురుషులైనా, మహిళలైనా మరాఠా అంటేనే వీర, ధీర, శూరత్వం. హిందువుల స్వయం పాలనే వారి నాదం, విధం. రాజకీయ స్వతంత్రత, ఆర్థిక సమానత, నిస్వార్థ ప్రభుత, మమతా సహిత జాతీయత. అంతటి మరాఠా నాయకాగ్రణులు పరిపాలించిన మాల్వా ప్రాంతం విశిష్టం, విశేషం. మధ్యప్రదేశ్ అనువర్తిత ఇండోర్ నగరం ఒక కీలక కేంద్రం. మధ్యభారతంలో సమున్నత ప్రదేశం.

అదేవిధంగా అహ్మద్‌నగర్. అక్కడ చండీ పరిసరం. అటువైపు రహదారిలో ఇప్పటికీ నిలువెత్తు విగ్రహం దర్శనమిస్తుంటుంది. మరెవరిదో కాదు, ఆ ప్రతిమ అహల్యాబాయిదే. అదే... అదే...తన స్వస్థలం. జాంఖేడ్ స్థావరం.

చిన్న ఊళ్లో జన్మించారు. తండ్రీ మంకోజీ షిండే. ఊరి పెద్దల్లో ఒకరు.

చిన్నప్పటి నుంచే ధీశాలి అహల్య. అదంతా ఆమె పుట్టిన, గిట్టిన నేల మహిమ అనాలి.

ఒకటి : చోండీ. మరొకటి : ఇండోర్.

శూరతను తండ్రి నేర్పారు. నిబద్ధతను తల్లి సుశీల అలవరిచారు. పువ్వు పుట్టగానే పరిమళించింది. అహల్య ధీరనారిగా ఎదిగింది. అందుకే 'ఇండోర్ మహారాణి'గా వెలిగింది. శక్తి రాజ్య సంస్థాపన చేయగలిగింది. ఆ నామధేయం 'మహేశ్వర్! మహా, మహే అనగానే మనందరి, ప్రతీ ఒక్కరి మదిలోనూ కొన్ని పేర్లు మెదులుతాయి. కదులుతాయి. వెలుగులోలికిస్తాయి. అవి :

1. కాశీ, 2. రామేశ్వరం, 3. ఇంకా ఇంకా తరచి చూస్తే –

1. అయోధ్య, 2. ఉజ్జయిని, 3. ద్వారక, 4. మధుర, 5. హరిద్వార్.

**కాశీ:** వారణాసి. నిఖిలానికీ పుణ్యక్షేత్రం. పవిత్రం, పరమపావన చరితం. ద్వాదశ జ్యోతిర్లిం గాలలోని 'విశ్వేశ్వర' ఇక్కడిదే. బౌద్ధులకు, జైనులకూ ఆరాధ్యనీయం. పురాతనం నుంచీ విశ్వవిఖ్యాతం. నదీ సంస్కృతికి ఆలవాలం. సాహిత్య సంగీత భాషా విజ్ఞానాలతో ధగధగల నిగనిగల నిలయం. సర్వ ఆలయ కూడలి కేంద్రకం ఇది. భారతమాత మందిరంతోపాటు దుర్గాదేవి గుడి; విశ్వేశ్వర,



అన్నపూర్ణ, విశాలాక్షి, వారాహీదేవి, తులసీమానస, సంకట విమోచన దేవాలయాలూ ఇక్కడే. కాలభైరవ మందిర స్థాపన సైతం; అందుకనే ఇదంతా 'మందిరాల నగరం.' దీపకాంతులతో విరాజిల్లే ధార్మిక స్థలి. వేవేల వెలుగుల జడి, ఒరవడి.

**రామేశ్వరం** : రామనాథ దేవాలయ స్థలి. ఇక్కడ రామభద్రుడు నిర్మింపచేసింది రామసేతువు. రామనాథేశ్వర ప్రతిష్ఠాపన భక్త జనావళికి మహ దానంద వ్రతం. రామేశ్వరం చూస్తే కానీ కాశీయాత్ర పూర్తి కాదనేదే కదా ప్రజా విశ్వాసం! భారతీయ శిల్పకళా చాతుర్యమంతా ఈ కట్టడాలలోనే. రామపాదాలు, ధనుష్కోటి, కోటి తీర్థాలు, తదితరాలన్నీ ఇక్కడే. అంతాకాక శ్రీరామ, గంటలమ్మ, ఎల్లమ్మ మందిరాలూ ఈ ప్రాంతంలోనే. అన్నీ స్ఫూర్తి ప్రదాయకాలు ఈనాటికీ.

**అయోధ్య** : సాకేతపురి, రామాయణ మహాకావ్యా విష్కరణ స్థలి. హనుమ ఆలయమూ ఈ చోటనే. సరయూ నదీ జల ఘట్టం, కౌసల్యాదేవి మందిరం, వాల్మీకి నిలయం ఇక్కడనే ఉన్నాయి. సర్వ ప్రతిష్ఠాత్మక రామజన్మభూమి ప్రతీ ఒక్కరికీ తెలిసి ఉన్నదే. సుందర నందనాలకు కేంద్రీయం.

**ఉజ్జయిని** : శక్తి పీఠ మహాకాళీ ఆలయ స్థలం. ఇప్పటి మధ్యప్రదేశ్‌లోనిది. ద్వాదశ జ్యోతిర్లింగాలకు సంబంధించిందీ. అవంతి అనేది ఉజ్జయినికి నామాంతరం. ప్రత్యేకించి పుష్కరవేళ కుంభమేళా మహా నిర్వహణకు ప్రతీతి. కాలభైరవ, వినాయక ఆలయాలు సైతం నిర్మితమయ్యాయిక్కడ.

**ద్వారక** : కృష్ణ దివ్య క్షేత్రమిది. ఇందులోనే ద్వారకాధీశ మందిర నిర్మాణం. రుక్మిణీదేవి సన్నిధీ ఈ సువిశాల ప్రదేశంలోనే. ప్రాంతానికి ద్వారా వతిగా చిరకాల గుర్తింపు. కుశస్థలిగానూ పరిగణన. గోమతి నదీజల ప్రదేశం. ప్రధాన ఆలయమే జగత్

మందిరంగా సుప్రసిద్ధం. ద్వారకకు సమీపంలోని దారుకావనం వద్ద నాగేశ్వర జ్యోతిర్లింగం. సోమనాథ ఆలయం సైతం విఖ్యాతం. స్వామి నారాయణ దేవాలయానికి విస్తార ప్రశస్తి ఉంది. వేరొకటి భద్కేశ్వర్ మహాదేవ గుడి. సముద్ర నారాయణ ఆలయాన్ని ఎవరైనా సరే, చూసి తరించాల్సిందే మరి.

**మథుర :** శ్రీకృష్ణ జన్మభూమి మథుర. మునుపు కేశవదేవ్ ఆలయం స్థాపితమైంది. ఈ ప్రాంతమే మధుపురం/మధువనం. కాలపరిణామంలో విద్వేశశక్తులు మధురానగరిని ఆక్రమించి, ఆలయ సంపదను కొల్లగొట్టాయి. విధ్వంసానికి తెగబడ్డాయి. ఇప్పుడు ద్వారకేశ మందిరంగా పేరున్న కట్టడం

# సేవారూపిణి

అనేక స్థితిగతులను చవిచూడటం చారిత్రక సత్యం. అలాగే జై గురుదేవ్ ఆలయం, మరికొన్ని నిర్మాణాలూ మధుర ఘనతను సూచించేవే. ఉదాహరిస్తే అనేక గాథలు. అవే సందర్భాల్లో – మనవైన కట్టడాలను అందునా ఆలయాలను 'ఇతరులు' కూల్చివేసిన ఘటనలు.

**హరిద్వార్ :** ఆరాధకుల మదిలోని ఆశలను నెరవేర్చేలా వంశాదేవి మందిరం ఉందిక్కడ. కొండలంచున ఏర్పాటై ఉంది. పరిపూర్తిగా శిఖర స్థాయి నిర్మాణ శోభ. ఆదిశక్తి ఆలయమైతే తరతరాల చరిత గలది. సిద్ధ పీఠాలలోనిది. ఇంకా భైరవ, నారాయణి దేవాలయాలూ నెలకొన్నాయి. పురాణ ఇతిహాస సంబంధ దక్ష మహాదేవ్ కోవెలా ఇక్కడే. సీతా హనుమ సమేత రామమందిరాలూ ఇక్కడివే. హరిద్వార్ సరిహద్దు ప్రాంతంలోనిదే సురేశ్వరీ గుడి. ఇలా ఎన్నెన్నో విశిష్టతలు.

ఇన్నిన్ని విలక్షణతలు నిండినా, ఆనాడు అస్తవ్యస్త శక్తులూ మొరలెత్తి కోరలు చాచాయి.

ఫలితం ఏమిటి? ఏమైంది? ఏ ఉపద్రవం తలెత్తింది?

దారుణ ఫలితాలే సంభవించాయి. జరగకూడనివే జరిగాయి. ఉపద్రవాలన్నీ ఒక్కుమ్మడిగా విరుచుకు పడ్డాయి. పావన ప్రదేశాలలోని పలు ఆలయాలు రూపుమారాయి!

సరిగ్గా అప్పుడే అక్కడే అహల్యాబాయి క్రియా శూరత పెల్లుబికింది.

ఆమె భర్త ఖండేరావు. హోల్కర్ అనేది ఆయన నుంచే ఆమెకు జోడింపు అయింది. మరాఠాల పాలన సీమ. మాల్వా సామ్రాజ్యంగా ప్రాచుర్యం. అక్కడే వంశరాణిగా గణుతికెక్కింది ఆ సుధీర. చెదరని ఆత్మవిశ్వాసాన్ని సొంతం చేసుకుంది. తనకు 30 ఏళ్ల వయసులో భర్తృ వియోగం కలిగింది. మరికొంత కాలానికే మామనూ కోల్పోయింది. ఆ తర్వాతే... పాలన బాధ్యతను తలకెత్తుకుంది. రాణిగా పదవీ ప్రమాణం చేసింది. అనంతర తరుణంలో ఎన్నో సమస్యలు, ఇంకెన్నెన్నో సవాళ్లు!

కబ్జాదారులు విజృంభించారు. ఆక్రమణల కోసం కుమ్మక్కయ్యారు. దుండగులూ దోపిడీదారులూ ఎగబడుతూ తెగబడుతూ నమ్ముకొచ్చారు.

శిష్టరక్షణ, దుష్టశిక్షణ కోసం ఆయుధం పట్టింది అహల్య. సేనల ముందు ధీరోదాత్తగా నిలిచింది. వ్యక్తి రాజ్య పరిరక్షణకు వ్యక్తిగత నాయకత్వం వహించింది.

సాయుధురాలిగా కదనరంగాన ఆవేది మహోజృంభణ.

మరోవైపున.. ఇంకో కోణాన.. తదుపరి క్రమాన...

మహేశ్వర్, ఇండోర్ – ఈ రెండు ప్రాంతాల పైనా ప్రత్యేకంగా చూపు సారించింది. అక్కడా సమరమే సాగించింది. శత్రువుల మీద కాదు. అధర్మంపైన. ప్రసిద్ధ పుణ్యస్థలాల్లోని ఆలయాల సంపదను విద్రోహుల ధ్వంసం చేయడాన్ని ఒక్కరిగా నిలువరించింది! అంతే రణస్ఫూర్తితో ఆయా మందిరాల సంరక్షణ, పునర్ వైభవానికి నడుం కట్టింది. ఎక్కడా మాట తప్పలేదు, మడమ తిప్పలేదు.

ప్రధానంగా సోమనాథ్ పరిసరాల్లోని ఈశ్వర దేవాలయం గురించి దృష్టినంతటినీ సంపూర్తిగా కేంద్రీకరించింది అహల్య. సంపూర్ణ కేంద్రీకరణ.

భారతీయ కళాజగతికి నిలువెత్తు గోపురాలే నిలిచినవాటిని కాపాడేందుకు ఎంత చేయాలో అంతా చేసింది. తిరిగి నిర్మించేందుకు తన సమస్త శక్తియుక్తులనీ ఏకోన్ముఖపరచింది. ప్రాంగణమంతటినీ సర్వసుందరంగా మలచేందుకు ఎంతగానో పరిశ్రమించింది. 'శిలలపై శిల్పాలు, అవి సృష్టికే అందచందాలు' అని వేనోళ్లా చాటి చెప్పింది. ప్రముఖంగా తాను శివభక్తురాలు.

శశిశేఖర, వామదేవా, విరూపాక్షా, నీల లోహితాయా, విష్ణువల్లభాయా!

అంబికానాథాయా, భక్త వత్సలాయా, త్రిలోకేశాయా, గంగాధరాయా!

లలాటాక్షాయా, జటాధరాయా, సోమప్రియాయా, సర్వమయాయా!

సదాశివాయా, విశ్వేశ్వరాయా, వీరభద్రాయా! మహాసేన 'జనకాయా, చారు విక్రమాయా, సాత్వికాయా, శాశ్వతాయా... అంటూ అర్చించింది. మదినంతటినీ సభక్తికంగా అర్పించింది.

మధ్యభారతంలోని అనేకానేక ప్రాంతాల్లో, ఇంకెన్నో ప్రదేశాల్లో ఆలయాలను నిర్మించింది. ఎందరితోనో నిర్మింప చేసిందామె. ఒక్క కాశీలోనే కాదు – రామేశ్వరం, ఘృష్ణేశ్వరం, ద్వారక, మధుర, హరిద్వార్, ఉజ్జయిని, సమీప పరిసరాల్లో సైతం




**జంధ్యాల శరత్‌బాబు**

**సీనియర్ జర్నలిస్ట్**


పలు దేవాలయాల పునరుద్ధరణ బాధ్యతను చేపట్టింది.? ధర్మ సమున్నతి కోసమే అహల్యాబాయి అసంఖ్యాకంగా ధర్మశాలలనీ ఏర్పాటుచేయగలిగింది. మహారాష్ట్రతోపాటు గుజరాత్, ఇతర రాష్ట్రాలలో కూడా నిర్మాణ, నిర్వహణ, పర్యవేక్షణల్లో తానే సాటిలేని మేటిగా నిరూపించుకుంది.

వైద్యనాథ దేవాలయాన్నీ నేర్చిదిద్దిన దీక్షా దక్షతలు ఆమెవి. వేరొక రీతిన గ్రామీణ పరిశ్రమలకూ ప్రకాశ, వికాసాలు కలిగించిన ధన్యజీవని. మహేశ్వరం ప్రాంతంలో, ఆ ప్రదేశ విశిష్టతను తేటతెల్లం చేస్తూ, విభిన్నతను కీర్తిస్తూ చీరల తయారీ కార్మికులను ప్రోత్సహించింది.

ఒకే ఒక మాటలో – స్త్రీ శక్తి. ఆ కారణంగానే, అహల్య పేరిట ప్రత్యేకించి ఒక పురస్కృతిని నెల కొల్పింది భారత ప్రభుత్వం. ఇండోర్‌లో ఉన్న విమానాశ్రయానికి ఆమె పేరే పెట్టింది.

మహారాణి అయినా సాధారణగా జీవనయానం కొనసాగిస్తూ వచ్చిన తన ఆదర్శనీయతను వివరిస్తూ ప్రదర్శనలు రూపుదిద్దుకున్నాయి. ప్రతీ ఒక్కరినీ ఆదరించిన మనస్తత్వం అది. సమాదరణకు, సదాచరణకు తార్కాణం. ఉత్సాహ ప్రోత్సాహాలకు పెట్టింది పేరు. అతివల ఆత్మశక్తిని ఉద్దీప్తం చేసేందుకు సైన్యాన్నే ఏర్పాటుచేసిన ధీరాగ్రణి. పోరాట రంగాన మిన్న అయ్యేలా అన్ని యుద్ధ కళలలోనూ సమగ్ర శిక్షణ నిచ్చింది. ఎదుర్కొనే పటిమను అలవరచింది. స్త్రీ సంక్షేమం, అభ్యుదయం కోసమే జీవితమంతా పాటుపడింది. సమస్థాయి పురోగతి సాధనే ధ్యేయం, ధ్యానం, నాదం, నాదం! మరింత మానవీయత ఏమిటంటే... వ్యవసాయరంగానికీ సేవా సహాయ సమన్వయ సహకారాలను పుష్కలంగా అందించడం. ఆలయాలను నెలకొల్పినట్లే, ధర్మశాలల బాధ్యతనీ తానే తీసుకుంది. సేద్యం ఆధారంగా గల కుటుంబాలవారిని కంటికి రెప్పలా చూసుకుంది. ఎన్ని చెరువులూ, కాలువలూ తవ్వించిందో లెక్కే లేదు. ఆ వితరణ శీలతను లెక్కించే కొలమానాలు లేనే లేవు. మాటలకందని, లెక్కింపులకు వీలవని కార్యక్రమాలెన్నెన్నో. 'మహారాణి అహల్యాబాయి' ఆరున్నర దశాబ్దాల కిందట ముద్రితమైన కావ్యం ఇది. కర్త చిలకమర్తి. ఆయన అన్నట్లు... ఆసాంతమూ శక్తి స్వరూపిణి ఆమె! ★

# ధర్మానికి మందిరాలు

**అయోధ్య, కాశీ, మధుర, రామేశ్వరం... ఇంకా ఎన్నో పుణ్యక్షేత్రాలు. ప్రతి హిందువు సంకల్పంలో నిత్యం స్మరించే మహా క్షేత్రాలు. వీటిలో చాలా క్షేత్రాలు ఇవాళ్టి హిందువులు చూడగలుగుతున్నారంటే అందుకు కారణం ఒక మహా మాతృమూర్తి. ఆమె పేరు మహారాణి అహల్యాబాయి హోల్కార్. విదేశీ ముష్కరుల దాడితో భీతిల్లి, నివ్వెర బోయిన భారతీయ ఆధ్యాత్మిక జీవితానికి కొత్త వెలుగును ఇచ్చిన మహిళ ఆమె.**

గుజరాత్‌లోని సోమనాథ్ శివలింగానికి చిన్న ఆలయం నిర్మించడం, వారణాసిలోని జ్ఞానవాపి పక్కన విశ్వేశ్వరుల ఆలయ నిర్మాణం హిందూ ఆత్మ గౌరవానికి ఊపిరి పోసిన రెండు గొప్ప ఉదంతాలు. మొదట సోమనాథ్, తరువాత అయోధ్య, ఆపై కాశీ పతన దశలో ఉండిపోవడం భారతీయ నాగరికతకు పెను ప్రమాదమని మూడు వందల ఏళ్ల క్రితమే ఆలోచించిన మహోన్నత మహిళా రత్నం అహల్యాబాయి హోల్కార్. అందుకే వాటి పునర్ నిర్మాణానికి ఆమె నడం కట్టారు. భారతీయ నాగరికతపై వర్తమాన తరంలో ప్రజ్వరిల్లిన చైతన్యం వెనుక ఆమె చొరవ, సాహసం ఉన్నాయనుకోవచ్చు. నేటి తరం పునరుజ్జీవనోద్యమానికి ఆమె దృష్టి తాత్విక పునాదిని నిర్మించిందనుకోవాలి.

ముస్లిం దండయాత్రలతో భంగపడిన హిందూ ధర్మాన్ని అహల్యాబాయి ఆధునిక కాలంలో పున:ప్రతిష్టించారనే అనాలి. మహేశ్వర్ రాజధానిగా మాళ్వాను పాలించిన అహల్యాబాయి సదా పంచాక్షరి జపిస్తూ, చిన్న నివాసంలో ఉండేవారు. నేల మీద నిద్రించేవారు. శ్రీనగర్, హరిద్వార్, కేదార్‌నాథ్, బద్రీనాథ్, హృషీకేశ్, ప్రయాగ, నైమిశారణ్యం, పూరి, రామేశ్వరం, నాసిక్, ఓంకారేశ్వర్, మహాబలేశ్వర్, పుణే, ఇందోర్, శ్రీశైలం, ఉడిపి, గోకర్ణం, ఖాట్మాండులలో ఆమె దేవాలయాలను నిర్మించారు. లేదా జీర్ణోద్ధరణ గావించారు. అంటే ఈ పుణ్యభూమి మీద ఇప్పటికీ మనం కొలుస్తున్న, పరమ పవిత్రంగా చూసుకుంటున్న చాలా పుణ్యక్షేత్రాల చరిత్రతో అహల్యాబాయి పేరు ముడిపడి ఉంది. అఫ్ఘాన్లు, నవాబులు, ఆంగ్లేయుల భూభాగాలలో తప్ప మిగిలిన చోట్ల హిందూ ఆలయాల నిర్మాణం చేపట్టారామె. అంతటి పుణ్య చరిత. వీటితో పాటు ధర్మశాలలు, అనాథాశ్రమాలు, జలాశయాలు కూడా నిర్మించారు.


పూరీ జగన్నాథ మందిరం, ద్వారక ఆలయం, కేదార్‌నాథ్ ఆలయం, భారతదేశ దక్షిణాగ్రంలో ఉన్న రామేశ్వరం ఆలయాల నిర్మాణంలో ఆమె హస్తం ఉన్నది. చాలా ఆలయాలకు పవిత్ర గంగాజలాన్ని వెదురు బొంగుల ద్వారా పంపించే ఏర్పాటు ఆమె చేశారు. ఆమె మాళ్వాను జనరంజకంగా పాలించిన పాలకురాలిగానే కాదు, ఎన్నో దేవాలయాలను నిర్మించిన హిందూ రక్షకురాలిగా కూడా చరిత్రకెక్కారు. సోమనాథ్, కాశీ ఆలయాలను పునర్ నిర్మించి ఆమె శైవానికి మహోపకారం చేశారు.

పురాణకాలానికి చెందిన కాశీ విశ్వేశ్వరుని ఆలయం ముస్లిం మతోన్మాదుల చేతిలో ధ్వంసమైంది. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఆ ఆలయాన్ని పునర్ నిర్మించాలని చాలామంది మరాఠా పాలకులు భావించారు. వారు ఎవరూ చేయలేకపోయినది మహారాణి అహల్య చేశారు(1780). ఔరంగజేబ్ ధ్వంసం చేసిన 111 ఏళ్ల తరువాత ఈ నిర్మాణం జరిగింది. జ్ఞానవాపికి దక్షిణాన ఆమె ఆలయం కట్టించారు. 1820 ప్రాంతానికి ఆలయానికి ఎంతో ప్రతిష్ట వచ్చింది. కాశీలోనే ఎంతో ప్రముఖమైన మణికర్ణికా ఘాట్ గురించి 5వ శతాబ్దంలో గుప్తులు వేయించిన శాసనంలో ప్రస్తావన కనిపిస్తుంది. దీనిని అహల్యాబాయి 1771లో మొత్తం పునర్ నిర్మించారు. తరువాత నాగపూర్ భోన్‌స్లేలు, మహారాజా రంజిత్‌సింగ్ భూరి విరాళాలు ఇచ్చారు. ఇవాళ అదే హిందువులలో కొత్త సాంస్కృతికోద్యమానికి దారి చూపింది. సాక్షాత్తు పరమ శివుడే అహల్యాబాయి స్వప్నంలో దర్శనమిచ్చి ఇంత కర్తవ్యాన్ని నిర్దేశించాడని ప్రతీతి.

గుజరాత్‌లోని సోమనాథ్ దేవళం శిథిలాలను చూసి ఆమె చలించిపోయారని, రహస్యంగా ఒక చిన్న ఆలయం నిర్మించి శివలింగాన్ని ప్రతిష్టించారని (1783) స్థానికులు ఇప్పటికీ చెబుతారు. తరువాత పాత సోమనాథ్ మందిరం లేదా అహల్యాబాయి మందిర్ అని పిలిచే ఈ చిన్న ఆలయానికి 200 మీటర్ల దూరంలోనే సర్దార్ పటేల్ సారథ్యంలో 1950లో భవ్య మందిరం నిర్మించారు. ఫల్గూ నదీతీరంలో ఉన్న విష్ణుపాద ఆలయాన్ని 1787లో అహల్యాబాయి నిర్మించారు.

తన మూడు దశాబ్దాల పాలనలో అహల్య ఏ ఒక్కరికీ మరణ దండన విధించలేదు. ఖైదీల చేత ప్రతిజ్ఞ చేయించి విముక్తి కల్పించేది. ఇంకెప్పుడూ నేరాలు చేయబోనని ప్రతిజ్ఞ చేసిన వారిని ఆమె విడిపించేది. ఈ విధానానికి ఫలితం కనిపించింది కూడా. చాలా చిత్రంగా కర్షకుల సేద్యం ఖర్చును ప్రభుత్వం భరించే ఏర్పాటు ఆమె చేశారు. లాభాలు ఇద్దరికీ పంచేవారు.

తన పాలన శివుని పేరుతో సాగించారు. అందుకే ప్రభుత్వ ఆదేశాల మీద ఆమె శ్రీశంకర అని సంతకం చేసేవారు. భర్తలను కోల్పోయిన



మాళ్వా కోట – మహేశ్వరం

# కట్టిన మహారాణి

మహిళల ఆస్తులు వారి చేతి నుంచి జ్ఞాతుల పాల పడకుండా ఉండేందుకు అహల్య చక్కని ఏర్పాట్లు చేశారు. విధవరాండ్రకు దత్తత అధికారం కల్పించారు. ఆమె పాలనలో మాళ్వా మీద ఎవరూ దాడి చేయకపోవడం వల్ల శాంతిభద్రతలు విలసిల్లాయని అమెరికా చరిత్రకారుడు స్టువర్ట్ గోర్డన్ అంటాడు. కానీ చుట్టుపక్కల రాజ్యాలు మాత్రం యుద్ధాలలో మునిగి తేలేవి. అందుకే హిందూ ధర్మానికి ఇంత సేవ చేయగలిగారు. ఆమె నిర్మించిన లేదా జీర్ణోద్ధరణ గావించిన ఆలయాలు ఎన్నో.

**ఆలంపూర్ (ఎంపీ):** హరితరేశ్వర ఆలయం, సూర్య, రేణుక, రామహనుమ ఆలయాలు, లక్ష్మీనారాయణ ఆలయం, మారుతి ఆలయం, నరసింహ ఆలయం, ఖండేరావ్ మార్తాండ ఆలయం.

**అమరకంథక్:** శ్రీవిశ్వేశ్వర ఆలయం, కోటీతీర్థ ఆలయం, గోముఖి ఆలయం,.

**అంబాగావ్:** దీపాల ఆలయం

**ఆనందకాననం:** విశ్వేశ్వర ఆలయం

**అయోధ్య:** రామాలయం, శ్రీతీర్థ రామాలయం, భైరవాలయం, నాగేశ్వర/సిద్ధాంత ఆలయం, సరయూ స్నానఘట్టం.

**బద్రీనాథ్:** కేదారేశ్వర హరి ఆలయం, ధర్మశాలలు, మనుకుండం.

**బీడ్:** జినోధర్ ఘాట్

**బేలూరు (కర్ణాటక):** గణపతి, పాండురంగ, జలేశ్వర్, ఖండోబా ఆలయాలు.

**భాన్‌పుర:** తొమ్మిది దేవాలయాలు

**భరత్‌పూర్:** ఒక దేవాలయం, ధర్మశాల

**భీమాశంకర్:** గరీబ్‌ఖానా

**భుసవాల్:** చంగదేవ్ ఆలయం

**భిత్తూరు:** బ్రహ్మఘాట్

**చుండి:** చౌడేశ్వరి ఆలయం, శనీశ్వర్ మహదేవ్ ఆలయాలు (ఇది అహల్య పుట్టిన ఊరు)

**చిత్రకూట్:** రామచంద్రుడి ప్రాణప్రతిష్ఠ

**ద్వారక:** పూజామందిరం

**ఎల్లోరా:** ఘృష్ణేశ్వర్ ఆలయం

**గంగోత్రి:** భైరవాలయం, ధర్మశాలలు.

**హరిద్వార్:** భారీ ధర్మశాల, కుశవర్త ఘాట్

**పూరీ:** శ్రీరామచంద్ర ఆలయం

**జలగావ్:** రామాలయం.

అహల్యాబాయి నిర్మించిన ఆలయాలు, ధర్మశాలలు, బావులలో ఇవి కొన్ని మాత్రమే. ఆ జాబితా చాలా పెద్దది. ఇదొక అద్భుత విషయమని అనిపిస్తుంది. అటు జనరంజక పాలన, ఇటు ఆధ్యాత్మిక అనురక్తి ఆమెలో కనిపించే రెండు అద్భుత అంశాలు.






## ధర్మరక్షణ... పాలనా దక్షత

వర్తమాన పరిస్థితులలోను అహల్యాబాయి హోల్కార్ వ్యక్తిత్వం, గుణగణాలు మనకు ఆదర్శంగా నిలుస్తాయని ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ డాక్టర్ మోహన్‌జీ భాగవత్ కొనియాడారు. మహారాణి 300వ జయంతి సందర్భంగా ఆయన ఘన నివాళులు అర్పించారు. భర్తను కోల్పోయినప్పటికి ఆమె గొప్ప సాహసంతో రాజ్య భారాన్ని వహించారని డాక్టర్ భాగవత్ గుర్తు చేశారు. ఆమె రాజ్యాన్ని విస్తరించారు. విస్తరించిన రాజ్యానికి తగ్గ సమర్ధ పాలన అందించారని ఆయన కొనియాడారు. ఉద్యోగ కల్పనకు ఆమె ఆ కాలంలోనే కర్మాగారాలను స్థాపించారని కూడా ఆయన చెప్పారు. మహేశ్వర్‌లో ఆమె స్థాపించిన జౌళి కర్మాగారాలు నేటికీ పని చేస్తూ ఉపాధి కల్పిస్తున్న సంగతిని కూడా డాక్టర్ భాగవత్ తెలియచేశారు. ఆమె పేరు వెనుక పుణ్యశ్లోక్ అన్న పదం ఉందని, అంటే ప్రజలను అన్ని రకాల ఇక్కట్ల నుంచి తొలిగించేది అని అర్థమని చెప్పారు. 'పుణ్యశ్లోక్ రాణి అహల్యాబాయి ఒక ఆదర్శ పాలకురాలు. నారీశక్తికి ఆమె గొప్ప నిదర్శనం' అన్నారాయన. మనం ఈరోజున చెప్పుకుంటున్న మహిళా సాధికారితకు అహల్యాబాయి ఆనాడే పట్టం కట్టారు. మార్చిలో జరిగిన ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ ప్రతినిధి సభ మహారాణి 300వ జయంత్యుత్సవాలు నిర్వహించాలని తీర్మానించిన సంగతిని డాక్టర్ భాగవత్ గుర్తు చేశారు.

కథ

"అమ్మా... నాన్నగారితో మాట్లాడావా?"

అరుణమ్మ బదులివ్వలేదు. మౌనంగా అతని ముందున్న ప్లేట్‌లో ఉప్మా వడ్డించింది.

ఆమె మౌనంతో మరింత చిరాకేసింది మోహనికి- "ఏంటమ్మా నువ్వు కూడా?! నాన్న రిటైర్మెంట్ ప్రావిడెంట్ ఫండ్, సేవింగ్స్‌లన్నీ వస్తాయనీ అవి చేతికి రాగానే మా ముగ్గురికీ సమానంగా పంచుతారని నేనూ, తమ్ముడూ, చెల్లాయ్ ఎంతో ఆశపెట్టుకున్నాం కానీ, ఆయనిలాంటి నిర్ణయం తీసుకున్నారేమిటీ?" విసుగ్గా, నిరుత్సాహంగా అన్నాడు.

"నన్నేం చేయమంటావురా? నేనాయనకి ఎదురు చెప్పలేను. అసలిలాంటి పరిస్థితొస్తుందని నేననుకో లేదు. మీ చదువులు, ఉద్యోగాలు, పెళ్లిళ్లు అన్నీ మీకు నచ్చినట్లే చేసినాయన- ఇప్పుడు మీకిలా బాధ కలిగించే నిర్ణయం తీసుకున్నారంటే నాకూ ఆశ్చర్యమే! ప్రశాంతంగా ఆలోచిస్తే ఆయన ఉద్దేశ్యం అర్థమౌతుందేమో!" అంది ఉప్మాలోకి చట్నీ వడ్డిస్తూ. అది వినగానే చిర్రెత్తు కొచ్చింది మోహన్‌కి.

"ఆయన ఉద్దేశ్యం నాకు అర్థమైందమ్మా! అరవయ్యేళ్ల వయసులో దేశాన్ని ఉద్ధరించడానికి పూనుకున్నారాయన. తన రిటైర్మెంట్ డబ్బులతో వృద్ధాశ్రమం ఏర్పాటుచేస్తే ప్రెసిడెంట్ అవార్డు వస్తుందనుకుంటున్నారు కాబోలు!" అన్నాడు కసిగా.

"అదేంట్రా అలా మాట్లాడతావు.?" బాధగా అంది అరుణమ్మ.

"లేకుంటే ఏంటమ్మా- ఈరోజుల్లో సమాజసేవకి సొంతడబ్బు ఎవరైనా ఖర్చు పెడతారా? నలుగురికీ ఉపయోగపడేది ఏదైనా చేయాలనుకుంటే అందరి దగ్గరా లక్షలు లక్షలు చందాలు వసూలు చేసి, అందులో సగం నొక్కేసి మిగతా డబ్బులతో ఏదో చేశామని చూపిస్తారు అలాంటివారే సమాజంలో పేరు ప్రఖ్యాతులూ, పలుకుబడులూ పెంచుకుంటారు. అంతేకానీ, నాన్నగారిలా సొంత డబ్బుతో జనాన్ని ఉద్ధరించాలనుకోరు ఎవరూ! ఒకవేళ అలాంటి నిర్ణయమే ఎవరైనా తీసుకుంటే 'వారికేదో పిచ్చి పట్టినట్టుందేమో అనుకుంటారు జనం!" అన్నాడు మోహన్.

"ఏమంటున్నావురా నువ్వు? కన్నతండ్రి గురించి అనాల్సిన మాటలేనా అవి?!" అంది అరుణమ్మ కోపంగా,

మోహన్ చొరవగా ఆమె కొంగుతో చేయి తుడుచుకుని సోఫా దగ్గరికి తీసుకెళ్లి కూర్చోబెట్టి అన్నాడు- "అమ్మా...నువ్వే ఆలోచించు- మనలాంటి మధ్యతరగతి వాళ్లకి ఇలాంటి దేశోద్ధరణ అవసరమా? 'నాన్నగారి రిటైర్మెంట్ డబ్బు వస్తుంది కదా...' అని నేను పనిచేసే కంపెనీకి దగ్గర్లోనే ఇంకో స్థలం కొన్నాను. నాన్నగారు డబ్బిస్తే విశాలంగా ఇల్లు కట్టి నిన్నూ, నాన్నగార్నీ నా దగ్గరే పెట్టుకోవాలనుకున్నాను. మనవళ్లని,మనవాళ్లని చూసుకుంటూ మీ శేషజీవితం సంతోషంగా గడుపుతారని ఆశపడ్డాను. ఆ వచ్చే డబ్బు మా ముగ్గురికీ సమానంగా పంచిస్తారనే నమ్మకంతో ఈ సంగతి నాన్నగారితో నేనింతవరకూ చెప్పలేదు. తీరా ఇప్పుడు చెప్పాలనుకునేసరికి మా ముగ్గుర్నీ అన్యాయం చేసే నిర్ణయాన్ని తీసుకున్నారనే బాధ నన్ను కలచివేస్తోంది" అన్నాడు. అలా అంటూంటే అతడి గొంతు గద్గదమైంది.

కొడుకు మాటలకి అరుణమ్మ మనసు తల్లడిల్లిపోయింది. మోహన్ అన్నదాంట్లో తప్పేమీ లేదనిపించిందామెకి.



కానీ, భర్తతో 'మీ నిర్ణయం సరైంది కాదు' అని చెప్పలేక, బాధపడే కొడుకుని సమాధానపరచలేక సతమతమవుతోంది. అవతలి వైపున్న తన గదిలో కూర్చుని పేపర్‌పై ఏవో లెక్కలు చేసుకుంటున్న వెంకటాచలానికి కొడుకు అనే మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. అయినా అవేమీ పట్టనట్లు, పట్టించుకోనట్లు తన పనిలో నిమగ్నమయ్యాడాయన. అంతలో ఇంటిముందు ఆటో ఆగడం, ఆటోలోంచి కూతురు మాధవి. మనవడూ, మనవరాళ్లూ దిగటం చూసి అరుణమ్మ వారికి ఎదురువెళ్లి, "బాగున్నావా తల్లీ? ప్రయాణం బాగా జరిగిందా?" అంటూ ఆప్యా

# వర్తమానం

## వై. మంజుల భావన



యంగా పలకరించింది..

"ఆఁ... ఎలాగో జరిగిందిలే!" అంటూ ముభావంగా బదులిచ్చి లోనికి నడిచింది మాధవి.

తనని చూడగానే సంతోషంగా వచ్చి వాటేసుకునే కూతురు– ముభావంగా ప్రవర్తించడంతో అరుణమ్మ నిట్టూర్చింది. మనవరాలు దీప్తి, మనవడు శశాంక్ మాత్రం అమ్మమ్మని చుట్టేసుకుని "ఏంటే ముసలీ... ఇలా చిక్కిపోయావ్?" అంటూ పలకరించారు. ఆ మాత్రం పలకరింపుకే ఉబ్బితబ్బిబ్బయిపోతూ వారిని లోనికి తీసుకెళ్లింది అరుణమ్మ.

"అదేంటన్నయ్యా– ఒక్కడివే ఉన్నావ్? తమ్ముడు మురళి రాలేదా?" లోనికి రాగానే మోహన్ని అడిగింది మాధవి.

"ఆఁ... బయల్దేరానని ఫోన్ చేశాడు. కాసేపట్లో రావొచ్చు!" అన్నాడు మోహన్.

డబ్బు విషయమై తండ్రిని నిలదీయాలని కొడుకులూ, కూతురూ కూడబలుక్కొని బయల్దేరారని అర్థం కాగానే అరుణమ్మకు గుండెదడ మొదలైంది. "దేవుడా... ఈ సమస్యని ప్రశాంతంగా ముగించు!" అంటూ మనసులోనే ప్రార్థించింది.

"అన్నయ్యా... నాన్నతో మాట్లాడావా? ఏమంటున్నారేంటి?" అడిగింది మాధవి ఆసక్తిగా

"ఇంకా లేదు. అసలీ విషయాన్ని ఆయన దగ్గర ఎలా మొదలెట్టాలో తెలీడం లేదు!" నిర్లిప్తంగా అన్నాడు మోహన్.. "మనమిలాగే మౌనంగా ఉంటే ఆయన అన్నంత పనీ చేస్తారు. తన నిర్ణయం మార్చుకునేదాక మనం వెనుకంజ వేయొద్దు. అంత డబ్బు వృద్ధాశ్రమం పేరుతో మట్టి పాలుచేస్తా నంటే ఎలా ఊరుకుంటాం?" కోపంగానే పలికింది మాధవి. ఆమె మాటలకి సమాధానం చెప్పకుండా మౌనంగా ఉండిపోయాడు మోహన్.

"నా వాటాకి వచ్చే డబ్బుని నా కూతురు దీప్తి పెళ్లికి వాడాలనుకున్నాను. మా ఆయన ఉద్దేశ్యం కూడా ఇదే! కానీ, నాన్నగారు ఇలాంటి నిర్ణయం తీసుకుంటారని అనుకోలేదు. చిన్నప్పట్నుంచి మనవరాలిని భుజాన వేసుకుని ఆడించగానే సరిపోయిందని అనుకుంటున్నారేమో? దాని పెళ్లికి ఎంతో కొంత సాయపడాల్సిన బాధ్యత తాతగారిగా ఆయనకి ఉందని తెలీకపోతే ఎలాగమ్మా? మమ్మల్ని అన్యాయం చేస్తారా?" కళ్లలో నీళ్లు తిరుగుతుండగా ఆవేదనగా అంది మాధవి. కూతురు కన్నీళ్లు చూసిన అరుణమ్మ మనసు చలించిపోయింది– "ఊరుకో తల్లీ... మీకు అన్యాయం చేయాలని మీ నాన్నగారికి మాత్రం ఎందుకుంటుంది?" అంటూ సముదాయించ బోయింది.

"ఔనౌను! మాకన్యాయం చేయాలనిలేదు కానీ, మా పరువు నట్టేట ముంచాలని మాత్రం ఉంది కదూ?" అన్న మాటలు విన్పించి, వెనుదిరిగి చూసింది అరుణమ్మ. ఎప్పుడొచ్చాడో... గుమ్మంలో నిల్చొనున్నాడు చిన్నకొడుకు మురళి. "నువ్వెప్పుడొచ్చావురా?" అంది అరుణమ్మ ఆశ్చర్యంగా,

"అక్క తన గోడు వెళ్లబోసుకుంటున్నప్పుడే వచ్చాను..." విసురుగా సమాధానం చెప్పాడు మురళి లోపలికొస్తూ.

"మీ పరువు పోయేంత పని ఇప్పుడేం చేశార్రా మీ నాన్నగారు?" కోపంగా అంది అరుణమ్మ.

"ఇంకా ఏం చేయాలమ్మా? ఎదిగిన కొడుకులం మేమిద్దరం ఉండగా... మమ్మల్ని కాదని వృద్ధాశ్రమంకట్టి అక్కడే ఉండాలనుకోవడం, ముక్కూమొహం తెలీని అనాథ ముసలాళ్లను ఉద్ధరించాలనుకోవడం.. ఏమైనా భావ్యంగా ఉందా? 'కనీ, పెంచి పెద్ద చేసిన కొడుకులిద్దరూ పెళ్లిళ్లయ్యాక పెళ్లాం పిల్లల్తో బతికేస్తూ ముసలి తల్లిదండ్రుల్ని వృద్ధాశ్రమం పంపించారని అందరూ అనుకునేలా చేసి మాకు అప్రతిష్ఠ తేవాలనేగా.. నాన్నగారు ఈ నిర్ణయం తీసుకున్నారు?" అన్నాడు మురళి, "ఏమిట్రా ఆ మాటలు? మీ నాన్నగారు వింటే ఎంత బాధపడతారో తెలుసా?" కన్నతండ్రినే ఇంతలేసి మాటలు అంటున్న కన్నబిడ్డల్ని చూస్తుంటే ఆమె హృదయం బాధతో బరువెక్కిపోయింది. కళ్లలోంచి నీళ్లు జలజలా రాలాయి.

లోపలి గదిలోని వెంకటాచలానికి ఈ మాటలన్నీ వినిపిస్తున్నాయి. అయినా ఆయనలో ఏమాత్రం అలజడి లేదు. "లేకపోతే ఏంటమ్మా? రిటైరయ్యాక మీరిద్దరూ మాతో కాకుండా ఎక్కడో దూరంగా ఉంటానంటే మేమెలా ఒప్పు కుంటాం? ఆ డబ్బుని మా ముగ్గురికీ పంచి మీకు ఎవరి దగ్గర ఎన్ని రోజులు ఉండాలనుకుంటే అన్ని రోజులు ఉండండి. ఇవి డబ్బుకి ఆశపడి అనే మాటలు కావు. మీ ఇద్దర్నీ జాగ్రత్తగా చూసుకునే బాధ్యత మామీద ఉంది..." అన్నాడు మురళి.

"నాన్నగారు తీసుకున్న నిర్ణయాన్ని కాదనే హక్కు మాకు లేకపోవచ్చమ్మా– కానీ, మమ్మల్ని ఇంతలా బాధపెట్టి ఆయన పొందే ఆనందమేంటో మాకర్థం కావట్లేదు" బాధగా అన్నాడు మోహన్.

"అమ్మా! మీనుంచి డబ్బు వసూలు చేస్కోడానికి రాలేదు నేను. రెండు నెలల్లో నా కూతురి పెళ్లి పెట్టుకున్నాను. మనవరాలి పెళ్లికి కూడా రవ్వంత సాయం చేయకుండా తన రిటైర్మెంట్ డబ్బంతా అనాథ ముసలాళ్లకి తగలేయబోతున్నారని తెలిసి గుండె తరుక్కు పోయివచ్చానే తప్ప– వేరే ఉద్దేశం లేదు నాకు!" కొంగుతో ముక్కుచీదుతూ అంది మాధవి.

వాళ్ల ముగ్గురి మాటలు వింటూంటే అరుణమ్మ మాతృహృదయం ద్రవించి పోతోంది. భర్త తీసుకున్న నిర్ణయం తన బిడ్డల మనసుల్ని ఎంతగా కలచి వేస్తోందో అర్థమవగానే ఆయన మీద ఆమెకి కోపం ముంచుకొచ్చింది. కడుపున పుట్టిన పిల్లల్ని తన భర్త ఎందుకింత వేదనకి గురిచేస్తున్నాడో నిలదీయాలనుకుని– వెంకటాచలం గదివైపు అడుగులు వేసింది.

"విన్నారుగా వాళ్ల మాటలు..?"


అంతవరకూ అక్కడేం జరిగిందో ఎరుగనట్టూ, అసలేమీ వినిపించనట్టూ ప్రశాంతవదనంతో ఉన్న భర్తని చూడగానే తనలోని ఆవేదన రెట్టింపై దెప్పిపొడుస్తున్నట్లు విసురుగా అంది అరుణమ్మ.

ఆమె వంక నిశ్చలంగా చూసిన వెంకటాచలం– "నాకు విన్పించాలనే కదా వాళ్లలా మాట్లాడుతోంది" అన్నాడు.

"ఏం సమాధానం చెబుతారు వాళ్లకి?" ఆమె మాటల్లో కోపం తాలూకు ప్రకంపనలు ధ్వనించాయి.

మొదటిసారి తనను నిలదీసి మాట్లాడుతున్న భార్యని చూసి భారంగా నిట్టూర్చాడు "చెప్పడానికేముందీ... అందరు కొడుకులూ, కూతుళ్లలాగే వీళ్లూ మాట్లాడుతున్నారు." అన్నాడు.

"అర్థంకాలేదా అరుణా! సరే... విను– మన పిల్లలకి రెక్కలొచ్చి, వాళ్లు తమ స్వంతకాళ్ల మీద నిలదొక్కుకునే విధంగా తల్లిదండ్రులుగా మన బాధ్యతలన్నీ సక్రమంగా నిర్వర్తించాం. వాళ్లకిక మన అవసరం లేదు. ఇప్పుడు వాళ్లు తర్వాతి తరం గురించీ, తమ పిల్లల గురించీ ఆలోచిస్తూ... వారికి మంచి భవిష్యత్తు నిచ్చేందుకు పాటుపడాల్సిన సమయం!




"అంటే..?" అర్థం కాలేదామెకి.

"ఏముంది అరుణా... వాళ్లలా ఆలోచించడం. అలా మాట్లాడ్డం సహజమే! నువ్వే కొంచెం నింపాదిగా ఆలోచించు... అన్నీ నీకే అర్థమౌతాయి!" అన్నాడు అంత నిశ్చలంగా,

"నాకు అర్థమైంది... మీరు రిటైరవుతున్న ఈ సమయంలో ప్రావిడెంట్ ఫండ్, సేవింగ్స్ రూపంలో మీ చేతికి అందుతున్న పెద్దమొత్తాన్ని మన పిల్లలకీ, మనవలకీ కాకుండా లోకంలోని ముసలాళ్లకి ఆశ్రయం కల్పించేందుకు 'వృద్ధాశ్రమం కట్టేందుకు ఖర్చుపెట్టబోతున్నారని! ఇది మీకు న్యాయంగా ఉందా? మీ స్వార్జితాన్ని కడుపున పుట్టిన పిల్లలకి కాకుండా ఎవరో అనాథ ముసలాళ్లని ఉద్ధరించడం కోసం వినియోగించడం నాకూ ఇష్టం లేదండీ!"

వెంకటాచలం మాట్లాడకుండా ఉండిపోయాడు చాలాసేపు. అతడి మౌనాన్ని మరోలా అర్థం చేసుకున్న అరుణమ్మ– "ఒద్దండి... మన పిల్లలకి అన్యాయం చేసి, సమాజాన్ని ఉద్ధరించాల్సిన అవసరం మనకేమిటీ?" అంది.

చురుగ్గా చూశాడు వెంకటాచలం ఆమెవంక.

"అరుణా! మన పిల్లలకు నేనేమీ అన్యాయం చేయలేదు. తండ్రిగా నా బాధ్యతని సక్రమంగా పూర్తిచేశాను. వాళ్లకి గొప్ప చదువులు చెప్పించాను, సమాజంలో మంచిస్థితిలో స్థిరపడేందుకు తండ్రిగా నేను చేయవలసిందంతా చేశాను. మన అబ్బాయిలిద్దరికీ కూడా తమ భార్యాపిల్లలకి చక్కటి జీవితాన్నిచ్చేందుకు వీలుగా మంచి ఉద్యోగాలున్నాయి. ఇంక అమ్మాయి సంగతి అంటావా? అల్లుడి గారి బిజినెస్ బాగానే సాగుతోంది. మనవరాలి పెళ్లికి మన నుంచి కూడా ఎంతో కొంత డబ్బు అందుతుందని ఆశిస్తున్నారే కాని– మనం ఇవ్వకపోయినా అల్లుడుగారు కార్యాన్ని ఘనంగానే జరిపిస్తారు. అవునా? కాదా? కాబట్టి ఇప్పుడు నేను వారికి నా రిటైర్మెంట్తో వచ్చే డబ్బుని ఇవ్వకపోయినా వచ్చే నష్టమేమీ లేదు. ఒక్కసారి నిదానంగా నువ్వే ఆలోచించు– ఇప్పుడు వాళ్లకు మన అవసరమేమీ లేదు అరుణా!" అన్నాడు వెంకటాచలం.

ఆయన అన్నదాంట్లో నిజమున్నా ఆయన మాటలు ఆమెకి వింతగా అన్పించాయి.

"వాళ్లకి మన అవసరం లేదని ఎంత బాగా చెప్పారండీ?! మీరన్నట్లు– మన పిల్లలు మంచి స్థితిలోనే ఉండొచ్చు. ఒక తండ్రిగా మీ బాధ్యతని సక్రమంగానే నిర్వర్తించి ఉండవచ్చు. మన అవసరం వారికిక లేకపోవచ్చు కానీ, వయసు పైబడుతున్న మనకి వాళ్ల అవసరం లేదంటారా? వాళ్ల కంటే మనకి కావలసినవాళ్లు ఇంకెవరున్నారండీ! ఈ వయసులో పిల్లల దగ్గరే కదా మనం గడపాల్సింది? మన బాగోగుల్ని చూస్తామంటూ వాళ్లే సంతోషంగా ముందుకొస్తుంటే, అది కాదని–డబ్బంతా 'వృద్ధాశ్రమం కట్టడానికి వాడేసి, మన శేషజీవితాన్ని అనాథ వృద్ధులతో గడపాలనుకోవడం సరైన పనేనా?" అంది.

"అందులో ఎలాంటి సందేహమూ లేదు అరుణా... నూటికి నూరుపాళ్లూ సరైన పనే!"

"ఏమిటీ..??"... ఆయన అంత నిష్కర్షగా అనేసరికి– ఆశ్చర్యపోయింది అరుణమ్మ.

"అవును అరుణా! వాస్తవాన్ని 'వాస్తవం'గా స్వీకరించి ఆలోచించు– నీకే అర్థమౌతుంది. మన పిల్లలకి పెళ్లిళ్లయ్యాయి. ఇప్పుడు వాళ్లకీ సంసారాలు ఉన్నాయి. వాళ్లు కూడా తమ భార్యాపిల్లల్ని పోషించుకోవాలి, వాళ్లకి మంచి జీవితాన్నందించేందుకు నిరంతరం పాటుపడాలి. కనీ, పెంచి పెద్దచేశామన్న మమకారంతో ఈ వృద్ధాప్యంలో తమ దగ్గర ఉంచుకుంటామంటూ వాళ్లు మనల్ని ఆహ్వానించవచ్చు. అయితే, రోజులు గడిచేకొద్దీ వాళ్లు మనల్ని భారంగా చూస్తారే కానీ బాధ్యతగా చూడలేరు అరుణా! రాన్రాను 'కాటికి కాళ్లు చాచిన ఈ ముసలాళ్ల బాగోగుల కంటే మన పిల్లల భవిష్యత్తు ముఖ్యం!' అన్పిస్తుందివాళ్లకి. వాళ్లు అలా భావించడంలో ఏమాత్రం తప్పు లేదు. అస్తమించే పశ్చిమం లాంటి మన తరం కంటే– ఉదయించే తూర్పులాంటి తమ పిల్లల తరం గురించి వాళ్లు ఆలోచించడమే సహజమూ, భావ్యం కూడా!"

భర్త మాటలు వింటూంటే లీలగా ఏదో అర్థమౌతున్నట్లు అన్పించసాగింది అరుణమ్మకి. కానీ, ఆమెలోని తల్లిమనసు మాత్రం దాన్ని అంగీకరించేందుకు సిద్ధంగా లేదు.

"మన పిల్లలు అలా ఎందుకు ఆలోచిస్తారండీ అయినా, వాళ్లకి మనమెందుకు భారమవుతాం? మీకు పెన్షన్ వస్తుంది. మనం పిల్లలతో కలసివున్నా– కనీసం అగ్గిపుల్ల కోసం కూడా వాళ్లపై మనం ఆధారపడే అవసరం రాదు కదండీ!'' అమాయకంగా అడుగుతున్న ఆమె ముఖంలోకి జాలిగా చూశాడు వెంకటాచలం.

''పిచ్చిదానా! వృద్ధాశ్రమాలకి చేరుకునే వృద్ధులంతా వాళ్ల పిల్లలకి వాళ్లు ఆర్థికంగా భారం కావడంవల్లే చేరుకుంటున్నారని అనుకుంటున్నావా? కాదు. మంచి పెన్షన్ పొందుతూ, బాగా ఆస్తిపాస్తులుండి కూడా అక్కడికి చేరుకుంటున్నవారే ఎక్కువ! కారణం... తమ కొడుకులూ, కోడళ్లూ, కుటుంబ సభ్యుల్నుంచి తగినంత ప్రేమా, గౌరవాభిమానాలూ, శ్రద్ధాసక్తులూ లభించకపోవడం వల్లే! అందుకు వారి సంతానాన్నీ, కుటుంబసభ్యుల్ని తప్పుపట్టాలని నేను అనను. రోజంతా రెక్కలుముక్కలు చేసుకుని కష్టపడినా పెళ్లాం పిల్లల కనీస అవసరాలైనా తీర్చలేని వాళ్లకి సాధారణ జీవితాన్ని కూడా ఇవ్వలేని సామాజిక పరిస్థితులున్న ఈరోజుల్లో– ఏ కాస్తో మిగిలిన ఆ కాసింత సమయాన్ని తమ భార్యాబిడ్డలకు వినియోగించాలని అనుకుంటారే తప్ప– కాటికి కాళ్లు చాచుకున్న తల్లిదండ్రులకి వెచ్చించాలని అనిపించకపోవటం అతిసహజం!"

అయోమయంగా చూస్తున్న భార్యవంక చూసి, ఓ రెండు క్షణాలు ఆగి అన్నాడు –

"అర్థంకాలేదా అరుణా! సరే... విను– మన పిల్లలకి రెక్కలొచ్చి, వాళ్లు తమ స్వంతకాళ్ల మీద నిలదొక్కుకునే విధంగా తల్లిదండ్రులుగా మన బాధ్యతలన్నీ సక్రమంగా నిర్వర్తించాం. వాళ్లకిక మన అవసరం లేదు. ఇప్పుడు వాళ్లు తర్వాతి తరం గురించీ, తమ పిల్లల గురించీ ఆలోచిస్తూ... వారికి మంచి భవిష్యత్తు నిచ్చేందుకు పాటుపడాల్సిన సమయం! తమ పూర్తి సమయాన్ని తమ పిల్లల కోసం వెచ్చించాల్సిన తరుణం! ఇలాంటి సమయంలో మనం వాళ్లతో పాటు కలసి ఉంటే వాళ్ల కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించకుండా అడ్డుపడిన వాళ్లమవుతాం. మనకోసం సమయం కేటాయించలేని వాళ్ల అశక్తత మనకి 'నిరాదరణ'గా కన్పిస్తుంది ఈ వయసులో దాన్ని మనం భరించలేం అరుణా! అందుకే మనం పిల్లలతో కలసి ఉండే కంటే దూరంగా ఉండడమే మంచిది... అప్పుడే ప్రేమాభిమానాలు చెక్కుచెదరకుండా ఉంటాయి!" అన్నాడు. వెంటనే ఏమీ మాట్లాడలేదు అరుణమ్మ. కొద్ది సేపుతనలో తాను తర్కించుకున్న తర్వాత అంది–

"సరే... మీరన్నట్లుగా మన పిల్లలెవరి దగ్గరా ఉండకుండా మనం వేరుగా ఉంటూ శేషజీవితం

గడపొచ్చు. అయితే, అదేదో మీ రిటైర్మెంట్ డబ్బు మన పిల్లలకి ఇచ్చేసి చేయొచ్చుగా! ఆ డబ్బుతో వృద్ధాశ్రమం కట్టి అనాథ వృద్ధ జనోద్ధరణ చేయాల్సిన అవసరముందంటారా?”

“ఉంది అరుణ...” వెంటనే బదులిచ్చాడతను. “ఏంవిటీ...” కంగారుగా అడిగిందామె.

“అవును. తండ్రిగా నా సంతానం పట్ల నా బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించాను కానీ– నా తల్లిదండ్రుల సంతానంగా, ఓ కొడుకుగా మాత్రం మా అమ్మానాన్న పట్ల నాకున్న బాధ్యతని నేను సరిగ్గా నిర్వర్తించలేకపోయాను అరుణా! అందుకే ఈ వృద్ధాశ్రమ నిర్మాణం తలపెట్టాను..” అంటూ దీర్ఘంగా నిట్టూర్చాడు.

ఆయన మాటలు అరుణమ్మకి అర్థం కాలేదు– “ఏమిటండీ మీరనేదీ? నాకేం అర్థం కాలేదు!” అంది అయోమయంగా, “అరుణా! ఒకసారి పాతికేళ్ల కిందటి సంగతులు గుర్తు తెచ్చుకో! అప్పుడు నా ఉద్యోగరీత్యా మనం సిటీకొచ్చి సెటిలైనప్పుడు ఊళ్లో వున్న నా తల్లిదండ్రులు తమ చివరిరోజులు మన దగ్గర గడపాలని ఎంతగా ఆరాటపడ్డారో?! ‘ఒరేయ్ చలం! నేడో, రేపో అన్నట్టున్న మా ప్రాణాలు ఎప్పుడు గాలిలో కలుస్తాయో తెలియదు. నువ్వేమో మాకు దూరంగా పట్నం వెళ్లిపోయావు. ఇక్కడ మమ్మల్ని చూసే వాళ్లెవరూ లేరు. ఈ చివరిరోజుల్లోనైనా మమ్మల్ని నీతోపాటు ఉండనీయి! నిన్నూ, మనవల్నీ చూసు కుంటూ తృప్తి గాకన్నుమూస్తా” అన్న మా నాన్న మాటలు ఇప్పటికీ నా చెవుల్లో మారుమోగు తున్నాయ్.”

కళ్లలో నీళ్లు గిర్రున తిరుగుతుండగా దుఃఖం గొంతుకి అడ్డంపడి, మాటలు వెలికి రాకపోవడంతో కాసేపు ఆగాడు.

“ఆ రోజుల్లో రోజుకి పదిగంటలు ఆఫీసులో, ఆ తర్వాత ఓవర్ టైంలు, నైట్ షిఫ్టులూ చేసినా చాలీచాలని జీతంతో నీకూ, పిల్లలకూ సాధారణ జీవితాన్ని కూడా అందించలేకపోతున్న నాకు–నా తల్లిదండ్రులు ఆర్థికంగా భారమే అవుతారని పించింది. రోజులో పనిగంటలు పోగా–నాకు మిగిలే కాస్త సమయం నా భార్యాబిడ్డలతో మాట్లాడ్డానికి కూడా సరిపోని స్థితిలో నా తల్లిదండ్రుల్ని ఆదరించేం దుకు సమయాన్ని కేటాయించలేనన్పించింది. అప్పుడు ఓ తండ్రిగా నా పిల్లల బాగోగుల్ని చూసుకోవడానికే తాపత్రయపడ్డాను కానీ, చివరి రోజుల్లో నా తల్లిదండ్రులు ఎంతలా ఆవేదన చెందారో అర్థం చేసుకుని కూడా ఒక కొడుకుగా నేనేమీ చేయలేని నిస్సహాయుణ్ణయిపోయాను. వారి చివరి కోరికను కూడా తీర్చలేకపోయాను. నా నిరాదరణకు గురైన మా అమ్మానాన్న ఆ ఆవేదనతోనే కనీసం చివరి చూపుకి కూడా దక్కకుండా ఊర్లోనే కన్ను మూశారు.”

అరుణమ్మకి కూడా ఒక్కసారిగా ఆ రోజులు కళ్లముందు కనిపించినట్లయి గుండెల్లో ఆవేదన సుడులు తిరిగింది.

“అరుణా! నీకు గుర్తుందా... కనిపెంచిన తల్లిదండ్రుల్ని చివరిరోజుల్లో ఆదరించకుండా వాళ్లని దిక్కులేని చావుకి గురిచేశానని మన బంధువులంతా అప్పట్లో నన్నెంతగా దుమ్మెత్తిపోశారో?! కానీ, అప్పటి మన పరిస్థితేమిటో నీకు తెలుసు, నాకు తెలుసు! అందుకే అరుణా... చివరిరోజుల్లో నా తల్లిదండ్రులకి వచ్చిన పరిస్థితి మనకి రావొద్దనీ, నాకు కలిగిన దుస్థితి మన పిల్లలకి కలగొద్దనీ రేయింబవళ్లు రాక్షసుడిలా కష్టపడ్డాను. నా కష్టానికి కాలం, అదృష్టం కూడా కలిసొచ్చి– ఈరోజు మన పిల్లలపై మనం, మనపై మన పిల్లలు ఆధారపడాల్సిన అవసరంలేని స్థితికి చేరుకున్నాం.”

తన భర్త మనసులో ఇంతకాలంగా ఇంతటి సంఘర్షణ దాగి ఉందని తెలియని అరుణమ్మ కొద్ది సేపటివరకూ మాట్లాడలేకపోయింది ఆ తర్వాత “అది సరే కానీ...” అంటూ ఏదో అనబోయింది.

“నాకు తెలుసు అరుణా.. నువ్వేం అడగ బోతున్నావో?! ఆ విషయానికి వస్తున్నాను ఒకప్పటి నా ఆర్థిక, సామాజిక పరిస్థితుల కారణంగా ‘నా తల్లిదండ్రుల కోసం నేనేమీ చేయలేక చివరి రోజుల్లో వాళ్లను నిరాదరణకి గురిచేశానే...’ అన్న బాధ, ఆత్మన్యూనతాభావం ఆ రోజు నుంచీ నన్ను వెన్నాడుతూనే ఉంది. అందుకే నా రిటైర్మెంట్ డబ్బుతో ఒక వృద్ధాశ్రమం కట్టి, నా తల్లిదండ్రుల్లాంటి కొందరికైనా ఆశ్రయమిచ్చి, వారిని ఆదరించటం ద్వారా నా తల్లిదండ్రుల పట్ల నేను చూపిన నిరాదరణకి కొంతలో కొంతైనా ప్రాయశ్చిత్తం చేసు కోవాలనుకుంటున్నాను.

అంతేకాదు– రిటైరైన ఈ వయసులో మనం పనికిరాని పాతవస్తువుల్లా సమాజం దృష్టిలోనూ, మన పిల్లల దృష్టిలోనూ మిగిలిపోకుండా ఈ ‘వృద్ధాశ్రమ నిర్వహణ’ మనకొక బాధ్యతగా, వ్యాపకంగా ఉ ంటుంది...” అని, రెండు క్షణాలాగి

“ఇప్పుడు చెప్పు అరుణా... నా ఆలోచన తప్పేనా? నా నిర్ణయం మంచిది కాదా?” అన్నాడు.

మనసులోని ఆందోళన తొలగిపోయినందుకేమో... నిశ్చింతగా నిట్టూర్చింది అరుణమ్మ.

ఆ తర్వాత భర్త కళ్లలోకి ఆరాధనగా చూస్తూ– “లేదండీ... మీ ఆలోచనే సరైనది. మేమే తప్పుగా ఆలోచించాం. ఇక మీ నిర్ణయం–బాగా ఉండటం కాదు, చాలా గొప్పగా ఉంది. నాకు తెలుసండీ... మీరెప్పుడూ సరైన నిర్ణయమే తీసుకుంటారని!” అని, “అయితే... మనమిక వృద్ధాశ్రమంలోనే ఉండిపోయి మన పిల్లల దగ్గరికీ, మనవల దగ్గరికి ఎప్పుడూ వెళ్లొద్దంటారా?” అంది.

తేలిగ్గా నిట్టూర్చాడు వెంకటాచలం... “ఎందుకు వెళ్లకూడదు అరుణా! మనపై వాళ్లూ,వాళ్లపై మనమూ ఆధార పడడమే ఉండదు కాని– ప్రేమాభిమానాలు, గౌరవం, ఆదరణల్లో తేడా రానంతవరకు మనకీ, మన పిల్లలకీ మధ్య ఇంతకు ముందులాగే రాకపోకలుంటాయి...” అని ఓ క్షణమాగి..

“చూడు అరుణా! మన వృద్ధాశ్రమం కోసం నీ తల్లిప్రేమను త్యాగం చేయాల్సిన అవసరమేమీ లేదు. మన పిల్లల్లో నీకు ఎవరి దగ్గర ఎంతకాలం ఉండాలనిపిస్తే అంత కాలం ఉండు. ఎప్పుడైనా వాళ్ల నుంచి నిరాదరణ చవిచూస్తున్నావని నీకనిపిస్తే వెంటనే వెనక్కి వచ్చేసెయ్... మన వృద్ధాశ్రమం ద్వారాలు ఎప్పుడూ తెరిచేవుంటాయ్!” అంటూ నవ్వేశాడు. అరుణ కూడా మనస్ఫూర్తిగా నవ్వేసింది.

“ఉండండి.... ఇదంతా మన పిల్లలకి చెప్పి వస్తాను. వాళ్లు కూడా మిమ్మల్ని అర్థం చేసుకుని, మీ ఆలోచనకి తమ అంగీకారం తెలుపుతారని నాకు నమ్మకముంది!” అంటూ లేవబోయింది.

“పిచ్చి అరుణా! నీకు నమ్మకం మాత్రమే ఉంది... కాని, నాకు కచ్చితంగా తెలుసు! ఎలాగంటే... వాళ్లు నా పిల్లలు!” అంటూ హాయిగా నవ్వేశాడు వెంకటాచలం.

**అప్పుడు ఓ తండ్రిగా నా పిల్లల బాగోగుల్ని చూసుకోవడానికే తాపత్రయపడ్డాను కానీ, చివరి రోజుల్లో నా తల్లిదండ్రులు ఎంతలా ఆవేదన చెందారో అర్థం చేసుకుని కూడా ఒక కొడుకుగా నేనేమీ చేయలేని నిస్సహాయుణ్ణయిపోయాను. వారి చివరి కోరికను కూడా తీర్చలేకపోయాను.**



వచ్చేవారం కథ..

**స్నేహబంధం**

తాటికోల పద్మావతి



మే 25వ తేదీన జియో టీవీ ప్రసారం చేసిన ఆ దృశ్యాలు భయానకం. ఒక అల్లరిమూక అతడి ఇంట్లోకి ప్రవేశించి విధ్వంసం సృష్టించింది. అక్కడే ఉన్న అతడి బూట్ల కర్మాగారానికి నిప్పు పెట్టింది. ఆ కర్మాగారం యజమాని రక్తమోడుతూ నేల మీద పడి ఉన్నా జనం తన్నుతూనే ఉన్నారు. అతడు పాకిస్తాన్‌లో మైనారిటీకి చెందిన క్రైస్తవుడు. అతడు ఖురాన్‌ను 'అవమానించినట్టు' అనుమానం. అంతే. దీనికి ఇంత తెగించిందామె మూక. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో కూడా చక్కర్లు కొడుతున్నాయి. ఆ పారిశ్రామికవేత్త పరిస్థితి విషమంగా ఉందని బంధువులు వెల్లడించారు. మరొక పక్క పోలీసులు మాత్రం ఇక్కడ ఉండేవారంతా మనవారేననీ, ఇలాంటివి జరక్కూడదని చిలక పలుకులు పలుకుతున్నారు.


# పాక్.. ఓ మైనారిటీ పారిశ్రామికవేత్త..





మే 25వ తేదీ ఉదయం ఈ దురాగతం జరిగినట్టు జియో టీవీ వెల్లడించింది. దైవదూషణ ఆరోపణతోనే ఈ దాడి జరిగిందని సర్గోధా జిల్లా పోలీస్ అధికారి అసద్ ఎజాజ్ మాల్జీ చెప్పాడు. అక్కడ పోలీసులు బలగాలు ఉన్నాయని, కానీ ఎవరూ మరణించలేదని అతడు చెప్పాడు. కానీ మంటలు ఆర్పడానికి వచ్చిన అగ్ని మాపక సిబ్బందిని ఆ పని చేయనివ్వకుండా మూక అడ్డుకుంటున్న చూపే దృశ్యాలు కూడా ఒక వీడియోలో ఉన్నాయి. ఆ ప్రాంతమంతా పోలీసు బలగాలను మోహరించామని, అక్కడ ఉన్న క్రైస్తవ కుటుంబాలను పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించారని కూడా ఆ పోలీసు అధికారి చెప్పాడు. అవతలి వ్యక్తిని చచ్చేలా కొట్టిన ఆ మూకను ప్రశాంతంగా ఆ ప్రాంతం నుంచి పంపించినట్టు కూడా తెలియచేశాడు. పాకిస్తాన్ మానవ హక్కుల సంఘం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిందట. అయినా కూడా ఒక వ్యక్తిని మూక హింసించిందంటూ నిర్ధారణ కాని ఒక సమాచారం తమకు చేరిందని మాత్రమే చెప్పింది. సర్గోధా జిల్లాలో గిల్లీవాలా అనే గ్రామంలోఉన్న క్రైస్తవులు ఇలాంటి మూకల మధ్య భయాందోళనలతో బతుకుతున్నారన్న సంగతిని కూడా హక్కుల సంఘం ఒకసారి గుర్తు చేసుకుంది. పాకిస్తాన్ హెూం మంత్రిత్వ శాఖ కార్యదర్శి ప్రకటన మరీ చీదరగా ఉంది. పాకిస్తాన్ మనం అందరిది. దేవుడి పేరిట ఎవరికి అన్యాయం జరిగినా సహించం. సంఘటన మీద పూర్తి దర్యాప్తు జరిపి చట్టం ప్రకారం న్యాయం చేస్తాం అన్నారాయన.

దైవ దూషణ.. దీనిని పాకిస్తాన్ సమాజం, ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ కూడా తీవ్ర నేరాలుగా పరిగణిస్తాయి. ఇక్కడ దైవ దూషణ అంటే ఇస్లాం పట్ల అపచారం మాత్రమే. అదే హిందూ దేవీదేవతల విగ్రహాలనో, చర్చిలనో, గురుద్వారాలనో ధ్వంసం చేస్తే, వారి మత గ్రంథాలను తగలబెడితే ఆట్టే పట్టింపు ఉండదు. పైన చూసిన ప్రకటనల వంటివి మాత్రం వస్తాయి. ఇస్లాం పట్ల, ప్రవక్త మహమ్మద్ పట్ల, ఖురాన్ పట్ల వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తే అందుకు మరణ దండన కూడా ఉండవచ్చు. దైవ దూషణ పేరుతో ఈ తీవ్ర శిక్షలను అక్కడ ఉన్న మైనారిటీలు హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, అహ్మదీల మీద తరుచు విధిస్తూ ఉంటారు. ఎవరో క్రైస్తవ వర్గీయుడు దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ 2023 ఆగస్ట్‌లో జరన్‌వాలా అనే చోట పలు చర్చిలను, క్రైస్తవుల ఇళ్లను మూకలు ధ్వంసం చేశాయి. 2023 జూన్ ఒక క్రైస్తవ యువకుడికి దైవ దూషణ నేరం కింద కొరడా దెబ్బలు, రూ. 20,000 జరిమానాలతో పాటు మరణదండన కూడా విధించారు. 2010లో అసియా బీబీ అనే క్రైస్తవ మహిళకు కూడా ఇదే నేరం మీద మరణ దండన విధించారు. అయితే 2018లో సుప్రీంకోర్టు ఈ శిక్షను రద్దు చేసే వరకు ఆమె జైలులో నరకయాతన అనుభవించింది. అసియా బీబీ ఉదంతంలో పాకిస్తాన్ అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొన్నది.




భారత్‌లో మైనారిటీలు, విస్తృతార్థంలో ముస్లింలు మాత్రమే, హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ లేక తల్లడిల్లిపోతున్నారని, తీవ్ర వివక్షకు గురైపోతున్నారంటూ ఏటా నివేదికలు ఇచ్చే అమెరికా సంస్థలకి ఇలాంటివి ఎందుకు కనిపించవు.

అలాగే కశ్మీర్‌లో ముస్లింలను అణచివేస్తున్నారంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే పాకిస్తాన్ తన వెనుక నలుపును ఎందుకు గమనించదు? ఇక్కడి మానవ హక్కుల వీరులు కూడా ఇలాంటి వాటి గురించి ఎందుకు నోరు విప్పరు? ఎవరి దాకా ఎందుకు, ఈ ధోరణితో భారతదేశంలోని క్రైస్తవులైనా వాస్తవాలు గ్రహిస్తారా? ★



జిమ్నాస్టిక్స్ క్రీడలో దీప కర్మాకర్ చరిత్ర సృష్టించింది. ఆసియా జిమ్నాస్టిక్స్ పోటీలలో బంగారు పతకం సాధించిన తొలి, ఏకైక భారత మహిళా జిమ్నాస్ట్ గా దేశానికే ఖ్యాతి తెచ్చింది. పారిస్ ఒలింపిక్స్ లో దేశానికి ఏదో ఒక పతకం సాధించి పెట్టాలన్న లక్ష్యంతో సాధన చేస్తోంది..

# జిమ్నాస్టిక్స్‌లో భారత 'బంగారు కొండ'!

ఈశాన్య భారత్‌లోని మారుమూల రాష్ట్రం త్రిపురకే మరో పేరుగా, భారత జిమ్నాస్టిక్స్‌కు చిరునామాగా నిలిచిన దీపా కర్మాకర్ మూడు పదుల వయసులో ఓ అరుదైన ఘనత సాధించింది. ప్రతికూల పరిస్థితులు, పలురకాల కష్టాలను అధిగమించి మరీ 2024- ఆసియా జిమ్నాస్టిక్స్ పోటీలలో స్వర్ణపతకం సాధించడం ద్వారా సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది.

**జిమ్నాస్టిక్స్ కోసమే పుట్టిన దీప...**

జిమ్నాస్టిక్స్‌కు..సంగీతానికి దగ్గర సంబంధం ఉంది. ఈ రెండు రంగాలలో రాణించాలంటే చక్కటి గురువు పర్యవేక్షణలో బాల్యం నుంచే సాధన చేస్తూ ఉండి తీరాలి. ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే తమ జీవితాన్నే అంకితం చేయాలి. అలా చేయగలిగితేనే ఆశించిన లక్ష్యాలు సాధించే అవకాశం ఉంటుంది.

జిమ్నాస్టిక్స్ అనగానే చైనా, అమెరికా, జపాన్, కొరియా, రష్యా, సోవియెట్ మాజీ రిపబ్లిక్ దేశాల ఆధిపత్యమే కనిపిస్తుంది. ఒంటివిరుపుల విన్యాసాల ఈ క్రీడలో భారత్‌కు ఏమాత్రం చరిత్ర కానీ, గొప్ప గొప్ప రికార్డులు కానీ, నేపథ్యం కానీ లేనేలేవు. అలాంటి క్రీడలో భారత్‌కు చెందిన ఓ మహిళ ఒలింపిక్స్‌లో నాలుగో స్థానం సాధించడం, ఆసియా జిమ్నాస్టిక్స్ పోటీలలో బంగారు పతకం సాధించడం అంటే మాటలుకాదు. అలాంటి అపురూప విజయాలు సాధించడం ద్వారా దీప కర్మాకర్ భారత జిమ్నాస్టిక్స్ 'బంగారు కొండ'గా నిలిచింది.

**కన్నీళ్లను దిగమింగి, ఆటుపోట్లను తట్టుకొని..**

క్రీడాకారులూ మనుషులే. డబ్బులు అడ్డదారుల్లో, ఉరికే వస్తాయేమో కానీ..విజయాలు, పురస్కారాలు, రికార్డులు, బంగారు పతకాలు మాత్రం ఉత్తపుణ్యానికి రావనటానికి అవకాశం లేదు.

**దీప కర్మాకర్ ను మించిన నిదర్శనం మరొకటిలేదు.**

భారత మారుమూల రాష్ట్రం త్రిపుర రాజధాని అగర్తలలో 30 సంవత్సరాల క్రితం జన్మించిన దీప ఆరేళ్ల చిరుప్రాయం నుంచే జిమ్నాస్టిక్స్ పట్ల ఆసక్తి పెంచుకొంది. ప్రముఖ శిక్షకుడు బీఎస్ నంది శిక్షణలో రాటుదేలుతూ వచ్చింది. ప్రోత్సాహం అంతంత మాత్రంగా ఉన్నా జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటూ తన, భారత మహిళా జిమ్నాస్టిక్స్ ఉనికిని కాపాడుకొంటూ తన ప్రస్థానం కొనసాగిస్తూ వచ్చింది. వాల్టింగ్ విభాగంలో తిరుగులేని భారత జిమ్నాస్ట్‌గా, ప్రపంచంలోని నలుగురు అత్యుత్తమ జిమ్నాస్ట్‌లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకొన్న దీప గ్లాస్గో వేదికగా ముగిసిన 2014 కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. అంతర్జాతీయ క్రీడావేదిక పై పతకం సాధించిన భారత తొలి మహిళా జిమ్నాస్ట్‌గా రికార్డుల్లో చేరింది.

అదే ఏడాది జరిగిన ఆసియా జిమ్నాస్టిక్స్ పోటీలలో కాంస్యం, 2015 ప్రపంచ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ పోటీలలో 5వ స్థానం సంపాదించింది.

**వెంట్రుక వాసిలో చేజారిన ఒలింపిక్స్ పతకం..**

2016 రియో ఒలింపిక్స్ లో పాల్గొనడమే కాదు..వాల్టింగ్ విభాగంలో నాలుగోస్థానం సాధించిన భారత తొలి మహిళా జిమ్నాస్ట్ గా రికార్డు నెలకొల్పింది. వాల్ట్ విభాగం ఫైనల్స్ చేరడంతో పాటు వెంట్రుకవాసి (0.15 పాయింట్ల) తేడాతో కాంస్య పతకం చేజార్చుకొంది. ప్రపంచ మేటి జిమ్నాస్ట్ లు సిమోన్ బైల్స్, మారియా పెసెకా, గులియా స్టీన్ గ్రుబెర్ స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధిస్తే..దీప మాత్రం 4వ స్థానంలో నిలవాల్సి వచ్చింది.

**మోకాలిశస్త్రచికిత్స, 21మాసాల నిషేధం..**

కష్టాలు ఒకదాని వెనుక ఒకటిగా వస్తాయని దీప కర్మాకర్‌కు సైతం అనుభవమయ్యింది. 2017లో మోకాలి శస్త్రచికిత్సతో ఆటకు దూరంగా ఉండాల్సి వచ్చింది. దీనికితోడు ఉపయోగించిన ఔషధాల కారణంగా డోప్ పరీక్షలో దోషిగా తేలడంతో భారత ఒలింపిక్స్ సంఘం 21 మాసాల నిషేధం విధించడంతో దీప క్రీడాజీవితం ముగిసిపోయిందని అందరూ భావించారు. జిమ్నాస్ట్‌గా దీపను క్రీడాభిమానులు మాత్రమే కాదు..భారత ఒలింపిక్స్ సంఘం సైతం దాదాపుగా మరచిపోయింది. 2018 జులైలో టర్కీలోని మెర్సిన్ వేదికగా జరిగిన ప్రపంచకప్ చాలెంజ్ జిమ్నాస్టిక్స్ పోటీలలో బంగారు పతకం సాధించడం ద్వారా పడిలేచిన కెరటంలా దూసుకొచ్చింది.

అంతేకాదు.. తాష్కెంట్ వేదికగా జరిగిన 2024 ఆసియా జిమ్నాస్టిక్స్ పోటీల వాల్టింగ్ విభాగంలో స్వర్ణపతకం సాధించడం ద్వారా సంచలనం సృష్టించింది. 30 సంవత్సరాల వయసులో జిమ్నాస్టిక్స్ ఆసియా టైటిల్ సాధించిన భారత తొలి, ఏకైక మహిళగా చరిత్ర సృష్టించింది. కొరియా, జపాన్, ఉజ్బెక్ జిమ్నాస్ట్‌ల నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్న దీప 13.566 పాయింట్లతో అగ్రభాగంలో నిలవడం ద్వారా స్వర్ణ పతకం కైవసం చేసుకొంది.

గతంలో నాలుగు కాంస్య పతకాలు మాత్రమే సాధించిన దీపకు ఇదే తొలిస్వర్ణం. భారత జిమ్నాస్టిక్స్ చరిత్రలో పతకాలు సాధించిన జిమ్నాస్ట్ లలో అశీశ్ కుమార్ (2006- ఫ్లోర్ ఎక్సర్ సైజెస్), ప్రణతి నాయక్ (2019, 2022 మహిళల వాల్ట్) మాత్రమే ఉన్నారు.

**పారిస్ ఒలింపిక్స్ కు అర్హత...**

ఆసియా జిమ్నాస్టిక్స్ లో బంగారు పతకం సాధించడం ద్వారా మరి కొద్దివారాల్లో ప్రారంభం కానున్న పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొనటానికి దీప అర్హత సంపాదించింది. తన కెరియర్ లో రెండోసారి ఒలింపిక్స్ కు అర్హత సంపాదించిన దీప..కొద్దిపాటి అదృష్టం కలిసి వస్తే ఏదో ఒక పతకంతో స్వదేశానికి తిరిగిరావడం ఖాయంగా కనిపిస్తోంది.

తన గురువు విశ్వేశ్వర్ నంది అండగా ఉన్నంత కాలం ఏదైనా సాధించే ధైర్యం, సత్తా తనకు ఉంటాయని దీప ఆత్మవిశ్వాసంతో చెబుతోంది.

భారత మహిళా జిమ్నాస్టిక్స్ కే అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన దీప కష్టానికి 2024 ఒలింపిక్స్‌లో తగిన ఫలితం దక్కాలని కోరుకొందాం. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్



# ఇండీ అవతారం ముగిసిపోతోంది!

**మా** పొత్తు శాశ్వతం అనుకోవద్దు. ఈ ఎన్నికలలో బీజేపీని ఓడించే వరకు మాత్రమే అన్నారు ఆప్ పెద్ద అరవింద్ కేజ్రీవాల్. ఇండీ కూటమి పెద్దల కష్టం చూస్తుంటే జాలేస్తుంది. భాగస్వాములుగా ఎవరు మిగిలి ఉన్నారో, ఎవరు బయటకు పోయారో, ఇంకెవరు ఉండీలేనట్టు ఉన్నారో గుర్తు చేసుకోవడం కష్టమే.

నిజమే, ఇవాళ భాగస్వాములం కాదు అని చెప్పిన వారు రేపు అబ్బే అదేమీ లేదు భాగస్వాములమే, కానీ బయట నుంచి మద్దతు అనలేదా! పైగా ఇలాంటి అవధానం చేసే పని కాంగ్రెస్‌కే ఎక్కువ అనిపిస్తున్నది. ఇంకో రెండురోజులలో లోక్‌సభ ఆఖరిదశ పోలింగ్ జరుగుతుందనగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పంజాబ్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీని కూడా తిట్టి పోశారు. ఎందుకంటే అక్కడ ఆ రెండు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తున్నాయి. ఢిల్లీలో కలసి పోటీ చేస్తున్నాయి.

కాంగ్రెస్ అభ్యర్థి, టుకడే టుకడే ముఠా ఫేం కన్హయ్యకుమార్‌ను ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రచారంలో గాఢాలింగనం చేసుకోవలసి వచ్చింది. కానీ అమృత్‌సర్‌లో మే 29వ తేదీన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు బొత్తిగా క్షీణించాయని ఖర్గే విమర్శించారు. పంజాబ్ వంటి వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో రైతన్నలు భూములు అమ్మేసుకుని పిల్లల్ని విదేశాలకు తోలేస్తున్నారని కూడా మండిపడ్డారు. పంజాబ్‌లో ఉంచితే తమ సంతానం ఎక్కడ మత్తుమందులకు బానిసలైపోతారన్న భయంతో కూడా రైతులు సంతానాన్ని విదేశాలకు పంపుతున్నారని ఖర్గే చెప్పారు.

అసలు పంజాబ్‌లో ఉద్యోగావకాశాలే లేవని తేల్చారాయన. బీజేపీ మీద కూడా నిఘా సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తున్నదని షరా మామూలే రీతిలో ఒక మాట అన్నారు. వచ్చే ప్రభుత్వం, అనగా కాంగ్రెస్ కనుక వస్తే అప్పుడు ఏర్పడే ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారమే నడుస్తుందని కూడా హామీ ఇచ్చారు. అద్భుతం కదా! ఇండీ లోక్‌సభ ఎన్నికల కోసం ఏర్పడింది. ఎన్నికల తతంగం పూర్తి కావస్తుండడంతో క్షణం కూడా ఆలస్యం చేయకుండా అవతారం చాలించే పని ప్రారంభంచేసింది. ★

# మైనారిటీల మీద చైనా ఉక్కుపాదం




**జి**న్‌జియాంగ్ ప్రాంతంలోని వీగర్ ముస్లింల మీద, వారి ప్రార్థనా స్థలాల మీద చైనా ప్రభుత్వం దాడులు చేయడం కొత్తేమీ కాదు. ముస్లింల విశ్వాసాలను చైనా ప్రభుత్వం ఏనాడూ గౌరవించదు. ఇటీవల కాలంలో అక్కడ పెరిగిన ఇలాంటి వాతావరణం ఇప్పుడు మొత్తం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నది. మానవ హక్కుల వేదికలను కదిలించింది. ఈ మధ్య కాలంలో చైనాలోని ముస్లింల మీద అక్కడి ప్రభుత్వ అజమాయిషీ మరీ పెరిగిందని ఇంగ్లండ్ నుంచి వెలువడే స్కై న్యూస్ ఒక నివేదిక వెలువరించింది. దేశంలో ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలలో వారి మీద ప్రభుత్వ నిఘా ఎంత పెరిగినదీ కూడా ఆ నివేదిక తెలియచేసింది. అక్కడ కమ్యూనిస్టు ప్రభుత్వం విధించిన నిబంధనలు ప్రకారం ముస్లింలు వారి సంప్రదాయ దుస్తులు ధరించకూడదు. అలాగే మసీదులను తొలగించే ప్రక్రియ కూడా తీవ్రమైంది. ఇస్లామిక్ పుస్తకాలను సెన్సార్ చేస్తున్నారు కూడా. ముస్లింల ఆచార వ్యవహారాలు కూడా ప్రభుత్వ సిద్ధాంతానికి అనుగుణంగానే ఉంచాలన్న దృక్పథంతోను, అసమ్మతిని అణచివేయడానికీ ఇదంతా చేస్తున్నారన్న అభిప్రాయం ఉంది.

ఇస్లాంను అణచి ఉంచడానికి చైనా ప్రభుత్వం దశల వారీ విధానాలు అమలు చేసింది. అందులో



# మహిళల నిత్యనొప్పి

**ప్ర**పంచవ్యాప్తంగా కోట్లాదిమంది మహిళలు అనునిత్యం ఎడతెగని నొప్పిని అనుభవిస్తుంటారు, కానీ వారిలో కొద్దిమందికి మాత్రమే చికిత్స లభ్యమవుతోంది. నడుం, తలనొప్పితో పాటుగా వారు రుమాటిక్, కండరాలకు సంబంధించిన వ్యాధులతో కూడా సతమవుతుంటారు. దీనితో సున్నితంగా ఉండే మహిళల్లో అవి దీర్ఘకాలిక నొప్పులుగా మారుతుంటాయని లాన్సెట్ పత్రిక ప్రచురించిన గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజెస్ (అంతర్జాతీయ వ్యాధుల భారం) 2021 నివేదిక పేర్కొంది. దీని ప్రకారం, పురుషులతో పోలిస్తే మహిళలు నడుంనొప్పి, తలనొప్పి, కండరాల వ్యాధుల కారణంగా నొప్పులతో సతమతమవుతుంటారు.

పరిశోధనల నుంచి చికిత్స మార్గంలో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం లేదనే విషయాన్ని పరిశోధన ఎత్తి చూపుతూ, గతంలో ప్రీ క్లినికల్, పోస్ట్ క్లినికల్ ట్రయల్స్‌లో కేవలం పురుషులను మాత్రమే తీసుకుని, చికిత్సకు సూచనలను ఈ పరిమిత బృందాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని చేసేవారని నివేదిక పేర్కొంది.

రోగి నొప్పి అనుభవానికి దోహదం చేసే

# సెక్యులర్ దేశం కాబట్టి చర్చ్ ఆస్తులను కూడా రిజిస్ట్రర్ చేయాలి



చర్చ్‌లకు చెందిన ఆస్తులను కూడా రిజిస్ట్రేషన్ చట్టం పరిధిలోకి తీసుకురావాలని మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం అభిప్రాయపడింది. తమిళనాడు రిజిస్ట్రేషన్ చట్టం 1908 లోని సెక్షన్ 22ఏ కిందకు చర్చ్ ఆస్తులను తీసుకురావాలని హైకోర్టు ధర్మాసనం ఇటీవలనే తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఈ ఆదేశాలను జస్టిస్ జీఆర్ స్వామినాథన్ ఇచ్చారు. శివగంగ జిల్లాలోని తిరుప్పత్తూర్‌లో 1,345 చదరపు అడుగుల భూమికి సంబంధించిన సేల్‌డీడ్‌ను పిటిషనర్ శాలిని కోర్టుకు సమర్పించారు. ఈ సేల్‌డీడ్‌ను రిజిస్టర్ చేయవలసిందిగా న్యాయమూర్తి శివగంగ జిల్లా రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. అయితే తమిళనాడులోని ఎవాంజెలికల్ లూథరన్ చర్చ్‌కు సంబంధించి ఆస్తులను హైకోర్టు ఆదేశంతో తప్ప రిజిస్టర్ చేయరాదని 2017లో ఆదేశాలు వచ్చాయి. దీనితోనే తిరుప్పత్తూర్ కేసులో పిటిషనర్‌కు చెక్‌స్లిప్ ఇవ్వడానికి రిజిస్ట్రార్ నిరాకరించారు. తమిళనాడు రిజిస్ట్రేషన్ చట్టం 223ఏ ప్రకారం హిందూ ధార్మిక సంస్థలకు రాసిచ్చే భూములను రిజిస్టర్ చేయాలి. అదే వక్ఫ్ ఆస్తులకు సంబంధించి వక్ఫ్ చట్టం ఉంది. కానీ ఇలాంటి చట్టమేదీ చర్చ్‌లకు లేదు. ఇక్కడే చక్కని వ్యాఖ్య చేసింది కోర్టు. భారత్ సెక్యులర్ దేశం. ప్రభుత్వం అన్ని మతాలను ఒకే విధంగా చూడాలి. కాబట్టి రాష్ట్ర రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ ప్రకారం చర్చ్ ఆస్తులను కూడా రిజిస్టర్ చేయాలి అని పేర్కొన్నది. ★






మొదటిది మసీదులను నేలమట్టం చేయడం. ప్రభుత్వం నిర్దేశించిన వాస్తుకు విరుద్ధంగా ఉన్నాయన్న పేరుతో చాలా మసీదులను అక్కడ కూల్చివేశారు. రెండోది ముస్లింలు సంప్రదాయక దుస్తుల మీద నిషేధం. తలకు గుడ్డలు చుట్టుకోవడం, పొడవాటి గెడ్డాలు కూడా నిషేధమే. అంటే అక్కడి ముస్లింలు చైనా ప్రధానంగా కనిపించే హన్ సంస్కృతితో మమేకం కావాలి. మూడు ఇస్లామిక్ గ్రంథాలను సెన్సార్ చేయడం. ఉగ్రవాదాన్ని ప్రేరేపించే విధంగా ఉండే లేదా అసమ్మతికి దారి తీసే ఏ విధమైన భావనలు ఉన్నా ప్రభుత్వం అంగీకరించదు. ప్రభుత్వాన్ని నడుపుతున్న సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉంటే ఖురాన్‌ను కూడా మార్చారు. ముస్లింలు ఎక్కువగా ఉండే జిన్‌జియాంగ్ ప్రాంతంలో అధునాత సాంకేతిక పరిజ్ఞానంతో నిత్య నిఘా ఉంచారు. ముస్లిం వర్గాల పిల్లలకు మత సంబంధ విద్య మీద పూర్తి ఆంక్షలు ప్రవేశపెట్టారు. మత విద్యను బోధించే చాలా పాఠశాలలను ఇప్పటికే మూసివేశారు. ఇదేకాకుండా కమ్యూనిటీ పెద్దలు, ఇమామ్‌లు కూడా ప్రభుత్వం నిర్వహించే రీఎడ్యుకేషన్ పాఠశాలలకు వెళ్లాలని స్కై న్యూస్ తెలియచేసింది. ఈ పరిస్థితి మీద, చైనా వైఖరి మీద అంతర్జాతీయంగా విమర్శలు వస్తున్నాయి. హక్కుల సంఘాలు భగ్గుమంటున్నాయి. వీళ్ల సంగతి ఎలా ఉన్నా తన వైఖరికి చైనా చెబుతున్న వివరణ ఒక్కటే. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనడానికీ, జాతీయ భద్రతకు ఈ చర్యలు తప్పవనే చెబుతున్నది. ★

# ల గురించి వినవలసిన సమయం..!

మానసిక, సామాజిక అంశాలకు సంబంధించిన పరిజ్ఞానంలో భారీ అంతరం ఉందని నివేదిక పేర్కొంది. తమ సమస్యకు చికిత్స కోసం మహిళలే ఎక్కువగా వైద్యుని వద్దకు వెడతారని ఇంతకు ముందు భావించేవారని, ముఖ్యంగా నడుంనొప్పి, తలనొప్పికి సంబంధించి ఈ భావనకు వెనుకగల ఆధారాలు పూర్తి సత్యాలు కావని నివేదిక పేర్కొంది. మహిళలు వైద్య చికిత్సను కోరుకున్నప్పటికీ, వారికి చికిత్స లభించడం తక్కువని లేదా దీర్ఘకాలం అందుకోసం వేచి ఉండవలసి వస్తుందని వివరించింది.

నొప్పికి సంబంధించిన పరిశోధన, రోగనిర్ధారణ, చికిత్సలలో సవాళ్లు ఉన్నప్పటికీ, దీర్ఘకాలిక నొప్పి కలిగిన మహిళలకు చికిత్సలో తక్షణమే మెరుగుదల చేయవచ్చని పేర్కొంది. ముందుగా వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు మహిళలు చెప్పే మాటలు ముందు శ్రద్ధగా విని, తమవద్ద ఉన్న పరికరాలను ఉపయోగించి నొప్పిని తగ్గించుకునేలా వారికి తోడ్పడేందుకు నైపుణ్యాలను పెంచుకోవాలని నివేదిక సూచించింది. దీర్ఘకాలిక నొప్పులనేవి సంక్లిష్టమైనవని, దానికి దోహదం చేస్తున్న అన్ని సంభావ్యతలను దర్యాప్తు చేసేందుకు ప్రతి మహిళకు కూడా సమగ్రమైన, బహుళ శాస్త్రీయ మూల్యాంకనాలు చేయాలని సూచించింది.

"మహిళలు చెప్పే మాటలను, వారి నొప్పి అనుభవాలను శ్రద్ధగా వినవలసిన సమయం ఆసన్నమైంది. మరింత సమ్మిళిత పరిశోధన జెండర్‌పరమైన స్పందనల దిశగా వెడుతున్న నేపథ్యంలో ఈ దీర్ఘకాలిక నొప్పితో బాధపడేవారి పట్ల గల తారతమ్యాలకు మూల కారణాన్ని నిర్మూలించగలమని," నివేదిక పేర్కొంది. ★

# బాల జాగృతి

## తెలుసుకుందాం

## రామస్వామి ఆలయం - కుంభకోణం



విష్ణువు రామావతారంలో కొలువై ఉన్న ఈ ఆలయం తమిళనాడులోని కుంభకోణంలో ఉంది. రాముడు, సీతాదేవి వివాహ భంగిమలో కొలువుదీరి భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ ఆలయాన్ని 400 సంవత్సరాల క్రితం రాజు రఘునాథ నాయకర్ నిర్మించారు. ఆలయ శిల్పకళా అత్యద్భుతంగా ఉంటుంది. ఆలయం రామాయణ చిత్రాలను వర్ణిస్తుంది. శత్రుఘ్నుడు, భరతుడు, లక్ష్మణుడు, హనుమంతుడు కూడా ఈ ఆలయంలో కొలువుదీరారు.

## కథ | మూడు తాబేళ్లు



ఒకానొక అడవిలో ఒక చిన్న చెరువు ఉండేది. అందులో మూడు తాబేళ్లు నివసించేవి.

వాటిలో రెండు తాబేళ్లు ఇతర జీవుల జోలికి వెళ్లకుండా తమ పని తాము చేసుకునేవి.

కానీ ఒక తాబేలు మాత్రం ఎల్లప్పుడూ ఇతరులతో కొట్లాడుతునే ఉండేది.

ఒకరోజు అలా ఓ కప్పతో పోట్లాడుతుండగా రాయి నుండి ఆ తాబేలు హఠాత్తుగా కింద పడి తలక్రిందులైంది. అది చాలాసేపు ప్రయత్నించినప్పటికీ సరిగ్గా నిలబడలేకపోయింది.

ఎంతసేపటికీ ఆ తాబేలు చెరువు వద్దకు రాకపోవడంతో మిగిలిన రెండు తాబేళ్లకు అనుమానం కలిగింది.

## పద్యము

**కూరిమిగల దినములలో**
**నేరములెన్నడును గలుగనేరవు మరి యా**
**కూరిమి విరసంబైనను**
**నేరములే తోచుచుండ నిక్కము సుమతీ!**

**భావం :** ఓ సుమతీ! స్నేహము బాగుగా ఉన్న రోజులలో ఆ స్నేహితులకు ఒకరు చేసిన పనులలో మరొకరికి తప్పులు కనిపించవు. అదే స్నేహితులకు విరోధము వచ్చినపుడు ఒకరి చేష్టలు మరొకరికి దోషములుగా కనిపించును అని భావం.

## శ్లోకము

**ఆజగామ యదా లక్ష్మీః**
**నారికేళ ఫలాంబువత్!**
**నిర్గగామ యదా లక్ష్మీః**
**గజభుక్తక పిత్థవత్!!**

**భావం :** సిరిసంపదలు రాదలచుకుంటే, కొబ్బరికాయలో నీరులా తెలియకుండానే వస్తాయి. పోవాలనుకుంటే..ఏనుగు మింగిన వెలగపండులోని గుజ్జులా తెలియకుండానే హరించుకుపోతాయి.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| హేమంత్ సోరెన్ | మహారాష్ట్ర |
| ఉద్ధవ్ ఠాక్రే | కర్ణాటక |
| నితీశ్ కుమార్ | జార్ఖండ్ |
| యడియూరప్ప | అస్సాం |
| హిమంత బిశ్వశర్మ | బిహార్ |

జవాబులు : హేమంత్ సోరెన్–జార్ఖండ్; ఉద్ధవ్ ఠాక్రే–మహారాష్ట్ర; నితీశ్ కుమార్–బిహార్; యడియూరప్ప–కర్ణాటక; హిమంత బిశ్వశర్మ–అస్సాం.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు — గోపబంధు చౌదరి




ఒడిశాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గోపబంధు చౌదరి మే 8, 1895న జగత్‌సింగ్‌పూర్ జిల్లా ఖేరసా గ్రామంలో జన్మించారు. 1911లో బ్రిటిష్ ప్రభుత్వంలో ఉప న్యాయ అధికారిగా చేరి ఆంగ్లేయుల పాలనను ధిక్కరించారు. అనంతరం నేరుగా ఉద్యమంలో పాల్గొన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, శాసనోల్లంఘన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. ఏప్రిల్ 29, 1958న తుదిశ్వాస విడిచారు.

అవి తాబేలును వెతకడం మొదలుపెట్టాయి. కొంత దూరంలో ఒక రాయి మీద తాబేలు తలక్రిందులుగా పడి ఉండటం గమనించి దాని వద్దకు వెళ్లి దానిని నిలబెట్టాయి.

'ఎలా పడ్డావు?' అని అడిగాయి. తాబేలు జరిగింది చెప్పి దాని చేష్టలకు సిగ్గుపడింది. ఒకరికొకరు సహాయం చేసుకోకుండా జీవించడం కష్టమని అది తెలుసుకుంది.

ఇంకెప్పుడూ కొట్లాడను అని రెండు తాబేళ్లకు క్షమాపణ చెప్పింది. అప్పటి నుండి మూడు తాబేళ్లు చెరువులో స్నేహితులుగా జీవించసాగాయి. ★



## జనరల్ నాలెడ్జ్

1. 'మాంచెస్టర్ ఆఫ్ ఇండియా' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'విశ్వద్రావణి' అని దేనిని పిలుస్తారు?
3. తెలంగాణలో ఇటీవల ఎన్ని లోక్‌సభ స్థానాలకు, ఎన్ని అసెంబ్లీ స్థానాలకు పోటీ జరిగింది?

సమాధానాలు : 1. అహ్మదాబాద్ (గుజరాత్); 2 నీరు; 3. 17 లోక్‌సభ, 1 అసెంబ్లీ

## మెదడుకు మేత

పండు తీయగా,
పప్పు కమ్మగా,
చూస్తే వింతగా ఏమిటది?

జవాబు : జీడిమామిడి పండు


## మంచిమాట

బానిసత్వానికి అలవాటు పడినవాడు, తన సామర్థ్యాన్ని ఎప్పటికీ గుర్తించలేడు!




# వారఫలాలు

10-16 జూన్ 2024




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

రాబడి ఆశాజనకంగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణబాధలు తొలగుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు. తరచూ పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులు కోరుకున్న మార్పులు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. క్రీడాకారులు, పరిశోధకులకు అవార్డులు లభిస్తాయి. 11,12 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆదాయం కొంత నిరాశ కలిగిస్తుంది. స్నేహితులు, బంధువులతో అకారణంగా తగాదాలు. ఆరోగ్య సమస్యలు కొంత వేధిస్తాయి. వ్యాపారస్తులకు లాభాలు, పెట్టుబడులు సంతృప్తినీయవు. రాజకీయవేత్తలు, కళాకారులకు అవకాశాలు చేజారతాయి. రచయితలు, క్రీడాకారులు కొంత నిరుత్సాహం చెందుతారు. 12,13 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలాభం. యత్న కార్యసిద్ధి. దేవీఖడ్గమాల పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే. గృహ నిర్మాణయత్నాలు సాగిస్తారు. విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలు లభించవచ్చు. వ్యాపారస్తులకు ఊహించని లాభాలు అందుతాయి. ఉద్యోగులకు చికాకులు తొలగుతాయి. పారిశ్రామిక వర్గాల వారు అనుకున్నది సాధిస్తారు. క్రీడాకారులు, రచయితలు, కళాకారులకు పట్టింది బంగారమే. 14,15తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబంలో కొద్దిపాటి సమస్యలు. శివస్తుతి మంచిది.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

మీ కష్టం ఫలించే సమయం. రావలసిన బాకీలు అంది అవసరాలు తీరతాయి. ఇంటి నిర్మాణ యత్నాలు సానుకూలం. విద్యార్థులు, నిరుద్యోగులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. వ్యాపారస్తులకు లాభనష్టాలు ఉంటాయి. ఉద్యోగులు కొన్ని మార్పులు. పారి శ్రామిక, రాజకీయవేత్తలకు విదేశీ పర్యటనలు. కళా కారులు, రచయితలకు విశేష గౌరవం లభిస్తుంది. 10,11 తేదీల్లో బంధు విరోధాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులకు లాభాలు అందుతాయి. ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి. కళాకారులు, పారిశ్రామికవేత్తల యత్నాలు సఫలం. రచయితలు, పరిశోధకులకు అవార్డులు దక్కే అవకాశం. 14,15తేదీలలో శుభవార్తలు. వాహన యోగం. లక్ష్మీస్తుతి మంచిది.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

నిరుద్యోగులు, విద్యార్థులు ఆశించిన ఫలితాలు సాధిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. ఎంతోకాలంగా వేధిస్తున్న కొన్ని సమస్యలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. వ్యాపారులు పెట్టుబడులకు తగిన లాభాలు. క్రీడాకారులు, రచయితలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 13,14 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. శ్రమ తప్పదు. శివపంచాక్షరి పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ముఖ్య కార్య క్రమాలు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. విద్యార్థులు, నిరుద్యోగులు అనుకూల ఫలితాలు సాధిస్తారు. వ్యాపారులు లాభాల బాటలో నడుస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుంది. రాజకీయ వర్గాలకు పదవీయోగం. కళాకారులు, రచయితలు, క్రీడాకారులకు పట్టింది బంగారమే. 10,11 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాల వైపు పయనిస్తారు. ఇంటి నిర్మాణ యత్నాలు కొలిక్కి వస్తాయి. వ్యాపారులు మరింతగా లాభాలు పొందుతారు. ఉద్యోగులకు ఉన్నత స్థితి. కళాకారులకు నూతనోత్సాహం. రచయితలు, వైద్యులు, పారిశ్రామికవేత్తలకు అరుదైన ఆహ్వానాలు రాగలవు. 13.14తేదీల్లో ఆస్తి వివాదాలు. శారీరక రుగ్మతలు. వేంకటేశ్వరస్వామి స్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కొన్ని బాకీలు అందుతాయి. బంధువులతో మరింత సఖ్యత నెలకొంటుంది. ప్రత్యర్థులు సైతం అనుకూలంగా మారతారు. ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రశంసలు అందుకుంటారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు మరింత ఉత్సాహం. క్రీడాకారులు విశేష గుర్తింపు పొందుతారు. 14,15తేదీల్లో లేనిపోని వివాదాలు, అనారోగ్యం. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

కొత్త పనులు ప్రారంభిస్తారు. ఆప్తుల నుంచి శుభవర్తమానాలు రాగలవు. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారస్తులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులు విధి నిర్వహణలో పొరపాట్లు సరిదిద్దుకుని ముందుకు సాగుతారు. కళాకారులు, పరిశోధకులు, రచయితల యత్నాలు సఫలం. 15,16 తేదీల్లో వృథా ఖర్చులు. ప్రయాణాలు.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆకస్మిక ధనలాభం. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇళ్లు, స్థలాలు సమకూర్చుకుంటారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. ఇంతకాలం పడిన కష్టం ఫలిస్తుంది. వ్యాపారులకు లాభాలు. రాజకీయ, పారిశ్రామికవేత్తలకు అనుకోని విదేశీపర్యటనలు. కళాకారులు, రచయితలు సత్తా చాటుకుంటారు. 10,11తేదీల్లో అనారోగ్యం. కుటుంబసభ్యులతో తగాదాలు. గణేశాష్టకం పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

దీర్ఘకాలిక సమస్యలు కొన్ని పరిష్కరించుకుంటారు. ఆదాయానికి లోటు లేకుండా గడుస్తుంది. విద్యార్థులు ఆశించిన ఫలితాలు పొందుతారు. ఆస్తుల కొనుగోలు, విక్రయాలలో అవాంతరాలు తొలగుతాయి. తీర్థయాత్రలు చేస్తారు. ప్రముఖ వ్యక్తులు పరిచయమవుతారు. ఉద్యోగులకు కొత్త హోదాలు దక్కవచ్చు. రాజకీయ, పారిశ్రామికవేత్తల యత్నాలు సఫలం. 12,13తేదీల్లో ఆస్తి వివాదాలు. అనారోగ్యం. అన్నపూర్ణాష్టకం పఠించండి. ★

# పదరసం-467

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | | 3 | | 4 | 5 | |
| | | | | | 6 | | | | |
| 7 | 8 | | | | | | | | |
| | | | 9 | 10 | | 11 | | | 12 |
| 13 | | | | 14 | | | | | |
| | | | 15 | | | | | 16 | |
| 17 | | 18 | | | 19 | | 20 | | |
| | | | 21 | | | | | | 22 |
| 23 | | 24 | | | 25 | | | | |
| | | | | 26 | | | | | |

## ఆధారాలు

**అడ్డం**

1) కాపు తగ్గిపోయేటప్పుడు వచ్చే పిందె (6)
4) జన్మ (3)
6) భుజం, మోచేతి పైభాగం తిరగబడింది (2)
7) ఈ దక్షిణాది ఊరు దేవతల వర్ణచిత్రాలకు ప్రసిద్ధి (4)
9) చెవిలో తిప్పుటకు మెలిపెట్టిన గుడ్డ (2)
11) కల్లోలం (4)
13) వాడకంలో కుంకుడుకాయలాంటిదే (3)
14) ఇంటి ద్వారపు ముందరి భాగం (3)
15) వాడుక భాషలో రసవత్తరం (2)
16) తిరగబడ్డ రాయబారి (2)
18) కాల్చి తినే తాటి మొలక (2)
19) వెదురుబద్దల అల్లిక (3)
21) అన్నం, పదార్థాలను విస్తళ్ళలో/ కంచాలలో పెట్టుట (3)
23) పెళ్ళిలోని ఒకతంతు,తమలపాకు తీగ (4)
25) అడిగినవారికి అన్నీ దానం చేసేవాడిని ఇలా అనడం రివాజు (5)
26) పెద్దగా ఊదే వాద్యం (2)

**నిలువు**

1) కపటం, మోసంలాంటిది (3)
2) పద్మావతి అమ్మవారు కొలువైన క్షేత్రం పైకొచ్చింది (4)
3) గాయాలు (3)
5) సంక్రాంతి సమయంలో తమిళనాట జరిగే ఎద్దులతోటి ఆట తలక్రిందులైంది (5)
8) జాపత్రి దీనినుండి లభిస్తుంది (4)
10) మామూలు, వాడుక (3)
11) చప్పుడు (4)
12) తేలికగా తీసేసే జారుముడి (పైకి) (3)
15) ముగ్గు (4)
17) కర్ణాటకలోని అన్నపూర్ణాదేవి క్షేత్రం (4)
19) – వస్తే గానీ తెలియదని సామెత (4)
20) గారడీ మాయ (4)
22) వృధా (3)
24) భక్ష్య విశేషం, వేసవిలో తగిలే దెబ్బ (2)

## పదరసం - 466 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| స1 | మ | కూ2 | రు | | ష3 | రా4 | మా | మూ5 | లు |
| మ్మే | | క | | నం6 | | జ | | పు | |
| ళ7 | వే | టి | ప | మా | | రా | | రం8 | పం9 |
| నం | | వే | | లా10 | లా | జ | లం | | ది |
| | కు11 | ళ్ళు | మో12 | తు | | న | | పై13 | రి |
| | లా | | ర | | న14 | రేం | ద్రు | | మం |
| ప్ర15 | సా | దం16 | | రం17 | | ద్రు | | లం18 | చం |
| ణా | | వే19 | ద | వ్యా | సు | డు | | గో | |
| ళి | | మ | | పా | | | నె20 | టీ | గ21 |
| క22 | డ | సా | రి | | డు23 | త | మ్ము | | వ్వ |



# మహిళా ఓటర్లే శ్రీరామరక్ష!

**ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో ఓట్ల పోలింగ్ భారీగా నమోదుకాగా, అందులో మహిళల వాటా ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మహిళాభ్యున్నతికి గత దశాబ్ద కాలంగా ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలే అందుకు కారణమని చెప్పడంలో సందేహం లేదు.**

ప్రజాస్వామ్యం మనుగడకు ఎన్నికలు కీలకమని చెబుతారు. ప్రజాస్వామ్య పరిణితికి ఓటింగ్ శాతాన్ని, అందులోనూ మహిళల ఓటింగ్ శాతాన్ని ప్రముఖంగా తీసుకుంటారు. అలా ఇటీవలి మూడు సార్వత్రిక ఎన్నికల్లోనే మహిళలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత రెండు ఎన్నికల మాదిరి గానే ఈసారి కూడా మహిళా ఓటర్ల ప్రభావం స్పష్టంగా కనిపించింది. లోక్‌సభ ప్రథమ ఎన్నికల నుంచి చూస్తే మోదీ ప్రధానమంత్రి అభ్యర్థిగా తొలిసారిగా పోటీ చేసిన 2014 ఎన్నికలలో మాత్రమే అత్యధిక మహిళా ఓటింగ్ నమోదైంది. మహిళాభ్యున్నతిని కోరే ఆయన ప్రధాన మంత్రి కాగానే వారి సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందించారు. వాటి ప్రభావం తరువాతి ఎన్నికలలో స్పష్టంగా కనిపించింది. ఈసారి (2024) రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ చెప్పారు. 31 కోట్ల మందికి పైగా మహిళలు సహా 64 కోట్లకు పైగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో మహిళలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించు కున్నారని బీజేపీ వర్గాలతో పాటు గణంకాలు చెబుతున్నాయి. మహిళాభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం, విద్యుత్తు, వంటగ్యాస్, రేషన్, బీమా తదితర పథకాలకు రూపకల్పన చేసింది. వాటి లబ్ధిదారులే మోదీకి మద్దతు అంటూ ముందుకు వచ్చారు. ఈ ప్రయోజనాలు దీర్ఘకాలం కొనసాగేలా మహిళలు తమ ఓటును సద్వినియోగం చేసు కున్నారు. ఉదాహరణకు, గత లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర కర్ణాటకలోని ఒక్క అసెంబ్లీ సెగ్మెంట్‌లోనూ పురుషులు కంటే మహిళలు ఓటు వేయని పరిస్థితి కాగా, ఈ ఎన్నికల్లో అదే ప్రాంతంలోని తొమ్మిది సెగ్మెంట్‌లలో ఓటింగ్ పురుషులను అధిగమించింది. మొత్తం మీద ఆ రాష్ట్రంలోని 70 శాసనసభా నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు గణనీయంగా పోలయ్యాయి. కొత్తగా నమోదైన ఓటర్లలో మహిళలు పురుషుల కంటే 15 శాతం అదనంకాగా, ఆదా మాషాలో ఓటు హక్కు వినియోగించున్నారు.

2009 ఎన్నికల నాటికి పురుషుల ఓటింగ్ శాతం 60.36, మహిళల ఓటింగ్ శాతం 55.80 ఉండడంతో కేంద్ర ఎన్నికల సంఘం లింగ వ్యత్యాసాన్ని గుర్తించింది. 'సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టొరల్ పార్టిసిపేషన్' (ఎస్‌విఇఇపి) పేరిట ఓటు హక్కు, ఓటు విలువపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. దాంతో 2014 ఎన్నికలలో మహిళల భాగస్వామ్యం పెరిగి, అప్పటి వరకూ జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అత్యధిక పోలింగ్ నమోదైంది. తరువాతి (2019) ఎన్నికల్లో మహిళా ఓటర్ల పోలింగ్ శాతం 67.18 శాతానికి పెరగగా, పురుషుల ఓటింగ్ 67.01 శాతంగా నమోదైంది.

- ☞ మహిళా సూక్ష్మ వ్యాపారుల కోసం ప్రధాన్ మంత్రి ముద్రా యోజన.
- ☞ గర్భిణులకు, పాలిచ్చేతల్లులకు పౌష్టికాహారం సమకూర్చే ప్రధానమంత్రి మాతృవందన యోజనను 2017లో ప్రారంభించారు.
- ☞ సుకన్య సమృద్ధి యోజన మూడు కోట్లమందికి పైగా అందుబాటులోకి వచ్చింది.
- ☞ ప్రసూతి సెలవుల గరిష్ఠ వ్యవధిని 12 వారాల నుంచి 26 వారాలకు పెంచారు.
- ☞ దశాబ్దాల తరబడి అపరిష్కృతంగా ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు గత ఏడాది పార్లమెంట్ ఆమోదానికి పొందింది.


2019 లోక్‌సభ ఎన్నికల నుంచి మహిళా ఓటర్ల శాతం 9.3 పెరిగింది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మహిళా ఓటర్లు పురుష ఓటర్లను మించిపోయారని కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాలు చెబుతున్నాయి. ఓటింగ్ లింగవివక్షతను రూపుమాపడంతో పాటు యువతను ప్రత్యేకించి ఓటింగ్ పట్ల ఉదాసీనత గల పట్టణ ప్రాంతీయులను చైతన్య పరిచేందుకు ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు వారిని పోలింగ్ కేంద్ర అధికారులుగా నియమించడం, మహిళలు మాత్రమే నిర్వహించే పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు తదితర చర్యలు తీసుకుంది.

మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి (2014) ఎర్రకోట మీద నుంచి చేసిన ప్రసంగంలో, ప్రతి గ్రామీణ ఆవాసానికీ మరుగుదొడ్డి ఆవశ్యకతను ప్రస్తావించడం అప్పట్లో అందరిని ఆశ్చర్యపరిచింది. గ్రామీణ మహిళలు రోజువారీగా ఎదుర్కొనే ఈ సమస్య గురించి ఎన్నడూ, ఎవరూ ప్రస్తావించి ఎరుగరు. అలాంటిది ప్రధాన మంత్రిగా ఎర్రకోట మీద నుంచే దీనిపై మాట్లాడాలని మోదీ నిర్ణయించుకున్నప్పుడు జనం విస్తుపోయారు.


'మన తల్లులు, అక్కచెల్లెళ్లు బహిర్భూమికి వెళ్లడం మనకు ఎప్పుడైనా బాధ కలిగించిందా? మహిళల గౌరవాన్ని కాపాడటం మన సమష్టి బాధ్యత కాదా? వారి ఆత్మగౌరవ పరిరక్షణకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించలేమా?' అన్న ప్రధానమంత్రి వేసిన ప్రశ్నలు మహిళా లోకాన్ని కదిలించాయి. నరేంద్రమోదీ ప్రధాని కాకముందు దేశంలో 40 శాతం కన్నా తక్కువ జనాభాకు మాత్రమే వ్యక్తిగత మరుగుదొడ్లు అందుబాటులో ఉండేవి. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కారణంగా మహిళ జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.

– జాగృతి డెస్క్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.220/-




వెల : ₹.200/-



వెల : ₹.390/-




వెల : ₹.250/-




వెల : ₹.250/-




వెల : ₹.360/-




వెల : ₹.90/-



వెల : ₹.200/-




వెల : ₹.100/-




వెల : ₹.150/-




వెల : ₹.999/-




వెల : ₹.395/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.599/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

**ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!**

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 31

